Pubilshed from Vijayawada

PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





| విజయవాడ VIJAYAWADA | సంపుటి : 15 | సంచిక : 78 | గురువారం | జూన్ 25, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|---|
| | Vol.No : 15 | Issue No : 78 | Thursday | 25 JUNE 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/- |

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## పండని పంటలు లేవు..

# దొరకని ఖనిజాలు లేవు



- సీమకు పునర్ వైభవం.. చరిత్ర పునరావృతం
- సీమకు గ్రోత్ ఇంజన్ గా జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్
- జొన్నగిరి ఇకపై స్వర్ణగిరి
- ఆభరణాల తయారీకి జ్యూయలరీ పార్క్ ఏర్పాటు చేస్తాం
- జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభలో సీఎం చంద్రబాబు
- రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సహకరించేలా జొన్నగిరి బంగారాన్ని స్థానిక వ్యాపారులకే విక్రయిస్తామన్న గోల్డ్ మైనింగ్ ప్రాజెక్ట్ యాజమాన్యం

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,జొన్నగిరి: రాష్ట్రంలో సువర్ణాధ్యాయం ప్రారంభమైందని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్సులో బంగారం వెలికితీతతో సీమకు పునర్ వైభవం రానుందని అన్నారు. బుధవారం సీఎం చంద్రబాబు కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గంలోని జొన్నగిరిలో పర్యటించారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్సులో జియో మైసూర్ - డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు ఏర్పాటు చేసిన గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించారు. ప్లాంట్ విస్తరణలో భాగంగా రెండో యూనిట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బంగారం శుద్ధి కోసం బంగారు ఖనిజంతో కూడిన మట్టిని తీసుకెళ్లే భారీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. మైనింగ్ జరిగే ప్రాంతంలో భారీ వాహనాలు నడిపేలా సిమ్యులేటర్ యంత్రాలపై మహిళలకు, యువతకు శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని సీఎం సందర్శించారు.రూ.405 కోట్ల పెట్టుబడితో జొన్నగిరిలో జియో మైసూర్ సర్వీసెస్, డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు బంగారాన్ని మైనింగ్ చేసి, ప్రాసెస్ చేసి విక్రయించనున్నారు.

## భగవంతుడికి..భక్తుడికి అనుసంధానం



# మనమిత్ర

### వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆలయాలకు రూ.22.26 కోట్ల రాబడి

- ఒక్క మే నెలలోనే రూ.12.91 కోట్ల ఆదాయం
- కేవలం దర్శనం, సేవల టికెట్ల ద్వారానే 10.69 కోట్లు
- 30 శాతం టికెట్లను మనమిత్ర ద్వారానే బుక్ చేసుకుంటున్న భక్తులు
- లయాల వద్ద మనమిత్ర కోసం ప్రత్యేక సేవా కేంద్రాలు
- రోజురోజుకీ మనమిత్రకు పెరుగుతున్న ఆదరణ



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ప్రజలకు ఎలాంటి అంతరాయాలు లేకుండా కేవలం వారి మొబైల్ ఫోనులోని వాట్సాప్ ద్వారానే అన్ని సేవలు అందించాలన్న సదాయశంయతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ఇప్పుడు రాష్ట్రంలోని ప్రధాన ఆలయాలకు కాసుల వర్షం కురిపిస్తోంది. తిరుమల శ్రీవారి ఆలయం మినహా రాష్ట్రంలోని దేవాదాయశాఖ పరిధిలో ఉన్న 21 ప్రధాన ఆలయాలకు మనమిత్ర ద్వారా దర్శనం, సేవల టికెట్ల బుకింగ్ చేసుకునే భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఈ ఆలయాలకు మనమిత్ర ద్వారా ఇప్పటి వరకు రూ.22.26 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులోనూ గత మే 11వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు నెల రోజుల వ్యవధిలోనే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ ఆలయాలకు రూ.12.91 కోట్ల ఆదాయం సమకూరింది. ఆలయాల్లో దర్శన టికెట్లు, ఆర్జిత సేవా టికెట్లు, తలనీలాల సమర్పణ, ఈ-హుండీ ద్వారా కానుకలు సమర్పించడం ద్వారా ఆలయాలకు ఈ ఆదాయం సమకూరింది.

**ఆరు ఆలయాలకు అధిక ఆదాయం :** ఈ 21 ఆలయాల్లో ఆరు ప్రధాన ఆలయాలకు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అధిక ఆదాయం సమకూరింది. శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆయలానికి భక్తులు మనమిత్ర ద్వారా బుక్ చేసుకున్న దర్శనం, సేవలు, తలనీలాలు, ఈ-హుండీ కానుకల రూపేణా నెల రోజుల్లో రూ.3.39 కోట్ల మేర ఆదాయం సమకూరింది. అన్నవరం శ్రీవీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ఆలయానికి రూ.2 కోట్లకుపైగా ఆదాయం సమకూరింది.

2లో..



## పులివెందులలో వైఎస్.జగన్ పర్యటన

ప్రజాభూమి ప్రతినిధి, పులివెందుల : వైసిపి అధినేత వైఎస్ జగన్ పులివెందుల పర్యటనలో ఉన్నారు. ఈ పర్యటనలో భాగంగా వైఎస్ జగన్.. వేముల మండలంలోని భూమయ్యగారిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన గట్టు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. జగన్ ఆలయానికి చేరుకోగానే అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం, ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. కలశ శంకుస్థాపన, స్వామివారికి నిర్వహిస్తున్న సుదర్శన హోమంలోనూ పాల్గొన్నారు.

2లో




మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన

## మంత్రి లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి,మోపిదేవి : కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాన్ని రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, ఆర్టిజిఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్‌కు వేద పండితులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం నాగపుట్ట వద్ద పాలుపోసి వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. డిప్యూటీ కమిషనర్, ఆలయ ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు మంత్రి నారా లోకేష్ ను ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు, వైద్య బీమా సేవల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, బందరు పార్లమెంటు

- మిగతా 2లో..

## ప్రజల సమస్యలే ప్రాధాన్యం..




### గంటన్నరపాటు 'డయల్ యువర్ ఎమ్మెల్యే' లో ప్రజలతో మంత్రి పార్థసారథి ప్రత్యక్ష సంభాషణ..

- కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 4.51 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి
- ఈ ఏడాది డిసెంబర్ నాటికి మరో 4 లక్షల PMAY (Urban) ఇళ్ల నిర్మాణం పూర్తి పై దృష్టి
- కొత్తగా వచ్చిన సుమారు 10 లక్షల ఇళ్ల దరఖాస్తుల్లో 8--9 లక్షల మంది అర్హుల గుర్తింపు
- నూజివీడు ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి రింగ్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం
- ఆధిపత్య రాజకీయాలు, అరాచకాలు, విధ్వంసక చర్యలను సహించబోం
- గతంలో కేటాయించిన లేఅవుట్లలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు
- నూజివీడు అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- నూజివీడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ :

రాష్ట్రంలోనే నూజివీడు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోందని సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు, గృహ నిర్మాణం, రైతుల సంక్షేమం, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## సమాజంలో మార్పు తెచ్చేందుకే విద్యాశాఖను ఎంచుకున్నా!

- అంతా కలిసి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ సాధిద్దాం
- సంస్కరణలు పూర్తయ్యాయి, ఇక బోధనపైనే టీచర్లు శ్రద్ధ వహించాలి
- విద్యార్థులు చదవకపోతే ముఖ్యమంత్రి నాకు మైనస్ మార్కులు వేస్తారు
- మోపిదేవి హైస్కూలు నూతన భవనాల ప్రారంభోత్సవంలో విద్యా శాఖ మంత్రి లోకేష్



ప్రజాభూమి ప్రతినిధి,కొక్కిలిగడ్డ (అవనిగడ్డ) : సమాజంలో మార్పు తెచ్చేందుకే నేను అత్యంత కఠినమైన విద్యాశాఖను ఎంచుకున్నాను. దీనిని నేను ఛాలెంజ్ గా స్వీకరించాను. విద్యావ్యవస్థలో మార్పు తేవడం ఉపాధ్యాయుల సహకారంతోనే సాధ్యమవుతుంది. దేశంలోనే ఆదర్శవంతంగా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావాలన్నది నా ధ్యేయం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమవుతుందని రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, ఆర్టిజిఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

2 పేజీలో..

## డ్రగ్స్ కేసులో ఢిల్లీలో ఇడి సోదాలు



న్యూఢిల్లీ : ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) బుధవారం ఢిల్లీలో పలు ప్రదేశాల్లో సోదాలు నిర్వహిస్తోంది. 2021 ముద్రా పోర్ట్ డ్రగ్స్ స్వాధీన కేసులో మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఇడి ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా, ఈ కేసులో సంబంధమున్న ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త హర్‌ప్రీత్ సింగ్ తల్వార్ అలియాస్ కబీర్ తల్వార్‌తో సహా మరికొందరి ఇళ్లలో సోదాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తల్వార్ ఢిల్లీలో బాగా పేరుమోసిన నైట్‌క్లబ్స్‌ని నడిపేవారు. ఇతన్ని 2022 ఆగస్టులో డ్రగ్స్ పట్టుబడిన కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అరెస్టు చేసింది. గుజరాత్ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో అతను ఇటీవల జైలు నుంచి విడుదలయ్యారు. ప్రపంచంలోనే అతిపెద్ద మాదకద్రవ్యాల స్వాధీన చర్యలలో భాగంగా.. కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలోని 'డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్' (ఇడి లాంటి ఒక దర్యాప్తు సంస్థ) 2021 సెప్టెంబరులో గుజరాత్‌లోని కచ్ జిల్లాలో ఉన్న ముంద్రా ఓడరేవు వద్ద 2,988.21 కిలోల ఆఫ్ఘన్ హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది.

### ఇజ్రాయిల్ దాడుల్లో 4,000మందికి పైగా

## లెబనీయులు మృతి



జెనీవా : ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో సుమారు 4,000మందికి పైగా లెబనీయులు మరణించారు. మార్చి 2 నుండి నేటి వరకు, ఇజ్రాయెల్ దళాలు జరిపిన నిరంతర బాంబు దాడుల ఫలితంగా 4,192 మంది మరణించగా, 12,171 మంది గాయపడ్డారు. గతేడాది అక్టోబర్ నుండి చేపట్టిన దాడుల్లో 1.30 బిలియన్ డాలర్ల (సుమారు 130 కోట్ల రూపాయలు)మౌలిక సదుపాయాల నష్టం వాటిల్లిందని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 'ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం(యుఎన్‌డిపి)' మంగళవారం వెల్లడించింది.

2 పేజీలో..

# పండని పంటలు లేవు... దొరకని ఖనిజాలు లేవు

జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్సులో తొలి ఏడాది 400 కేజీలతో మైనింగ్ ప్రారంభించి తదుపరి దశలో 900 కేజీలు, అనంతరం 2 టన్నుల వరకూ బంగారాన్ని ఉత్పత్తి చేసే ప్రాజెక్టును సీఎం ప్రారంభించారు. జియో మైసూర్ – డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు జొన్నగిరిలో తవ్వకాలు జరిపి ముడి ఖనిజం నుంచి బంగారం ఉత్పత్తి చేసే ప్రక్రియను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. ఉత్పత్తి యూనిట్లోని వేర్వేరు విభాగాలను పరిశీలించారు. బంగారు బిస్కట్లు సహా వివిధ రూపాల్లోని తుది ఉత్పత్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మైనింగ్ నుంచి తుది ఉత్పత్తి వరకూ జరిగే ప్రక్రియలను జియో మైసూర్ సంస్థ చైర్మన్ ప్రభాకరన్, ఎండీ నవీన్ లాల్ చంద్ర సీఎం చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."రాష్ట్ర చరిత్రలో సువర్ణ అధ్యాయం మొదలైంది. ఈ సువర్ణ అధ్యాయానికి రతనాల సీమ రాయలసీమ కేంద్రమైంది. దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును లాంఛ్ చేయడం శుభపరిణామం. విస్తరణ యూనిట్ కు శంకుస్థాపన చేసుకున్నాం. ఈ ప్రాజెక్ట్ చేపట్టిన సంస్థల యాజమాన్యాలకు, ఉద్యోగులకు, కార్మికులకు అభినందనలు. జొన్నగిరి ఘనత నేటిది కాదు. ఈ ప్రాంతానికి ఎంతో చరిత్ర ఉంది. ఈ ప్రాంతాన్ని సువర్ణగిరి అని పిలిచేవారు. అశోకుడి కాలంలో ప్రసిద్ధి చెందిన ప్రాంతంగా ఉన్న సువర్ణగిరే ఈనాటి జొన్నగిరి. వందల సంవత్సరాల క్రితమే ఈ ప్రాంతం బంగారం, రత్నాలతో నిండింది. ఇక్కడకు దగ్గరలో లభించిన అశోకుడి ఎర్రగుడి శాసనాలు ఈ ప్రాంత వైభవాన్ని చెబుతున్నాయి. రాయలసీమ అంటేనే రతనాల సీమ. శ్రీకృష్ణదేవరాయుల కాలంలో సీమలో రత్నాలు రాసులుగా పోసి అమ్మేవారు. ప్రపంచానికి కోహినూర్ వజ్రాన్ని అందించిన ఘనత మన రాష్ట్రానిదే. కాలక్రమేణా రాయలసీమ ఎడారిగా మారే పరిస్థితులు తలెత్తాయి. ప్రాజెక్టులు పూర్తి చేసి, సాగునీరు ఇచ్చి సీమకు మళ్లీ జీవం పోశాం. గోల్డ్ మైనింగ్ తో సీమకు పూర్వ వైభవం వస్తుంది. ఈ ప్రాంతానికి జొన్నగిరి బదులు స్వర్ణగిరి అని పేరు పెట్టుకుందాం. 2047కు దేశాన్ని వికసిత్ భారత్ గా తయారు చేయాలన్నది ప్రధాని మోదీ కల. మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తయారు చేయాలన్నది నా ఆశయం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**ఏపీ అంటే రత్నగర్భ :** "ఇక్కడ గోల్డ్ మైన్ వచ్చింది. ఇక్కడి ప్రజల జీవితాలు స్వర్ణమయం కావాలి, ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని స్వర్ణగిరి మోడల్ విలేజ్ గా అభివృద్ధి చేస్తారు. రాయలసీమను రతనాల సీమగా తయారు చేస్తామని చెప్పిన మాటను నెరవేర్చుకుంటున్నాం. స్వర్ణగిరి గ్రామం నుంచే ఈ ప్రణాళిక ప్రారంభం అయ్యింది. ఇక దేశమంతా స్వర్ణగిరి గోల్డ్ ఫీల్డ్ గురించే మాట్లాడుతుంది. దేశం ఇప్పుడు 800 కిలోల బంగారాన్ని దిగుమతి చేసుకుంటోంది. చమురు తర్వాత ఇదే అతిపెద్ద దిగుమతి. బంగారం అంటే మనందరికీ ఎంతో మమకారం. బంగారం ఉంటే మనకు గౌరవంగా భావిస్తాం. తొలి ఏడాది 400 కిలోలు నుంచి ప్రారంభించి 50 మెట్రిక్ టన్నుల బంగారం ఉత్పత్తికి చేరుకుంటాం. ఏటా ఉత్పత్తి అయ్యే బంగారంతో విదేశాల నుంచి దిగుమతి చేసుకునే మొత్తంలో కొంత మేరైనా తగ్గుతుంది. దీంతో విదేశీ మారక నిల్వల్ని కొంత కాపాడుకోవచ్చు. స్థానిక యువతకు కూడా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కూడా వస్తాయి. ఈ గోల్డ్ మైన్ ప్రాజెక్ట్ ఈ ప్రాంత అభివృద్ధికి ఒక గ్రోత్ ఇంజిన్ అవుతుంది. బంగారం ఎక్కడికో తరలించి ఆభరణాలు తయారు చేసే బదులు ఇక్కడే ఓ జ్యుయలరీ పార్కు కూడా ఏర్పాటు చేస్తాం. ఈ పరిశ్రమకు అనుమతులు, భద్రత కూడా కల్పిస్తాం. స్వర్ణగిరి నుంచి ఎయిర్ పోర్టుకు హెలికాప్టర్ ద్వారా బంగారం తరలించే ప్రాజెక్టు చేపడతాం. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ మాత్రమే కాదు...ఆంధ్రప్రదేశ్ అంటే రత్నగర్భ. మన రాష్ట్రంలో పండని పంటలు లేవు... దొరకని ఖనిజాలు లేవు. మంగంపేట బైరైటీస్, కడప లైమ్ స్టోన్, యురేనియం, విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ ఉంది. చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్, కుప్పంలో గ్రీన్ గ్రానైట్, శ్రీకాకుళంలో బ్లూ గ్రానైట్. గూడూరు మైకా, నెల్లూరు సిలికా, ఉత్తరాంధ్ర తీరంలో బీచ్ శాండ్. అనంతపురం, కడపలో ఐరన్ ఓర్.... కేజీ బేసిన్ లో గ్యాస్, పెట్రోల్ లభ్యమవుతాయి. ఈ వనరులను సద్వినియోగం చేసుకునేలా వాల్యూ ఎడిషన్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. సిమెంటు, స్టీల్ పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయి. ఈ గనులు, వచ్చే పరిశ్రమలతో ఇక్కడి యువతకు ఇక్కడే ఉపాధి కల్పిస్తాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఏపీ ఓ మోడల్. గత పాలకులు అక్రమ సంపాదన కోసం పరిశ్రమల్ని బయటకు తరిమేశారు. కేవలం ఎన్డీఏ ప్రభుత్వ బ్రాండ్ తోనే పారిశ్రామిక వేత్తలు ఏపీకి క్యూ కడుతున్నారు. సీమలో ప్రతి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నాం. స్పేస్, ఏరో స్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, స్టీల్, సిమెంట్, క్లీన్ ఎనర్జీ రంగాల్లో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. కర్నూలు జిల్లాలో దేశంలో అతిపెద్ద డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌ను అభివృద్ధి చేస్తున్నాం. కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను తీసుకువస్తాం. అనంతపురంలో నాడు కియా తెచ్చాం. నేడు 5వ జనరేషన్ ఫైటర్ జెట్ల ప్రాజెక్టు తెచ్చాం. 2028 ఉత్పత్తి లక్ష్యంగా కడప జిల్లాలో జూలై 3న రాయలసీమ స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేస్తున్నాం. కొప్పర్తి ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధి చేస్తున్నాం. తిరుపతిలో రాయల్ ఎన్ ఫీల్డ్ పరిశ్రమ తీసుకువచ్చాం. నేను రాయలసీమ బిడ్డను. రాయలసీమను రతనాల సీమగా చేస్తాం. స్వర్ణగిరి గోల్డ్ ఫీల్డ్ నుంచి కొత్త చరిత్ర మొదలైంది... ఇక స్వర్ణ మయమే. అంతా కలిసి స్వర్ణాంధ్ర విజన్ 2047 కలను నిజం చేసుకుందాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

**సీమకు సాగునీరిచ్చాం :** "రాయలసీమకు నీరిచ్చి ముఖ చిత్రాన్ని మార్చింది కూడా మా ప్రభుత్వమే. కేవలం రెండేళ్లలో సీమలో సాగునీటి ప్రాజెక్టులకు ఏకంగా రూ.12,484 కోట్లు ఖర్చు చేశాం. తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా, నూజ, గాూజ, ఖజ జూూచీూూ, గా=దీజ వంటి ప్రాజెక్టులను పూర్తి చేసి సీమ గతిని మార్చాం. రాయలసీమను పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్లతో హార్టికల్చర్ హబ్ గా చేసే ప్రణాళికలు రూపొందించాం. హంద్రీ నీవా కాలువల వెడల్పు పూర్తి చేసి రిజర్వాయర్లు, చెరువులు నింపాం. తిరుపతి, శ్రీశైలం, ఒంటిమిట్ట వంటి పుణ్యక్షేత్రాల పవిత్రతను కాపాడుతున్నాం. టెంపుల్ టూరిజంతో పాటు... గండికోట వంటి ప్రాంతాలను ప్రసిద్ధ పర్యాటక కేంద్రాలుగా చేస్తున్నాం. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి కేంద్ర సాయంతో ఆక్సిజన్ ఇచ్చి... వ్యవస్థలను గాడిన పెడుతున్నాం. ఏపీని అగ్రస్థానంలో నిలపాలన్న సంకల్పంతోనే కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున డబ్బులు వేశాం. ప్రతీ నెలా మొదటి తారీఖున పేదలకు, వృద్ధులకు పెన్షన్ అందిస్తున్నాం. వచ్చే నెలలోనే తల్లికి వందనం కింద పిల్లలందరికీ నిధులు జమ చేస్తాం. హామీ ఇవ్వక పోయినా 10,800 మంది ఉద్యోగులను సీపీఎస్ నుంచి పాత పెన్షన్ స్కీంకు తీసుకువచ్చాం. ఈ నిర్ణయం వల్ల ఒక్కొక్కరికీ గరిష్టంగా రూ.3 కోట్ల వరకూ ప్రయోజనం కలుగుతుంది. ప్రభుత్వానికి భారమైనా... ఉద్యోగులకు మేలు చేయాలనే భావనతో ఈ నిర్ణయాలు తీసుకున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**మన బంగారం... మన వ్యాపారులకే :** ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా జొన్నగిరిలో ఉత్పత్తి చేసిన బంగారంతో చేసిన ఏపీ మ్యాప్ ను జియో మైసూర్ సర్వీసెస్, డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి బహూకరించాయి. ఈ జ్ఞాపికను సీఎం చంద్రబాబు అందుకున్నారు. బంగారంతో తయారు చేసిన ఈ జ్ఞాపికను అమరావతిలో ఏర్పాటు చేయబోయే మ్యూజియంలో ప్రతిష్టిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ నుంచి ఉత్పత్తి అయిన బంగారాన్ని రాష్ట్రంలోని జ్యువలరీ కంపెనీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారు. ఏపీలో ఉత్పత్తి అయిన బంగారం రాష్ట్రంలోని వ్యాపారులకే విక్రయిస్తామని జియో మైసూర్ సంస్థ ప్రకటించింది. స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం కలిగేలా ఇక్కడే విక్రయాలు చేస్తామని ఈ సంస్థ స్పష్టం చేసింది. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్ లో ఉత్పత్తి అయిన బంగారాన్ని వాసవీ జ్యూయలర్స్, సాయి సంతోష్ జ్యూయలర్స్, మధుమూర్తి జ్యూయలర్స్ , ఎమరాల్డ్ జ్యూయలర్స్ వంటి సంస్థలకు సీఎం అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## భగవంతుడికి...భక్తుడికి

# అనుసంధానం మనమిత్ర

శ్రీశైలం శ్రీ భ్రమరాంభ మల్లిఖార్జున స్వామి దేవస్థానానికి రూ.1.77కోట్లు, ద్వారకాతిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు రూ.1.54 కోట్లు, విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారి దేవస్థానానికి 1.53 కోట్లకుపైగా ఆదాయం సమకూరింది. వీటి తరువాత స్థానంలో సింహాచలం శ్రీ వరాహలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి రూ.1.04 కోట్ల మేర మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సమకూరింది. వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆయలానికి కూడా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా భారీగానే ఆదాయం సమకూరింది. ఈ ఆలయానికి నెలలో రూ.66.11 లక్షల ఆదాయం మనమిత్ర ద్వారా వచ్చింది.

**30 శాతం టికెట్లు మనమిత్ర ద్వారానే :** రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో 30 శాతం మేర దర్శనం, సేవల టికెట్లు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే బుక్ అవుతున్నాయి. ఆలయాలు దర్శించాలనుకుంటున్న ప్రజానీకానికి మనమిత్ర చాలా హాయిగా మారింది. మామూలుగా అయితే ఆలయాల వద్ద రద్దీలో దర్శనం, సేవా టికెట్ల కోసం గంటల కొద్ది నిరీక్షించాల్సి వచ్చేంది. ఇప్పుడు అలా కాకుండా భక్తులు తమ చేతిలోని సెల్‌ఫోన్‌లో మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కేవలం హాయ్ అని మెసేజ్ పంపితే చాలు, వారు వెళ్లాలనుకున్న ఆలయం వివరాలు, అక్కడ దర్శనం, సేవా టికెట్ల అందుబాటు అందులో చూపించేస్తుంది.
వాట్సాప్‌లోనే దర్శనం, సేవా, తలనీలాల టికెట్లు బుక్ చేసుకుని వాటి పీడీఎఫ్‌లు కూడా అందులోనూ డౌన్‌లోడు చేసుకుంటున్నారు. దీనివల్ల మనమిత్ర వాడే భక్తులు తాము వెళ్లదలచిన ఆలయం వద్ద పెద్దగా వేచి చూడాల్సిన అవసరం లేకుండా పోతోంది.

**మనమిత్ర సేవా కేంద్రాలు :** రాష్ట్రంలోని కొన్ని ఆలయాల వద్ద మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా టికెట్లు బుక్ చేసుకున్న భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా మనమిత్ర సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారు. దీంతో మనమిత్ర ద్వారా టికెట్లు బుక్ చేసుకున్న భక్తులు మనమిత్ర సేవా కౌంటర్లకు వద్దకు వెళ్లి అక్కడ మనమిత్ర భక్తుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూలైన్లలో త్వరితగతిన దర్శనం ముగించుకుని వచ్చేస్తున్నారు. ఆలయాలు సందర్శించాలనుకునే ప్రజలు, భక్తులకు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ అత్యంత సులభ సాధనంగా మారింది. ఎవ్వరినీ అడగాల్సిన అవసరం లేకుండా తమ మొబైల్ నుంచే కేవలం ఒక్క హాయ్ అన్న సందేశం పంపితే చాలు ఆలయాల సేవలన్నీ వారి చేతిలోని మొబైల్ లోనే తెలుసుకుని అక్కడి నుంచే టికెట్లు బుక్ చేసుకోగలుగుతున్నారు. రాబోయే రోజుల్లో మనమిత్ర ద్వారా ఆలయాలకు మనమిత్రద్వారా టికెట్ల బుకింగ్ సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నాయని ఆర్టీజీస్, దేవాదాయశాఖ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రి లోకేష్

సభ్యుడు వల్లభనేని బాలశౌరి, జోనల్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, తెనాలి శ్రావణ్ కుమార్, గళ్లా మాధవి, భాష్యం ప్రవీణ్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్ర ప్రసాద్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, యువ నాయకుడు మండలి రాజా తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో వైఎస్.జగన్ పర్యటన

ఆలయ కార్యక్రమం అనంతరం సమీపంలోని బండలాగుడు మైదానానికి చేరుకుని రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభిస్తారు. అనంతరం వైసిపి సీనియర్ నాయకులు ఓబుళరెడ్డి శ్రీరామిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు.



## ఇజ్రాయిల్ దాడుల్లో 4,000మందికి

# పైగా లెబనీయులు మృతి



లెబనీస్ నేషనల్ కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ రీసెర్చ్ సహకారంతో యుఎన్‌డిపి రూపొందించిన ఈ నివేదిక లెబనాన్ ఇజ్రాయిల్ దాడి కారణంగా ఏర్పడిన వినాశకరమైన పరిణామాలను వెల్లడించింది.ఈ నివేదిక ప్రధానంగా లితానీ నదికి దక్షి?ణాన ఉన్న సమస్యాత్మక ప్రాంతాలపై అధ్యయనం చేపట్టింది. నిరంతరం పర్యవేక్ష?ణ ఉండే బింట్ జబీల్, మార్జయోన్, నబతియే, టైర్, సిడాన్ పరిపాలనా జిల్లాల పరిధిలోని వేలాది ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని గుర్తించింది. సైనిక దాడుల్లో 17,891 గృహాలు పూర్తిగా ధ్వంసం కాగా, 5,219 నివాసాలు పాక్షి?కంగా ధ్వంసమయ్యాయి. 18,282 భవనాలలో స్వల్పంగా ప్రభావితమయ్యాయని నివేదిక వెల్లడించింది. 3.1 మిలియన్ క్యూబిక్ మీటర్ల వరకు విషపూరిత శిథిలాలు ఏర్పడ్డాయని, దీంతో పునరుద్ధరణ చర్యలపై తీవ్ర ప్రభావం పడనుందని పేర్కొంది.

## సమాజంలో మార్పు తెచ్చేందుకే

# విద్యాశాఖను ఎంచుకున్నా!

అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగంగా దాతల సహకారంతో రూ.1.4కోట్లతో నూతనంగా నిర్మించిన జెడ్పీ హైస్కూలు నూతన భవనాలను బుధవారం ఉదయం మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేష్ కొక్కిలిగడ్డ హైస్కూలు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ... గత రెండేళ్లలో విద్యావ్యవస్థలో సంస్కరణలన్నీ పూర్తి చేశాం, ఇక ఉపాధ్యాయులంతా పూర్తిగా ఫలితాలపైనే శ్రద్ధ వహించాలని సూచించారు. నేను విద్యామంత్రిగా బాధ్యతలు చేపట్టాక పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాం. రాష్ట్రవ్యాప్తంగా హార్డ్ వేర్ (ఇన్ ఫ్రా) మెరుగైంది, సాఫ్ట్ వేర్ (లెర్నింగ్ అవుట్ కమ్స్) మెరుగు పర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. కొక్కిలిగడ్డ హైస్కూలులో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ తప్ప అన్ని సౌకర్యాలు కల్పించాం. అభ్యసనా ఫలితాల మెరుగుదలపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి. ఫార్మేటివ్, సమ్మేటివ్ టెస్ట్ ఫలితాల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాన్ని మెరుగుపర్చాలి. వెనుకబడిన విద్యార్థుల పనితీరును మెరుగుపర్చేందుకు బ్రిడ్జి కోర్సు మెటీరియల్ ను అందజేస్తాం. వివిధ తరగతుల్లో వెనుకబడిన పిల్లలు ఏ సబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్నారో తెలుసుకొని, అటువంటి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టండి. నూరుశాతం ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు.

**తొలిసారిగా ప్రభుత్వ స్కూళ్ల ఫలితాలతో యాడ్స్**

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల చిత్రాలతో పత్రికల్లో యాడ్స్ ఇచ్చామని మంత్రి లోకేష్ చెప్పారు. గత విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు వచ్చాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరిస్తూ వస్తున్నాం. టీచర్లు ఇక పూర్తిస్థాయిలో బోధనపైనే శ్రద్ధ వహించాలి. ఉపాధ్యాయులు తమ రోజువారీ విధినిర్వహణలో ఏదైనా సమస్య తలెత్తితే మీరు ఎంఇఓ, డిఇఓలకు వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు, లీప్ యాప్ ద్వారా నేరుగా నాకు చెప్పొచ్చు. వచ్చేనెల 16,17,18 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా పేరెంట్ -- టీచర్ మీటింగ్ సమావేశాలను నిర్వహించాలని భావిస్తున్నాం. ఉపాధ్యాయులంతా చొరవ తీసుకొని తల్లిదండ్రులను చైతన్యపర్చి లీప్ యాప్ డౌన్ లోడ్ చేయించండి. విద్యావ్యవస్థలో నేను అనుకున్నది సాధించాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారుల సహకారం అవసరం. అందరి సమిష్టికృషితోనే అత్యుత్తమ ఫలితాలు రాబట్టగలుగుతాం. అందరం టీమ్ వర్క్ గా పనిచేసి ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ సాధిద్దాం.

**వందరోజుల ప్రణాళికలతో మంచి ఫలితాలు :**

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ప్రభుత్వం అమలుచేసిన వందరోజుల కార్యాచరణ ప్రణాళిక, జిఎఫ్ఎల్ఎన్ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాల్లో యాడ్స్ ఇవ్వడం ప్రోత్సాహకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పందిస్తూ దీర్ఘకాలంలో 100 డేస్ యాక్షన్ ప్లాన్ అవసరం లేనివిధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. పదోతరగతిలో బాలికలు ఫెయిలైతే వారు సామాజిక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది, ఈ అంశాన్ని కూడా ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలన్నారు. గత ఏడాది మెగా డిఎస్సీ ద్వారా ఎంపికైన స్కూల్ అసిస్టెంట్ మనీష మాట్లాడుతూ... కేవలం 155 రోజుల్లో డిఎస్సీని పారదర్శకంగా పూర్తిచేసి, నాలాంటి వేలాదిమంది టీచర్ల కల నెరవేర్చారంటూ మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. హిందీ టీచర్ అనిత మాట్లాడుతూ... కొక్కిలిగడ్డ హైస్కూలులో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన వర్క్ బుక్స్ ఫలితాలను మెరుగుపర్చేందుకు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. మరో టీచర్ షర్మిల మాట్లాడుతూ... కొక్కిలిగడ్డ స్కూలులో సౌకర్యాల మెరుగుతో ఈ ఏడాది కొత్తగా 39మంది విద్యార్థులు చేరారని, వారంతా ప్రైవేటు కాన్వెంట్ల నుంచే వచ్చారని చెప్పారు. ఇందుకు కృషిచేసిన టీచర్లను మంత్రి లోకేష్ అభినందించారు. తమ స్కూలులో పాల్ ల్యాబ్ ఒక్కటి ఏర్పాటుచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని టీచర్ షర్మిల తెలుపగా, త్వరలోనే ఆ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. త్వరలో క్లిక్కర్ టెక్నాలజీ కూడా అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు.

**మీరు చదవకపోతే నాకు మైనస్ మార్కులు! :** విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధిస్తే ముఖ్యమంత్రిగారు నాకు మంచి మార్కులు వేస్తారు, మీరు సరిగా చదవకపోతే ఆయన నాకు మైనస్ మార్కులు వేస్తారు, నా భవిష్యత్తు మీపై ఆధారపడి ఉందని మంత్రి లోకేష్ చమత్కరించారు. మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగంగా దాతల సహకారంతో రూ.1.4కోట్లతో నూతనంగా నిర్మించిన జడ్ పి హైస్కూలు నూతన భవనాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా 9, 10 తరగతుల విద్యార్థులతో మంత్రి లోకేష్ మాట్లాడుతూ... మీ సౌకర్యం, మీ భవిష్యత్తు కోసం దాతలు అద్భుతంగా కొత్త భవనాలను నిర్మించారు. విద్యార్థులంతా కష్టపడి చదివి పాస్ పర్సంటేజిని పెంచాలి. ఇప్పటికే విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు ఇచ్చాం, త్వరలోనే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్స్, బూట్లు అందజేస్తాం. విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచిమార్కులతో మెరుగైన ఫలితాలు సాధించాలి. విద్యార్థుల పనితీరును ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు లీప్ యాప్ ను రూపొందించాం. ఆయా సబ్జెక్టులకు సంబంధించి కంటెంట్ వీడియోలను తయారుచేశాం. లీప్ యాప్ ను విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకొని, తమబిడ్డల అభ్యసన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. వెనుకబడిన సబ్జెక్టులలో వారిని ఇంటివద్ద చదివించాలి. తల్లిదండ్రుల తర్వాత అత్యంత గౌరవనీయమైన వ్యక్తులు ఉపాధ్యాయులు, నా గురువుల వల్లే ప్రస్తుతం నేను ఈ స్థాయికి చేరుకున్నాను. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు. అనంతరం మంత్రి లోకేష్, పి-4 కార్యక్రమం ద్వారా జెడ్పీ పాఠశాల నిర్మాణానికి సహకరించిన శ్రీ భ్రమరాంబిక ప్రాసెసింగ్ కంపెనీ చైర్మన్ కామరాజుగడ్డ బాల వెంకట సత్య ప్రసాద్ తదితర దాతలను మంత్రి ఘనంగా సత్కరించి అభినందించారు. దాతల సహకారంతో పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాలు ఏర్పడి, విద్యార్థులకు
నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించబడుతోందని ఆయన తెలిపారు. సమాజ అభివృద్ధిలో దాతల సహకారం ఎంతో అవసరమని, విద్యా రంగ అభివృద్ధికి మరింత మంది ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి లోకేష్ వెంట రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు, వైద్య బీమా సేవల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, బందరు పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, అవనిగడ్డ, పెడన, గుడివాడ, పెనమలూరు నియోజకవవర్గాల శాసనసభ్యులు మండలి బుద్దప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము, బోడె ప్రసాద్, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, యువ నాయకుడు మండలి రాజా, మచిలీపట్నం ఆర్టీవో కే సాంబశివరావు, డీఈవో యు వి సుబ్బారావు, జడ్పీటిసి ఎం మల్లికార్జునరావు, ఎంపీపీ రావి దుర్గావాణి, మాజీ సర్పంచ్ డి జానకి రాంబాబు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## ప్రజల సమస్యలే

# ప్రాధాన్యం..

విజయవాడ రూరల్ తాడిగడప 100 ఫీట్ రోడ్డులో ఉన్న సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గంలోని ప్రజలతో పలు కీలక అంశాలపై మంత్రి పార్థసారథి బుధవారం ఉదయం మాట్లాడారు.

**ప్రజల సమస్యలే ప్రాధాన్యం...** గంటన్నరపాటు 'డయల్ యువర్ ఎమ్మెల్యే' లో ప్రజలతో మంత్రి పార్థసారథి ప్రత్యక్ష సంభాషణ..నూజివీడు నియోజకవర్గ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో మంత్రి కొలుసు పార్థసారథి నిర్వహించిన 'డయల్ యువర్ ఎమ్మెల్యే' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. దాదాపు రెండు గంటల పాటు వందలాది మంది ప్రజలతో ఫోన్ ద్వారా మాట్లాడిన మంత్రి, ప్రతి ఒక్కరి సమస్యను ఎంతో ఓర్పుగా ఆలకిస్తూ, వారికి తగిన భరోసా కల్పించారు.కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, మంచినీటి సమస్యలు, వ్యక్తిగత భూముల వివాదాలు, వయోవృద్ధుల పెన్షన్ల మంజూరు వంటి సమస్యలతోపాటు విద్యార్థులకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను వారి మొబైల్ నంబర్లు తీసుకుని వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును శ్రద్ధగా విన్న మంత్రి, ప్రతి సమస్యకు పరిష్కారం చూపేందుకు నా వంతు కృషి చేస్తాను అంటూ ప్రజలకు హామీ ఇచ్చారు.కార్యక్రమం కొనసాగుతున్నంతసేపూ నిరంతరం ఫోన్ కాల్స్ వెల్లువెత్తాయి. వందలాది మందితో మాట్లాడిన తర్వాత కూడా కాల్స్ వస్తూనే ఉన్నప్పటికీ, మంత్రి ఏమాత్రం విసుగు చెందకుండా ప్రజలతో మాట్లాడి, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేస్తూ, పరిష్కార ప్రక్రియను అక్కడికక్కడే ప్రారంభించారు. ప్రజలు కూడా నియోజకవర్గంలో మంత్రి పనితీరును ప్రశంసించడం అభినందనీయంగా చెప్పుకోవచ్చు. నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. గత కొంతకాలంగా నిలిచిపోయిన రోడ్లు, డ్రైనేజీలు తదితర అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. నూజివీడు పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా రింగ్ రోడ్డు (బైపాస్) నిర్మాణానికి అవసరమైన భూసేకరణ నిధులు విడుదలయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని, ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ పరిష్కార చర్యలు చేపడుతోందన్నారు. మామిడికాయల రక్షణ కోసం కవర్ల పంపిణీ, పంట బీమా వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. నూజివీడులో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆధిపత్య రాజకీయాలు, అరాచకాలు, విధ్వంసక చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం యువతను తప్పుదోవ పట్టించడం, నేరాలకు ప్రోత్సాహం ఇవ్వడం సమాజానికి హానికరమని అన్నారు. రాజకీయాలు యువతను అభివృద్ధి, సేవా దృక్పథం వైపు నడిపించాలని సూచించారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, అవినీతి నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రచార ఆర్భాటం కోసం నివాసయోగ్యం కాని ప్రాంతాలు, రవాణా సౌకర్యాలు లేని ప్రాంతాలు, కొండలు, స్మశానాలు, చెరువుల పరిసరాల్లో కూడా ఇళ్ల స్థలాలు కేటాయించడం వల్ల అనేక సమస్యలు ఏర్పడ్డాయని విమర్శించారు. పేదలకు కేటాయించే గృహ స్థలాలు వారి ఉపాధికి అనుకూలంగా, మౌలిక సదుపాయాలు కలిగిన ప్రాంతాల్లో ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రస్తుతం గతంలో కేటాయించిన లేఅవుట్లలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటికే 4.51 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేశామని, ఈ ఏడాది డిసెంబర్ నాటికి మరో 4 లక్షల పీఎంఏవై (అర్బన్) ఇళ్లను పూర్తి చేయడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అదేవిధంగా ౹పీూ–ఖ 2.0 కింద పట్టణ ప్రాంతాల్లో గిరిజనులతో పాటు అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రక్రియ కొనసాగుతోందని, కొత్తగా వచ్చిన సుమారు 10 లక్షల దరఖాస్తుల్లో 8 నుంచి 9 లక్షల మంది అర్హులను గుర్తించామని, వారికి కూడా త్వరలో ఇళ్లను మంజూరు చేసే చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీల మధ్య పూర్తి సమన్వయం ఉందని, నామినేటెడ్ పదవులు, ఇతర అవకాశాల విషయంలో అంగీకరించిన విధానాన్నే పారదర్శకంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఎక్కడైనా చిన్నపాటి లోపాలు ఉంటే వాటిని వెంటనే సరిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా

గురువారం, జూన్ 25, 2026




# సమాజంలో మార్పు తెచ్చేందుకే విద్యాశాఖను ఎంచుకున్నా!





**అంతా కలిసి ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ సాధిద్దాం**

**సంస్కరణలు పూర్తయ్యాయి, ఇక బోధనపైనే టీచర్లు శ్రద్ధ వహించాలి**

**విద్యార్థులు చదవకపోతే ముఖ్యమంత్రి నాకు మైనస్ మార్కులు వేస్తారు**

**మోపిదేవి హైస్కూలు నూతన భవనాల ప్రారంభోత్సవంలో విద్యా శాఖ మంత్రి లోకేష్**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

సమాజంలో మార్పు తెచ్చేందుకే నేను అత్యంత కఠినమైన విద్యాశాఖను ఎంచుకున్నాను. దీనిని నేను ఛాలెంజ్ గా స్వీకరించాను. విద్యావ్యవస్థలో మార్పు తేవడం ఉపాధ్యాయుల సహకారంతోనే సాధ్యమవుతుంది. దేశంలోనే ఆదర్శవంతంగా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకురావాలన్నది నా ధ్యేయం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికారుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమవుతుందని



రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, ఆర్టిజిఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగంగా దాతల సహకారంతో రూ.1.4 కోట్లతో నూతనంగా నిర్మించిన జెడ్పీ హైస్కూలు నూతన భవనాలను బుధ వారం ఉదయం మంత్రి లోకేష్ ప్రారంభించారు. ఈ సంద ర్భంగా లోకేష్ కొ క్కిలి గడ్డ హైస్కూలు ఉపాధ్యాయులతో మాట్లా డుతూ... గత రెండేళ్లలో విద్యావ్యవస్థలో సంస్క రణలన్నీ పూర్తి చేశాం, ఇక ఉపాధ్యాయులంతా పూర్తిగా ఫలితాలపైనే శ్రద్ధ వహించాలని సూచిం చారు. నేను విద్యామంత్రిగా బాధ్యతలు చేప ట్టాక పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాం. రాష్ట్రవ్యా ప్తంగా హార్డ్ వేర్ (ఇన్ ఫ్రా) మెరుగైంది, సాఫ్ట్ వేర్ (లెర్నింగ్ అవుట్ కమ్స్) మెరుగు పర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది. కొక్కిలిగడ్డ హైస్కూలులో లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ తప్ప అన్ని సౌకర్యాలు కల్పించాం. అభ్య సనా ఫలితాల మెరుగుదలపై ఉపాధ్యా యులు శ్రద్ధ వహించాలి. ఫార్మేటివ్, సమ్మేటివ్ టెస్ట్ ఫలి తాల ఆధారంగా విద్యార్థుల సామర్థ్యాన్ని మెరుగు పర్చాలి. వెనుకబడిన విద్యార్థుల పనితీ రును మెరుగుపర్చేందుకు బ్రిడ్జి కోర్సు మెటీరియల్ ను అందజేస్తాం. వివిధ తరగతుల్లో వెనుకబడిన పిల్లలు ఏ సబ్జెక్టుల్లో బలహీనంగా ఉన్నారో తెలుసుకొని, అటువంటి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టండి. నూరుశాతం ఫలితాలే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు.

**తొలిసారిగా ప్రభుత్వ స్కూళ్ల ఫలితాలతో యాడ్స్**

గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థుల చిత్రాలతో పత్రికల్లో యాడ్స్ ఇచ్చామని మంత్రి లోకేష్ చెప్పారు. గత విద్యా సంవ త్సరంలో మంచి ఫలితాలు వచ్చాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కరి స్తూ వస్తున్నాం. టీచర్లు ఇక పూర్తిస్థాయిలో బోధనపైనే శ్రద్ధ వహించాలి. ఉపాధ్యాయులు తమ రోజు వారీ విధినిర్వహణలో ఏదైనా సమస్య తలెత్తితే మీరు ఎంఇఓ, డిఇఓలకు వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు, లీప్ యాప్ ద్వారా నేరుగా నాకు చెప్పొచ్చు. వచ్చేనెల 16,17,18 తేదీల్లో రాష్ట్రవ్యా ప్తంగా పేరెంట్ – టీచర్ మీటింగ్ సమావేశాలను నిర్వహించాలని భావిస్తున్నాం. ఉపాధ్యాయులంతా చొరవ తీసుకొని తల్లిదండ్రులను చైతన్య పర్చి లీప్ యాప్ డౌన్ లోడ్ చేయించండి. విద్యావ్యవస్థలో నేను అనుకున్నది సాధించా లంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అధికా రుల సహకారం అవసరం. అందరి సమిష్టికృషితో నే అత్యుత్తమ ఫలితాలు రాబట్టగలుగుతాం. అందరం టీమ్ వర్క్ గా పనిచేసి ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ సాధిద్దాం.

**వందరోజుల ప్రణాళికలతో మంచి ఫలితాలు**

ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడు తూ... ప్రభుత్వం అమలుచేసిన వందరోజుల కార్యాచరణ ప్రణాళిక, జిఎఫ్ఎల్ఎన్ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాల్లో యాడ్స్ ఇవ్వడం ప్రోత్సాహకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ స్పందిస్తూ దీర్ఘకాలంలో 100 డేస్ యాక్షన్ ప్లాన్ అవసరం లేనివిధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని కోరారు. పదోతరగతిలో బాలికలు ఫెయిలైతే వారు సామాజిక సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది, ఈ అంశాన్ని కూడా ఉపాధ్యాయులు గుర్తుంచుకోవాలన్నారు. గత ఏడాది మెగా డిఎస్సీ ద్వారా ఎంపికైన స్కూల్ అసిస్టెంట్ మనీష మాట్లాడు తూ... కేవలం 155 రోజుల్లో డిఎస్సీని పారదర్శకంగా పూర్తిచేసి, నాలాంటి వేలాదిమంది టీచర్ల కల నెరవేర్చారంటూ మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. హిందీ టీచర్ అనిత మాట్లా డుతూ... కొక్కిలిగడ్డ హైస్కూలులో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన వర్క్ బుక్స్ ఫలితాలను మెరుగుపర్చేందుకు ఉపయోగపడుతున్నాయని చెప్పారు. మరో టీచర్ షర్మిల మాట్లాడుతూ... కొక్కిలిగడ్డ స్కూలులో సౌకర్యాల మెరుగుతో ఈ ఏడాది కొత్తగా 39మంది విద్యార్థులు చేరారని, వారంతా ప్రైవేటు కాన్వెంట్ల నుంచే వచ్చారని చెప్పారు. ఇందుకు కృషిచేసిన టీచర్లను మంత్రి లోకేష్ అభినందించారు. తమ స్కూలులో పాల్ ల్యాబ్ ఒక్కటి ఏర్పాటుచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తామని టీచర్ షర్మిల తెలుపగా, త్వరలోనే ఆ సౌకర్యాన్ని కూడా కల్పిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. త్వరలో క్లిక్కర్ టెక్నాలజీ కూడా అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు.

**మీరు చదవకపోతే నాకు మైనస్ మార్కులు!**

విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధిస్తే ముఖ్యమంత్రిగారు నాకు మంచి మార్కులు వేస్తారు, మీరు సరిగా చదవకపోతే ఆయన నాకు మైనస్ మార్కులు వేస్తారు, నా భవిష్యత్తు మీపై ఆధారపడి ఉందని మంత్రి లోకేష్ చమత్కరించారు. మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో పి4 పథకంలో భాగంగా దాతల సహకారంతో రూ.1.4కోట్లతో నూతనంగా నిర్మించిన జడ్ పి హైస్కూలు నూతన భవనాలను మంత్రి లోకేష్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా 9, 10 తరగ తుల విద్యార్థులతో మంత్రి లోకేష్ మాట్లాడు తూ... మీ సౌకర్యం, మీ భవిష్యత్తు కోసం దాతలు అద్భుతంగా కొత్త భవనాలను నిర్మించారు. విద్యార్థులంతా కష్టపడి చదివి పాస్ పర్సంటేజిని పెంచాలి. ఇప్పటికే విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు ఇచ్చాం, త్వరలోనే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా కిట్స్, బూట్లు అందజేస్తాం. విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచిమార్కులతో మెరుగైన ఫలితాలు సాధించాలి. విద్యార్థుల పనితీరును ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు లీప్ యాప్ ను రూపొందించాం. ఆయా సబ్జెక్టులకు సంబంధించి కంటెంట్ వీడియోలను తయారు చేశాం. లీప్ యాప్ ను విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్లలో డౌన్ లోడ్ చేసుకొని, తమబిడ్డల అభ్యసన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. వెనుకబడిన సబ్జెక్టులలో వారిని ఇంటివద్ద చదివించాలి. తల్లిదండ్రుల తర్వాత అత్యంత గౌరవనీయమైన వ్యక్తులు ఉపాధ్యాయులు, నా గురువుల వల్లే ప్రస్తుతం నేను ఈ స్థాయికి చేరుకున్నాను.

విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.అనంతరం మంత్రి లోకేష్, పి-4 కార్యక్రమం ద్వారా జెడ్పీ పాఠశాల నిర్మాణానికి సహకరించిన శ్రీ భ్రమరాం బిక ప్రాసెసింగ్ కంపెనీ చైర్మన్ కామరాజుగడ్డ బాల వెంకట సత్య ప్రసాద్ తదితర దాతలను మంత్రి ఘనంగా సత్కరించి అభినందించారు. దాతల సహకారంతో పాఠశాలలో మెరుగైన మౌలిక సదుపాయాలు ఏర్పడి, విద్యార్థులకు నాణ్యమైన విద్యా వాతావరణం కల్పించబడుతోందని ఆయన తెలిపారు. సమాజ అభివృద్ధిలో దాతల సహకారం ఎంతో అవసరమని, విద్యారంగ అభివృద్ధికి మరింత మంది ముందుకు రావాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి లోకేష్ వెంట రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు, వైద్య బీమా సేవల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, బందరు పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, అవనిగడ్డ, పెడన, గుడివాడ, పెనమలూరు నియోజకవర్గాల శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము, బోడె ప్రసాద్, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, యువ నాయకుడు మండలి రాజా, మచిలీపట్నం ఆర్డీవో కే సాంబశివరావు, డీఈవో యు వి సుబ్బారావు, జడ్పీటిసి ఎం మల్లికార్జునరావు, ఎంపీపీ రావి దుర్గావాణి, మాజీ సర్పంచ్ డి జానకి రాంబాబు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# మచిలీపట్నం జనసేన పార్టీ పరిశీలకులుగా హరిప్రసాద్ నియామకం పట్ల లింగం నాగేశ్వరరావు హర్షం

ప్రజాభూమి పెడన



మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గ జనసేన పార్టీ సమాచార సేకరణ పరిశీలకులగా నియమితులైన ఎమ్మెల్సీ పిడుగు హరి ప్రసాద్ కి పెడన జనసేన పార్టీ సీనియర్ నాయకులు లింగం నాగేశ్వరరావు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియ జేశారు.జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతం కోసం నిత్యం కృషి చేసిన పెద్దలు హరి ప్రసాద్ సేవలను గుర్తించిన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యునిగా ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడమే కాకుండా ఇప్పుడు మరో బృహత్తర బాధ్యత అప్పగించడం హరి ప్రసాద్ చిత్తశుద్ధికి నిదర్శనమని లింగం నాగేశ్వరరావు ప్రశంసించారు.జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగు వేసిన అధినేత పవన్ కళ్యాణ్ కి నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు మరియు ప్రజల నుంచి వచ్చే సమస్యలు, సూచనలు, అభిప్రాయాలను నేరుగా సేకరించి పార్టీ నాయకత్వానికి చేరవేయడం ఈ కమిటీ ప్రధాన లక్ష్యమని లింగం నాగేశ్వరరావు వివరించారుప్రజలతో నేరుగా అనుసంధానం,పార్టీకి మరింత బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్రంలో ఉన్న 25 పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులుగా నియమితులైన ప్రతి ఒక్కరికి లింగం నాగేశ్వరరావు అభినందనలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వంలోనే ఆధ్యాత్మిక పునర్జీవనం



**ఆలయాల పవిత్రత, ధర్మ పరిరక్షణకు కొత్త అడుగులు**

**692 ఆలయాల అభివృద్ధికి రూ. 813 కోట్ల నిధులు విడుదల**

**మచిలీపట్నం టిడిపి కార్యాలయంలో కూటమి నేతల వెల్లడి**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో ఆధ్యాత్మిక పునర్జీవనానికి నాంది పలికి, నమ్మకం, ధర్మ పరిరక్షణకు ప్రభుత్వం కొత్త అడుగులు వేస్తోందని కూటమి నేతలు స్పష్టం చేశారు. బుధవారం మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కృష్ణా జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి. వి. ఫణి కుమార్, బీజేపీ సీనియర్ నాయకులు, వేణుగోపాలస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి మాట్లాడారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా ఆలయాలపై దాడులు, విగ్రహాల ధ్వంసం, రథాల దహనం వంటి ఘటనలు హిందూ సమాజాన్ని తీవ్రంగా కలిచివేశాయని వారు విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం దేవాలయాలను కేవలం పూజలు జరిగే స్థలాలుగానే కాకుండా, హిందూ సమాజ ఆత్మగౌరవానికి కేంద్రాలుగా భావిస్తూ పారదర్శకత, పవిత్రత, జవాబుదారీతనం అనే మూడు సూత్రాలతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.9 కీలక ముఖ్యాంశాలు ఆలయాల పునరుద్ధరణకు భారీ నిధులు: గతంలో నిర్లక్ష్యానికి గురైన పురాతన ఆలయాల పునఃవైభవం కోసం కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు 692 ఆలయాల అభివృద్ధికై సర్వ శ్రేయోనిధి ద్వారా రూ. 813 కోట్లు విడుదల చేసింది. చరిత్రలో ఇంత భారీగా నిధులు ఇవ్వడం ఇదే ప్రథమం. 5 వేల భజన మందిరాల నిర్మాణం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో టీటీడీ సహకారంతో, శ్రీవాణి ట్రస్ట్ ద్వారా రూ. 750 కోట్ల అంచనా వ్యయంతో 5,000 భజన మందిరాల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు వెనుకబడిన ప్రాంతాలలో భక్తి వాతావరణాన్ని పెంపొందించడమే దీని ధ్యేయం.దేవాదాయ శాఖలోకి బ్రాహ్మణ కార్పొరేషన్: బ్రాహ్మణ సంక్షేమం, వేద విద్య పరిరక్షణ, అర్చకుల అభ్యున్నతి కోసం జీవో ఎంఎస్ నెంబర్ 63 ద్వారా బ్రాహ్మణ కార్పొరేషన్‌ను దేవాదాయ శాఖ పరిధిలోకి విలీనం చేస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది.ధూప దీప నైవేద్యాల నిధులు పెంపు: రూ. 50 వేల కంటే తక్కువ ఆదాయం ఉన్న దేవాలయాలకు ఇచ్చే ధూప దీప నైవేద్యాల భత్యాన్ని రూ. 5,000 నుండి రూ. 10,000 లకు పెంచడం జరిగింది.అర్చకుల వేతనాలు పెంపు: రూ. 50 వేల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న ఆలయాల అర్చకుల వేతనాన్ని నెలకు రూ. 10,000 నుండి రూ. 15,000 లకు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే.

నాయి బ్రాహ్మణులకు అండ: దేవాలయాలలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు కూడా రూ. 25,000 వరకు వేతనాన్ని పెంచి అమలు చేస్తున్నారు.అధికారికంగా ఆత్మార్పణ దినోత్సవం: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ రోజును ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షణీయం.టూరిజం సర్క్యూట్‌లు: దేవాదాయ శాఖ, పర్యాటక శాఖల సమన్వయంతో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక టూరిజం సర్క్యూట్‌లను ఏర్పాటు చేస్తున్నారు.హామీల అమలు - విపక్షాల విమర్శల తిప్పికొట్టుడు: ప్రతి ఇంటికి భక్తి, ప్రతి గ్రామానికి ఆధ్యాత్మికత చేర్చాలనే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల మహోన్నత సంకల్పం నెరవేరుతోందని, ఎన్నికల హామీలన్నింటినీ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని నేతలు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు చేసే పిచ్చి ప్రేలాపనలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని వారు హితవు పలికారు.

# మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన మంత్రి లోకేష్



ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం మోపిదేవి లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయాన్ని రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, ఆర్టిజిఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు వేద పండితులు, ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం నాగపుట్ట వద్ద పాలుపోసి శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేశారు. డిప్యూటీ కమిషనర్, ఆలయ ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు మంత్రి నారా లోకేష్ ను ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటంతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక, కర్మాగారాలు, బాయిలర్లు, వైద్య బీమా సేవల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజి, జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, శాసన మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, బందరు పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి, జోనల్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ రాజు, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, తెనాలి శ్రావణ్ కుమార్, గల్లా మాధవి, భాష్యం ప్రవీణ్, వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్, బోడె ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్ర ప్రసాద్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, అవనిగడ్డ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాస్, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, యువ నాయకుడు మండలి




రాజా తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లా ప్రజాపరిషత్ లో ఘనంగా పదోన్నతులు, కారుణ్య నియామక పత్రాల పంపిణీ

**ప్రభుత్వానికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు ఉద్యోగుల కృతజ్ఞతలు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

కృష్ణాజిల్లా ప్రజాపరిషత్ యాజమాన్య పరిధిలోని ఉద్యోగుల పదోన్నతులు మరియు కారుణ్య నియామకాల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా పూర్తయింది. ఇందులో భాగంగా అర్హులైన నలుగురు సిబ్బందికి పదోన్నతులు కల్పించడంతో పాటు, మరణించిన ఉద్యోగుల కుటుం బాలకు ఆసరాగా నిలుస్తూ వారి వారసులకు కారుణ్య నియామక పత్రాలను అందజేశారు.పదోన్నతులు & నియామకాల వివరాలు: పరిపాలనాధికారులు (AO) గా పదోన్నతి జిల్లా ప్రజాపరిషత్ యాజమాన్యంలో సేవలు అందిస్తున్న నలుగురు (4) సీనియర్ అసిస్టెంట్లకు పరిపాలనాధికారులుగా పదోన్నతి కల్పించారు.

సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి: మరో నలుగురు (4) జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి లభించింది.

రికార్డ్ అసిస్టెంట్‌గా ప్రమోషన్: ఒక రికార్డ్ అసిస్టెంట్‌కు జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించారు.

కారుణ్య నియామకాలు: వివిధ హోదాల్లో పనిచేస్తూ అకాల మరణం చెందిన 10 మంది ఉద్యోగుల కుటుంబ సభ్యులకు మానవతా దృక్పథంతో జూనియర్/సీనియర్ అసిస్టెంట్లుగా కారుణ్య నియామక ఉత్తర్వులను అందజేశారు.ముఖ్య



అతిథుల చేతుల మీదుగా పత్రాల పంపిణీఈ పదోన్నతులు మరియు కారుణ్య నియామక ఉత్తర్వుల పత్రాలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక మరియు జిల్లా ముఖ్య కార్యనిర్వహణాధికారి డా.జె. అరుణ చేతుల మీదు గా ఉద్యోగులకు ఘనంగా అందజేశారు. వారు మాట్లాడుతూ... బాధ్యతలు స్వీకరించిన ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. ప్రజలకు జవాబుదారీతనంతో, నిబద్ధతతో కూడిన సేవలను అందించాలని వారు ఆకాంక్షించారు.

ప్రభుత్వానికి ఉద్యోగుల కృతజ్ఞతలు:ఇంత పెద్ద మొత్తంలో ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, పదోన్నతులు మరియు కారుణ్య నియామకాలు కల్పించినందుకు గాను... రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 25, జూన్ 2026


## కంద్రికగూడెంలో "హలో కిడ్స్ లిటిల్ ఎలైట్స్" ప్రీ-స్కూల్ ప్రారంభం



ప్రజభూమి ప్రతినిధి-ఏలూరు

నగరంలోని కంద్రికగూడెంలో నూతనంగా ఏర్పాటు చేసిన "హలో కిడ్స్ లిటిల్ ఎలైట్స్" ప్రీ-స్కూల్‌ను కార్పొరేటర్ తంగిరాల అరుణ బుధవారం ఘనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి పాఠశాలను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ చిన్నారులకు నాణ్యమైన విద్య అందించే విద్యాసంస్థలు సమాజాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాదాసు పావని పద్మశ్రీ మాట్లాడుతూ, చిన్నారులకు ఉత్తమ విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే లక్ష్యంతో ఈ ప్రీ-స్కూల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆధునిక బోధనా పద్ధతులు, ఆటల ద్వారా నేర్చుకునే విధానాలు, పిల్లల మానసిక వికాసానికి అనుగుణమైన ప్రత్యేక కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉండవల్లి అనూష మాట్లాడుతూ చిన్నారుల మానసిక, శారీరక, సామాజిక అభివృద్ధికి అనుగుణంగా పాఠశాల యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని పేర్కొన్నారు. అలాగే సామాజిక కార్యకర్త కందులు రమేష్ మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందించే విధంగా శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు,విద్యార్థులు  గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం: ఏఐటియుసి





ప్రజభూమి ప్రతినిధి-ఏలూరు

మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఏఐటియుసి నాయకులు హెచ్చరించారు. బుధవారం ఏలూరు కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో వారు పాల్గొన్నారు. ఒప్పంద, ఆప్కాస్ కార్మికులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని, మున్సిపల్ ఇంజనీరింగ్ సేవలను థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లకు అప్పగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయడం, ఖాళీలను భర్తీ చేయడం, సమాన పనికి సమాన వేతనం కల్పించడం వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. డిమాండ్లు నెరవేరే వరకు దశలవారీ ఆందోళనలు కొనసాగుతాయని, జూలై 7న జరిగే 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

## జిల్లా పంచాయతీ అధికారిగా అనురాధ

### మర్యాద పర్వాకంగా కలిసిన జిల్లా పంచాయితీ అభివృద్ధి అధికారుల సంఘ ప్రతినిధులు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పంచాయితీ అధికారి(డిజిపిఓ) అనురాధ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. నూతన డి జి పి ఓ అనురాధ  ను కార్యాలయం వద్ద పశ్చిమగోదావరి జిల్లా పంచాయితీ అభివృద్ధి అధికారుల సంఘం తరుపున ప్రతినిధులుమర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారుల సంఘం అధ్యక్షులు  పాల శ్రీనివాస్ ట్రెజరర్ సుంకర వెంక టేష్, సహాయకార్యదర్శిజీవిటీనాయుడుఉపాధ్యక్షులు పి .వీర్రాజు,సంయుక్త కార్యదర్శిజి .శ్రీనివా స్ ,ఫణీంద్ర, జిల్లాలో గల  పంచాయితీ అభివృద్ధికి అధికారులు పాల్గొన్నారు.

## పేద అనారోగ్య బాధితులకు వాకర్స్ క్లబ్ పాలకొల్లు మందుల పంపిణీ




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

కోనసీమ జిల్లా రావులపాలెం కు చెందిన ఇద్దరు పేద అనారోగ్య బాధితులు పత్రికలు మరియు సామాజిక మాధ్యమాల ద్వారా వాకర్స్ క్లబ్, పాలకొల్లు చేస్తున్న సేవా కార్యక్రమాలను తెలుసుకుని మందులు కొనుగోలు చేయలేని తమ పరిస్థితిని తెలుపగా స్పందించిన అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు క్లబ్ తరపున కిడ్నీ మరియు లివర్ వ్యాధితో బాధపడుతున్న భోగిశెట్టి నాగేశ్వర రావు కు 25 వేల రూపాయల విలువైన మందులు మరియు టైప్ -1 డయాబెటిస్ తో బాధపడుతున్న 8 వ తరగతి విద్యార్థి చోడిశెట్టి హేమంత్ వినయ్ కు 10 వేల రూపాయల విలువైన ఇంజెక్షన్లను  బుధవారం కొత్త కుళాయి చెరువు వద్ద సభ్యులతో కలిసి అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు ధనాని శ్రీరామమూర్తి, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు,సభ్యులు జవ్వాజి కల్యాణ్, బాసిన సత్యనారాయణ,సోమంచి శ్రీనివాస శాస్త్రి, ధనాని సూర్యప్రకాష్, సామాజిక కార్యకర్త బోనం రాజు తదితరులు పాల్గొన్నారు.ద

## దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో మంగళవారం దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల ఎంఆర్ కిట్లు, వీల్‌చైర్లు, సీపీ చైర్, వినికిడి పరికరాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈవో-1 శిలారపు హేబేలు, ఎంఈవో-2 కొవ్వలి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉపకరణాలను సద్వినియోగం చేసుకోవాలని, భవిత కేంద్రంలో అందుబాటులో ఉన్న ప్రత్యేక విద్యా సేవలను వినియోగించుకోవాలని తల్లి దండ్రులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని పులి పుష్పలత, ఐఈడీ ఎస్ ఉపాధ్యాయుడు ఎం. రాకేష్, భవిత కేంద్రం ఐఈఆర్పీలు కే. ఝాన్సీరాణి, బి. రజని, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో పూర్వ వైభవంతో  భక్తులతో కళకళలాడాలి

### మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజభూమి ప్రతినిధి-నూజివీడు




ముసునూరు మండలం  గోగులంపాడు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ కృష్ణ దేవాలయం ప్రారంభోత్సవ మహోత్సవం సందర్భంగా  రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ముఖ్యఅతిదిగా హాజరు అయ్యి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వేద పండితులు, ఆలయ పాలకవర్గం సభ్యులు మంత్రికి  భాజా భజంత్రీలు,మేల తాలాలతో ఘనస్వాగతం పలికారు. ఆలయ  అర్చకులు, స్వామివారి తీర్థ ప్రసాదాలను మంత్రికి  అందజేసి, మంత్రికి వేద  ఆశీర్వవచనాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు,  మంత్రివర్యులను ఘనంగా సత్కరించారు. స్వామివారికి మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో ధూప, దీప, నైవేద్యాలు, భక్తులతో కళ కళలాడి, దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆలయ అభివృద్ధికి, సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను కాపాడవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భక్తులు మనోభావాలకు అనుగుణంగా దైవదర్శనాలు, అన్ని సౌకర్యాలు కల్పించి, భక్తులు మన్ననలు పొందినప్పుడే పాలకవర్గంకు మంచి గుర్తింపు మంచి పేరు వస్తుందని అన్నారు. ఆలయాలు భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు  పునాదులు దేవాలయాలు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధి ఆధ్యాత్మిక చైతన్యం కలిసివస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలంతా అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రత్యేక పూజలు చేశామన్నారు. రాష్టంలో వర్షాలు సకాలంలో కురిసి రైతులంతా పాడి పంటలతో తుల తూగి, సుఖవంతమైన, ఆరోగ్యవంతమైన, జీవితం గడపాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థించానన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గం సభ్యులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి, రఘు, కమిటీ సభ్యులు, జఆ ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, భక్తులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### డైల్ యువర్ ఎమ్, ఎల్, ఏ, ప్రోగ్రాంకు విశేష స్పందన

ప్రజభూమి ప్రతినిధి-నూజివీడు




నూజివీడు రాష్ట్ర మంత్రి క్యాంపు కార్యాలయంలో  జరిగిన డైల్ యువర్ ఎమ్, ఎల్, ఏ, కార్యక్రమానికి  విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో 43 మంది  సమస్యలు తెలియజేయగా, వాటిలో అధికంగా రెవిన్యూ సమస్యలు,మరియు పింఛన్లు రోడ్లు ,గృహ నిర్మాణము,మరియు సైబర్, నేరాలు, స్మశాన స్థలాల సమస్యల రాగా, మంత్రివర్యులు క్షున్నంగా ఆలకించి సమస్యలను నోట్ చేసుకొని పిర్యాదు దారులకు సమస్యను త్వరలో పరిష్కరిస్తానని భరోసా ఇచ్చిన మంత్రివర్యులు. పిర్యాదు దారుల నుండి వచ్చిన సమస్యలు అన్నీ అధికారులకు పంపి వెంటనే సమస్యలు పరిష్కరించాలని అధికారులకు  అదేదించి త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలియజేసారు. అర్జీలలో అధికంగా రెవిన్యూ సమస్యలు రాగా వాటిలో  పోతిరెడ్డిపాడు గ్రామానికి చెందిన పి, మాధవరావు, తమ పొలానికి పి, ఓ, టి, సమస్యను పరిష్కరించమని కోరగా త్వరలో పరిష్కరిస్తామని సున్నితంగా సమాధానం తెలియజేసిన మంత్రివర్యులు. చాట్రాయి మండలం చనుబండ గ్రామానికి చెందిన టి,వెంకట రామారావు మాట్లాడుతూ  పట్టాదారు పాస్ బుక్ సమస్యను పరిష్కరించమని కోరగా సంబంధిత  అధికారులతో మాట్లాడి త్వరలో సమస్యను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. నూజివీడు పట్టణానికి  చెందిన నరేష్ మాట్లాడుతూ గతంలో సుమారు. 19 మంది రైతుల దగ్గర నుండి సుమారు. అర ఎకరం చొప్పున ప్రభుత్వం ల్యాండ్ ఎక్వజేషన్ చేసిందని దేవరకొండ గ్రామంలో భూమికి బదులు భూమి ఇస్తానని ప్రభుత్వం మాట ఇచ్చిందని ఇప్పటి వరకూ కేటాయించలేదని వెంటనే భూమికి బదులు భూమి అందజేయాలని మంత్రివర్యులను కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి క్షున్నంగా పరిశీలించి త్వరలో అందజేసే ప్రయత్నం చేస్తానని మంత్రివర్యులు మాట ఇచ్చారు. కొన్ని సమస్యల్లో ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణం,కోసం అభ్యర్థించిన వారిలో ఆగిరిపల్లి మండలం ఆగిరిపల్లి గ్రామానికి చెందిన అరుణ కుమారి మాట్లాడుతూ మాకు సొంత ఇల్లు కాని సొంత స్థలం కాని లేదని మా మామ గారి పేరున రెండు సెంట్లు స్థలం ఉందనే కారణంతో మాకు స్థలం రావడం లేదని, దయచేసి నాకు స్థలము ఇల్లు మంజూరు చేయాలని కోరగా త్వరలో సమస్య పరిష్కరిస్తామని అరుణ కుమార్ కి భరోసా ఇచ్చిన మంత్రి. ముసునూరు మండలం గోకులంపాడు గ్రామానికి చెందిన డి, సుజాత మాట్లాడుతూ మా పూర్వీకుల నుండి సంక్రమించిన ఆస్తి మా చిన్నాన్నగారు అక్రమంగా రాయించుకున్నారని, మా నాన్నగారు అప్పట్లో చదువు లేక  డార్మెంట్ వ్రాసుకోలేదని,ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇచ్చిన లింక్ డాక్యుమెంట్ తీసుకురావాలని, రెవిన్యూ సిబ్బంది ఇబ్బంది పెడుతున్నారని, ఏలిన వారు దయచేసి ఈ సమస్యను పరిష్కరించమని కోరగా రెవెన్యూ అధికారులతో మాట్లాడి క్షుణ్ణంగా పరిశీలించి మీ సమస్యను త్వరలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చిన మంత్రి.  నూజివీడు మండలం బోద పాడు గ్రామానికి చెందిన వాణి మాట్లాడుతూ గతంలో నాకు ప్రమాదం జరిగిందని ప్రమాదంలో ఒక చెవి కోల్పోయానని,ప్రమాదం జరిగినప్పటి నుండి అనారోగ్యంతో బాధపడుతున్నానని ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సహాయం కూడా అందిందని, నాకు పింఛను ఇప్పించవలసిందిగా కోరగా సంబంధిత పత్రాలు పరిశీలించి అర్హత ఉంటే పింఛను వచ్చేలా అధికారులకు ఆదేశిస్తానని తెలియజేశారు. వినోద్ మాట్లాడుతూ పోతు రెడ్డి పాడు నుండి ఏలూరు వెళ్లే మార్గంలో రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నాయని వెంటనే పరిష్కరించమని కోరగా, గత ప్రభుత్వంలో ప్రారంభించిన పనులను కాంట్రాక్టర్లు పనులు సకంలో నిలిపివేశారని, తద్వారా రహదారిలో రోడ్ల సమస్య, అధికంగా ఉందని, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి త్వరలో సమస్యను పరిష్కరిస్తానని అభయమిచ్చిన మంత్రివర్యులు. నూజివీడు నియోజకవర్గం లో సుమారు. రూ. 90 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లు మరియు ఇతర సీ,సీ రోడ్లు, డ్రైనేజీలు, నిర్మించి అభివృద్ధికి బాటలు వేశామని మంత్రివర్యులు అన్నారు. నూజివీడు పట్టణానికి చెందిన విశ్రాంత ఉద్యోగి రాజు మాట్లాడుతూ ఆన్లైన్ సైబర్ నేరం కింద సుమారు. ఎనిమిది లక్షలు నగదు పోయాయని కేసు కూడా నమోదు అయిందని, తాడేపల్లి క్రైమ్ బ్రాంచ్ వారు నగదు ఎక్కడ పోయాయో కనుగొన్నారు అని, త్వరలో నగదు నాకు ఇప్పించవలసిందిగా కోరగా పెద్దాయన, చిన్న రాజుకు త్వరలో నగదు అందే ఏర్పాట్లు చేస్తానని భరోసా ఇచ్చిన మంత్రివర్యులు. మిట్టగూడెం గ్రామానికి చెందిన వాస్తవ్యులు మాట్లాడుతూ మా గ్రామంలో చెరువు గట్టున స్మశాన స్థలం ఉండేదని గత ప్రభుత్వంలో మట్టి తోలకంతో ధ్వంసం చేసి గ్రామానికి స్మశాన స్థలం లేకుండా చేశారని, త్వరలో గుంతలు పూడ్చి స్మశాన స్థలాన్ని కేటాయించాలని మంత్రి కోరగా మండల అభివృద్ధి అధికారితో మాట్లాడి ఈ వారంలో స్మశాన భూమిని ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చిన మంత్రి. దేవరగుంట గ్రామానికి చెందిన రామాంజనే యులు మాట్లాడుతూ గతంలో మా అన్న వదిన కొన్ని కారణాలవలన డైవర్స్ తీసుకుని విడిపోయారని అప్పటినుండి మా అన్న పిల్లలు మా అమ్మ సంరక్షణలో ఉంటూ చదువుకుంటు న్నారని, కానీ తల్లికి వందనం మా వదిన బ్యాంక్ అకౌంట్లో పడుతుందని దయచేసి మా తల్లి అకౌంట్లో తల్లికి వందన పడేలా తగిన ఏర్పాట్లు చేయాలని మంత్రి కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో సమస్య పరిష్కరిస్తానని మాటఇచ్చిన మంత్రివర్యులు. మరికొన్ని సమస్యలు జగన్ అన్న కాలనీలో డ్రైనేజీ, మరియు రోడ్ల, సమస్యలు ఉన్నాయని,మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తే నివాసం ఉంటామని కోరగా త్వరలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చిన మంత్రి నూజివీడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పలు గ్రామాల నుండి వచ్చిన సమస్యలు, రోడ్లు, పింఛన్లు, ఇల్లు, ల్యాండ్, విద్యుత్, క్రైమ్ సమస్యలను విన్న మంత్రివర్యులు క్షున్నంగా పరిశీలించి త్వరలో నూటికి నూరు శాతం పరిష్కరించాలని అధికారులకు అదేదించిన మంత్రి, డైల్,యువర్, ఎమ్మెల్యే కార్యక్రమంలో నేరుగా మంత్రివర్గంతో మాట్లాడిన కార్యకర్తలు మరియు నూజివీడు నియోజకవర్గ ప్రజలు తమ సమస్యను మంత్రివర్యులకు విన్నపించుకున్న వెంటనే పరిష్కార మార్గం వచ్చిందని తమ కృతజ్ఞతలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి,ఫిర్యాదు దారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా గోళ్ళ పవన్ కుమార్ గెలుపు

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఎన్నికలలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా గోళ్ళ పవన్ కుమార్ గెలుపు పొందారు. ఈ సంవత్సరం జనవరి నుండి మే చివరి వారం వరకు రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు జరిగిన నేపథ్యంలో నిన్న రాత్రి ఫలితాలు వెలువడ్డాయి. అందులో పవన్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. పవన్ కుటుంబం గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కి సేవ చేస్తూ మచిలీపట్నం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కృష్ణాజిల్లా యువజన కాంగ్రెస్ ఇన్చార్జిగా పనిచేశారు ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ తాను రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికవ్వటం ఆనందంగా ఉందని ఇంకా బాధ్యత పెరిగిందని నాతో పాటు ఎన్నికైన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు దేశ యువత అంతా రాహుల్ గాంధీ నాయకత్వం వైపు చూస్తుందని ఆ దిశగా రాష్ట్రంలో కూడా యువతను కాంగ్రెస్ పార్టీ వైపుకు ఆకర్షితులైటట్టు చూస్తామని పవన్ తెలిపారు జాతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంచార్జ్  మనీష్ శర్మ కి జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను చిప్‌కి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్చార్జిఅ లెనిన్ ప్రసాద్ కి రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి కి ఇతర కాంగ్రెస్ రాష్ట్ర పెద్దలకు పవన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుపై హర్షం

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి




డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని డెమొక్రటిక్ పీఆర్టీయూ ఆగిరిపల్లి మండల శాఖ స్వాగతించింది. నూజివీడులో జరిగిన ప్రాంతీయ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కే. వంశీ వశిష్ట మాట్లాడుతూ, ఈ నిర్ణయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ సాధన కోసం ఉపాధ్యాయ సంఘాలు ఎన్నో సంవత్సరాలుగా చేసిన కృషి ఫలించిందన్నారు. ఉద్యోగులకు పెన్షన్ భరోసానిచ్చే అంశమని పేర్కొన్నారు. అలాగే ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన ఇతర అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమంలో డీపీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు డి. శ్రీను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏలూరులో జాబ్‌మేళా: 106 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు




స్థానిక సర్ సీఆర్ రెడ్డి కళాశాల ఆడిటోరియంలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాను జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడటమే కాకుండా, తమ అర్హతలకు తగిన అవకాశాలను వినియోగించుకుని అనుభవాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. చిన్న ఉద్యోగమైనా అందులో పొందే అనుభవం భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ జాబ్‌మేళాలో 14 కంపెనీల ప్రతినిధులు పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 223 మంది యువత హాజరుకాగా, వారిలో 106 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంపై ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి జాబ్‌మేళాలను నిర్వహిస్తూ నిరుద్యోగులకు మరిన్ని అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

## దిశ సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశాలు

### పేదల సమస్యలకు ప్రాధాన్యత ఇవ్వాలి - అధికారులకు సూచన



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

పేద ప్రజల సమస్యలను అధికారులు సత్వరంగా పరిష్కరించి, వారిని కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. బుధవారం  ఏలూరు కలెక్టరేట్‌లో జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో ఆయన జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు,పెండింగ్ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. రైల్వే ఓవర్‌బ్రిడ్జిల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, భూసేకరణ సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు. అమృత్ భారత్ పథకం కింద జరుగుతున్న ఏలూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నాసిరకం పనులు సహించబోమని హెచ్చరించారు. ఈ ఏడాది అక్టోబర్ నాటికి పనులు పూర్తి చేయాలని గడువు విధించారు. తాగునీటి సమస్యలు, గ్రామీణ రహదారులు, ఎంపీ లాడ్స్ పనులు, బీఎస్ఎన్ఎల్ టవర్లు, వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులు తదితర అంశాలపై  అధికారులతో  చర్చించారు. జిల్లాలో అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేయాలని సూచించిన ఎంపీ, ప్రజాప్రతినిధుల సూచనలకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. సమావేశంలో కలెక్టర్ వెట్రి సెల్వి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోల్ బాల్ స్కేటింగ్‌లో ఆరు మెడల్స్ కైవసం చేసుకున్న శీల కుర్రోడు ఎర్రంశెట్టి గగన్

- 50 శాతం రాయితీతో కె ఎల్ యూనివర్సిటీలో బిబిఎం అడ్మిషన్
- తిరుపతి, శ్రీలంక, మధురైలో స్కేటింగ్ లో సత్తాచటిన గగన్
- రెండు గోల్డ్, రెండు సిల్వర్, మరో రెండు కాంస్య మెడల్స్ కైవసం
- అయినప్పటికీ చదువులోనూ మొదటి స్థానం
- మంత్రి సుభాష్ సత్కారం అభినందనలు





ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు

కాకినాడ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం శీల గ్రామం కాపు సామాజిక వర్గానికి చెందిన ఎర్రంశెట్టి పట్టాభి రామయ్య సంధ్య దంపతుల కుమారుడు ఎర్రంశెట్టి గగన్ చదువులో మొదటి స్థానాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా తనకి ఇష్టమైన క్రీడ అయిన రోల్ బాల్ స్కేటింగ్లో సైతం తన ప్రతిభను కనబరిచి ఆరు మెడల్స్ సొంతం చేసుకుని హౌరా అనిపించుకున్నాడు. దీంతో గగన్ ప్రతిభను ప్రశంసిస్తూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ క్రీడలో ప్రతిభ కనబరిచిన గగన్‌ను సత్కరించి అభినందనలు తెలిపి గగన్ క్రీడల్లో మరిన్ని మెడల్స్ సాధించి రామచంద్రపురం నియోజకవర్గానికి పేరు తేవాలని ముందుకు వెళ్లేలా మంత్రి సుభాష్ భుజం తట్టి ప్రోత్సహించారు. దీంతో స్కేటింగ్లో తన ప్రతిభను కనబరిచి మెడల్స్ సాధించిన గగన్ కు గుంటూరు జిల్లా వడ్డేశ్వరంలో గల (కెఎల్)కానూరు లక్ష్మయ్య యూనివర్సిటీలో 50% ఫీజు రాయితీతో బిబిఎం కోర్స్ లో అడ్మిషన్ లభించింది. గగన్ 2024లో తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి రోల్ బాల్ స్పీడు స్కేటింగ్లో తన సత్తాను సాటి ఒక గోల్డ్ మెడల్, రమమ సిల్వర్ మెడల్ సాధించుకున్నాడు., అలాగే 2025 మధురైలో నేషనల్ లెవెల్లో జరిగిన రోల్ బాల్ స్కేటింగ్ లో రెండు కాంస్యం మెడల్స్ కైవసం చేసుకున్నాడు. అదేవిదంగా శ్రీలంకలో జరిగిన ఇంటర్నేషనల్ లెవెల్లో జరిగిన రోల్ బాల్ స్కేటింగ్ లో అక్కడ కూడా గగన్ తన సత్తా చాటి గోల్డ్ మెడల్‌ను సాధించి శభాష్ అనిపించుకున్నాడు. గగన్ విశాఖపట్నంలో ఇంటర్ వరకు చదివి ఇటీవల ఇంటర్ ఫలితాల్లో సైతం ఫస్ట్ క్లాస్‌లో పాసై విద్యలోనూ తన ప్రతిభను కనబరిచాడు. దీంతో గగన్ కేఎల్ యూనివర్సిటీ బీబీఎం కోర్సుకు ఆన్లైన్ టెస్ట్ పెట్టడంతో 2500 ర్యాంకు రావడం దీంతో గగన్ కు స్పోర్ట్స్ కోటాలో 50% ఫీజు రాయితీతో సీటు దక్కింది. అయినప్పటికీ హాస్టల్ ఇతర ఫీజుల తో కలిపి ఇంకా సుమారు మూడు లక్షల రూపాయలు సంవత్సరానికి కట్టాల్సి వచ్చినందున దీనిని తగ్గించేందుకు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాశంశెట్టి సుభాష్ ని ఆశ్రయించడంతో గగన్ క్రీడలపై చూపుతున్న మక్కువను చదువులోనూ తన ప్రతిభను చూపిస్తూ ముందుకు వెళుతున్న తీరును గ్రహించి గగన్ కోరికపై సానుకూలంగా స్పందించి వెంటనే మంత్రి సుభాష్ యూనివర్సిటీకి రికమండేషన్ లెటర్ ఇచ్చినట్లు గగన్ తండ్రి ఎర్రంశెట్టి పట్టాభి రామయ్య తెలియజేశారు . గగన్‌కు కె ఎల్ యూనివర్సిటీలో ఫీజు రాయితీతో సీటు లభించడంతో ఈ సందర్భంగా కోచ్ పి. సంతోష్ కుమార్, ఎపి రోల్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ ఏ. అనిల్ కుమార్ రెడ్డి, విశాఖ రోల్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ తోట లలితప్రియ అభినందనలు తెలియజేశారు. అలాగే గ్రామానికి చెందిన గగన్ విద్యలోనూ క్రీడల్లోనూ ప్రతిమను కరువచే తన సత్తా చాటుకోవడంతో శీల గ్రామ ప్రజలు, తాతయ్యయర్రంశెట్టి లక్ష్మయ్య పలువురు క్రీడాభికారులు అబిమానులు, సహచరులు ఈ సంధర్భంగా గగన్‌కు అభినందనలు తెలియజేశారు.

## కొత్తపేట నియోజకవర్గ దేవాలయాలకు రూ.2.27 కోట్ల శ్రీవాణి నిధులు

కొత్తపేట ఎమ్మెల్యే బండారు కృషికి హర్షం వ్యక్తం చేస్తున్న దేవాలయాల సిబ్బంది.



ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

కొత్తపేట నియోజకవర్గంలోని 22 దేవాలయాల అభివృద్ధికి టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మొత్తం రూ.2.27 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రత్యేక చొరవతో ఈ నిధులు లభించినట్లు వెల్లడించారు. ఇప్పటికే ఏడు దేవాలయాలకు రూ.32.01 లక్షలు మంజూరుకాగా, తాజాగా మరో 15 దేవాలయాలకు రూ.1.95 కోట్లు ఆమోదం పొందాయి. అత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట, ఆలమూరు మండలాల్లోని పలు శ్రీరామ, కోదండరామ, వినాయక, అమ్మవారి ఆలయాలకు రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు నిధులు కేటాయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల పురాతన దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం, టీటీడీ సహకారంతో మరిన్ని నిధులు తీసుకురావడానికి కృషి కొనసాగిస్తామని తెలిపారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయాల అభివృద్ధిని వేగవంతం చేయడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. శ్రీవాణి నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టీటీడీ పాలకమండలి చైర్మన్ బి.ఆర్. నాయుడు తదితరులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. నిధుల మంజూరుపై ఆలయ కమిటీలు, గ్రామ పెద్దలు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## బాధితులకు అండగా తెలుగుదేశం పార్టీ



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ వారి వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని మంత్రి సారథి తెలిపారు. అర్హులైన ప్రతి బాధితుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. మంత్రి సారథి క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆగిరిపల్లి మండలం నెక్కలం గొల్లగూడెం గ్రామానికి చెందిన సాదం రాజమ్మకు రూ.69,782 విలువైన చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో చిట్టినేని శివరామకృష్ణయ్య, కాజా కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## జొన్నాడ ఫ్లైఓవర్ పనులు వేగవంతం చేయాలి : బీజేపీ ఎస్సీ మోర్చా నేతల డిమాండ్

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట



డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం జొన్నాడ నేషనల్ హైవేపై నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులను వేగవంతం చేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలని భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా నాయకులు సంబంధిత అధికారులను కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు పనతల సురేష్ సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రగతి పాదయాత్ర' లో భాగంగా బుధవారం జొన్నాడ ఫ్లైఓవర్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పొనుగుపాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయోధ్యరామయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా లక్షల కోట్ల రూపాయలతో జాతీయ రహదారులు, వంతెనలు, రైల్వే ప్రాజెక్టులు, ఓడరేవులు, విమానాశ్రయాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. జొన్నాడ ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రమాదాలు కూడా తగ్గుతాయని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం ఫ్లైఓవర్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు అయినవిల్లి సత్తిబాబు గౌడ్, కొవ్వూరి సీతారాంరెడ్డి, ఎం.వి. కృష్ణారెడ్డి, చిట్టినీటి రంగసాయి, పోతంశెట్టి రాజు, టేకుమూడి సూరిబాబు, బొర్రా ఆంజనేయులు, వీర్నాల రమణబాబు, తేజ, సురేష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాజులూరు జిల్లా పరిషత్ పాఠశాలకు హాకీ స్టిక్స్, బాల్స్ అందజేత

ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు

కాజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల క్రీడా ప్రతిభాభివృద్ధికి పాఠశాలలో వ్యాయామోపాధ్యాయిని గరగ నాగమణి దేవి తీసుకున్న చొరవతో విద్యార్థులు హాకీ క్రీడను అభ్యసించేందుకు అవసరమైన క్రీడా సామగ్రిని ఏర్పాటు చేశారు.ఆమె సబ్జెక్ట్ స్పెషలైజేషన్ హాకీ క్రీడ కావడంతో, విద్యార్థినీ విద్యార్థులకు సమర్థవంతమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో రోటరీ క్లబ్ కాకినాడ వారిని సంప్రదించారు. దీంతో రోటరీ క్లబ్ కాకినాడ వారు అందించిన ఆర్థిక సహకారంతో కొనుగోలు చేసిన సుమారు రూ.6 వేల విలువైన ఆరు హాకీ స్టిక్స్, హాకీ బాల్స్‌ను నాగమణి దేవి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మార్ని విష్ణుమూర్తి మాట్లాడుతూ, అన్ని సదుపాయాలు ప్రభుత్వం నుంచే సమకూరాలని ఎదురుచూడకుండా, ఉపాధ్యాయులు కూడా తమ పరిధిలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం కృషి చేయడం శుభపరిణామం అని అభినందించారు. హాకీ క్రీడపై ఆసక్తి ఉన్న విద్యార్థినీ విద్యార్థులు నాగమణి దేవి వద్ద శిక్షణ పొంది, క్రీడలో నిపుణులుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు. హాకీ స్టిక్స్, బాల్స్ ఏర్పాటుకు కృషి చేసిన నాగమణి దేవి ని పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, కమిటీ సభ్యులు, పాఠశాల విద్యాదాత అన్యం శ్రీరామచంద్రమూర్తి, ఫస్ట్ అసిస్టెంట్ చింతా నారాయణ మూర్తి, స్టాఫ్ సెక్రటరీ హరినాథ్, వ్యాయామోపాధ్యాయులు మణికంఠ, గౌతమీ సుధతో పాటుఇతర ఉపాధ్యాయులు అభినందించారు.



## కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం



రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో మన ఊరు మన జెండా బిజెపి జెండా స్థూపం వద్ద, 88,89 బూత్ లలో మండల బిజెపి అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ, కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో జూన్ 23 వ తేదీన జనసంఘ్ వ్యస్థాపకులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత ఏకత్వం,జాతీయ సమగ్రత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ. అని, భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు వారి వర్ధంతిని మండల బిజెపి అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో రామచంద్రపురం రూరల్ లో ప్రతీ పోలింగ్ బూతులోను నిర్వహించి ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నామని కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యదర్శి సతీష్ రావు తెలియజేశారు. దేశం కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు, జాతీయవాద భావాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాల సాధనకు మనమందరం కృషి చేద్దామని పేర్కొన్నారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 1953 జూన్ 23న జమ్మూ కాశ్మీర్‌లో నిర్బంధంలో ఉన్న సమయంలో మరణించా రని ఆయన భారతీయ జనసంఘ్ స్థాపకులు, భారత సమగ్రత కోసం ఉద్యమిం చిన ప్రముఖ నాయకులలో ఒకరని సతీష్ రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హసన్ బాద గ్రామ కిసాన్ మోర్చ కమిటీ అధ్యక్షులు చోడిశెట్టి దశరథ రామారావు, ఉపాధ్యక్షులు ఫిప్పలే బాబూరావు, బిజెపినేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యం

ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు



స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాలను కూటమి కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పక్కా వ్యూహాలతో ముందుకు సాగుతున్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. అమీనాపేటలోని జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఎన్నికల వ్యూహాలు, పార్టీ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు. అలాగే జూన్ 25 నుంచి ప్రారంభించాల్సిన ఇంటింటికీ ప్రత్యేక కార్యక్రమాన్ని సర్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో 10 రోజుల పాటు వాయిదా వేయాలని తీర్మానించారు. ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేలా కార్యాచరణ రూపొంది స్తున్నామని బడేటి చంటి తెలిపారు. సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు.

## జొన్నాడ సర్వీస్ రోడ్ల పనులపై హర్షం... ఎంపీ, ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపిన కూటమి నాయకులు

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట

జొన్నాడ ఫ్లైఓవర్ సర్వీస్ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావడంపై ప్రజలు, వాహనదారులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. ఆలమూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు ఆధ్వర్యంలో కూటమి నాయకులు పనుల ప్రారంభాన్ని స్వాగతిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలుగా గోతులు, దుమ్ము, ప్రమాదాలతో వాహనదారులకు నరకయాతనగా మారిన సర్వీస్ రోడ్ల సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడటం సంతోషకరమని వారు పేర్కొన్నారు. ఈ సమస్యను నిరంతరం అధికారుల దృష్టికి తీసుకెళ్లి పనులు ప్రారంభించేలా కృషి చేసిన ఎంపీ గంటి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావులకు కూటమి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. పనులు వేగంగా పూర్తయి ప్రజలకు అందుబాటులోకి వస్తే ప్రమాదాలు తగ్గడంతో పాటు ప్రయాణికులకు, స్థానిక ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు. సర్వీస్ రోడ్ల నిర్మాణంతో పాటు ఫ్లైఓవర్ పనులు కూడా త్వరగా పూర్తికావాలని ఆకాంక్షించారు. జొన్నాడ పరిసర ప్రాంతాల ప్రజలు, నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు కూడా పనులు ప్రారంభం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ ప్రజాప్రతినిధుల చొరవను అభినందిస్తున్నారు.



## ఆలమూరు మెగా జాబ్ మేళాలో 80 మందికి ఉద్యోగాలు

యువతకు ఉపాధి అవకాశాలే కుటుంబాలకు వెలుగులు: బండారు సంజీవ్

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్డీసీ) ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు కొత్తూరు సెంటర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన 'మెగా జాబ్ మేళా-2026' విశేష స్పందన పొందింది. ఈ కార్యక్రమానికి కొత్తపేట నియోజకవర్గ టీడీపీ యువనాయకులు బండారు సంజీవ్ హాజరై పాల్గొన్నారు. టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్‌కాన్, టీవీఎస్, అపోలో ఫార్మసీ తదితర ప్రముఖ సంస్థలు నిర్వహించిన నియామక ప్రక్రియలో తమ ప్రతిభను చాటుకుని ఉద్యోగాలు సాధించిన 80 మంది నిరుద్యోగ యువతీ యువకులను బండారు సంజీవ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వారి కుటుంబాల్లో ఆర్థిక భద్రతతో పాటు కొత్త ఆశలు, అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం, నైపుణ్యాభివృద్ధి సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న జాబ్ మేళాలు నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రాంతీయ యువత నైపుణ్యాభివృద్ధికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు, మరిన్ని ఉపాధి అవకాశాల కల్పనకు తనవంతు కృషి కొనసాగిస్తానని బండారు సంజీవ్ తెలిపారు. యువత అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని స్పష్టం చేశారు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఏపీఎస్ఎస్డీసీ, పాల్గొన్న సంస్థలు, కార్యక్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## శాంతియుత రాజీ మార్గాలే లోక్ అదాలత్ ప్రధాన లక్ష్యం

సెషన్స్ కోర్టు జడ్జి లక్ష్మీకుమారి



ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

కక్షిదారులు వివాదాలను శాంతియుతమైన రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడమే లోక్ అదాలత్ ప్రధాని లక్ష్యమని రామచంద్రపురం 13వ అదనపు జిల్లా మరియు సెషన్స్ కోర్టు జడ్జి బి హెచ్ వి లక్ష్మీకుమారి అన్నారు. ఈమేరకు బుధవారం రామచంద్రపురంలో అదనపు జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులతో కలిసి ఆమె సమావేశం ఏర్పాటు చేశారు. జూలై 11 వి తేదిన జరిగే జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమానికి న్యాయవాదులు సహకరించాలని కోరారు. లోక్ ఆదాలత్ ద్వారా ఇచ్చే తీర్పులు అంతిమమైనవి మరియు సివిల్ కోర్టు ఇచ్చే డిగ్రీలుగా పరిగణించబడతాయని అన్నారు. కేసులు రాజీ పరిష్కారానికి మీడియా శిక్షణ పొందిన నలుగురు న్యాయవాదులు కూడా నియమించామన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987 ప్రకారం దీనికి చట్టబద్ధమైన హోదా ఉందన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లోవరాజు, ఉపాధ్యక్షుడు బి. తారకేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి నీలం మధుసూదన రావు, ట్రెజరర్ సాదే నారాయణరావు, సహాయ కార్యదర్శి కేవీ సత్యవాణి, న్యాయవాదులు ఆర్ వి జి సుబ్బారావు,డిపి శాస్త్రి,కె వి సత్య నారాయణ, ఎస్ బి ఎస్ కుమార స్వామి, దొమ్మలపాటి సత్యనారాయణ, పలివెల సత్యనారాయణ సిహెచ్ గోవిందచార్యులు పాల్గొన్నారు.

## రావులపాలెంలో పల్స్ పోలియో కార్యక్రమంపై సమీక్ష సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట



ఈ నెల 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రావులపాలెం మండలంలో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపథ్యంలో మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) ఆధ్వర్యంలో గోపాలపురం, ఉబలంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్సి) వైద్యాధికారులు, మండల విద్యాశాఖ అధికారులు (ఎంఈఓ-1, ఎంఈఓ-2)తో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పల్స్ పోలియో కార్యక్రమం అమలు విధానం, పిల్లలకు పోలియో చుక్కలు అందించే ఏర్పాట్లు, ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. గోపాలపురం పీహెచ్‌సీ పరిధిలో 17 పోలియో కేంద్రాలు, ఉబలంక పీహెచ్‌సీ పరిధిలో 23 కేంద్రాలు ఏర్పాటు చేయగా, మండల వ్యాప్తంగా మొత్తం 40 పల్స్ పోలియో కేంద్రాలను సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఈరోజు నుంచే గ్రామాల్లో మైక్ ప్రచారం చేపట్టి, ఐదేళ్లలోపు పిల్లల తల్లిదండ్రులకు పల్స్ పోలియో తేదీ, కేంద్రాల వివరాలు తెలియజేయాలని అన్ని పంచాయతీ అభివృద్ధి అధికారులకు (పిడిఓలు) సూచించినట్లు ఎంపీడీఓ తెలిపారు. ప్రతి ఐదేళ్లలోపు చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రజలు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైద్య, విద్యాశాఖ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నమట్టపల్లిలో ఐసిడిఎస్ సేవలపై అవగాహన సదస్సు



ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.

పోలవరం జిల్లా కూనవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు, పీఎం పల్లి సెక్టార్ పరిధిలోని చిన్నమట్టపల్లి శిరమయ్యే గుంపు వద్ద బుధవారం అంగన్వాడీ కేంద్రంలో తల్లుల కోసం ఐసిడిఎస్ సేవలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి వి. మల్లికా, సూపర్వైజర్ పద్మావతి పాల్గొని, ఐసిడిఎస్ ద్వారా అందిస్తున్న వివిధ సేవలను తల్లులకు వివరించారు. ముఖ్యంగా నవచేతన కార్యక్రమం మరియు ఐ వి ఆర్ ఎస్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్) కాల్స్ ద్వారా అందుతున్న సమాచారం, వాటి ప్రయోజనాలు, తల్లులు వాటిని ఎలా వినియోగించుకోవాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పనితీరు మెరుగు పరుచుకోవాలి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ సంక్షేమశాఖ అధికారులు తమ పనితీరును మెరుగుపరచుకోవాలని అలాగే ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సంక్షేమ శాఖలపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులు విద్యను అభ్యసించేలా వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా వసతి గృహాలు, పాఠశాలలు, కళాశాలలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో గురుకుల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా విద్యార్థులకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలుచేపట్టాలని సూచించారు. విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంతో పాటు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అకాడమిక్ ఏడాదిలో హాస్టల్ వార్డెన్ లతో సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని తెలిపారు. దివ్యాంగులకు పెండింగ్ లేకుండా వందశాతం యు డి ఐ డి కార్డులను అందించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యార్థుల వసతి గృహాలు, పాఠశాలల గదులను పరిశీలించి అవసరమైన మేరకు శిథిలావస్థకు చేరుకున్న భవనాలను గుర్తించి నూతన భవన నిర్మాణాల కోసం ప్రతిపాదనలు పంపాలన్నారు. ఆయా



శాఖల పరిధిలో ఐవిఆర్ఎస్ కాల్స్ విషయంలో మరింత పురోగతి తీసుకురావాలని హాస్టల్లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించ వద్దని సూచించారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలవుతుందా హెచ్ పి టి ఎస్ యాప్ ను ఆయా శాఖల అధికారులు రోజు మానిటర్ చేయాలని యాప్లో ఫోటోలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలంటారు. పెండింగ్ లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని అలాగే ఆయా పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గిరిజన తండా లలో అక్షరాస్యత కార్యక్రమాన్ని విస్తృతపర చాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారికి సూచించారు. అలాగే పదో తరగతి, ఇంటర్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం వివరాలతో పాటు విద్యార్థుల ప్రవేశాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని హాస్టల్లో పనిచేస్తున్న ఉద్యోగుల హాజరుకు సంబంధించి ఎఫ్ ఆర్ ఎస్ యాప్ లో నమోదు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పదవ తరగతి ఫలితాలపై అనాలసిస్ ఫలితాలు ఎందుకు తక్కువ వచ్చాయి కారణాలు తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పకుండా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఆయా హాస్టల్లో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయాలని ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో వసతి గృహాల్లోనే విద్యార్థులు ప్రవేశం పొందే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో విజయలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ డిడి, డి టి డబ్ల్యూ శ్రీనివాసరావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, బీఎండబ్ల్యూ రామ సుబ్బారెడ్డి, డ్వామా పిడి సలీం భాష, డి ఆర్ డి ఏ పి డి సమగ్ర శిక్ష ఏపీసి శైలజ, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ కుముదా, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన మైనర్ ఇరిగేషన్ ఎస్ ఈ విశ్వనాథ్ రెడ్డి బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం ఇన్చార్జి డి ఈ వో శ్రీనివాసరావు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు కృషి చేద్దాం

### -జూనియర్ సివిల్ జడ్జి నిఖిల్ రెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ లేని నవ సమాజ నిర్మాణానికి ఐక్యంగా కృషి చేద్దామని స్థానిక జూనియర్ సివిల్ జడ్జి నారంరెడ్డి నిఖిల్ రెడ్డి సూచించారు. డ్రగ్స్ కు బానిసలు కావడం వల్ల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు కుటుంబాలు వీధిన పడతాయన్నారు. బుధవారం సప్తగిరి కళాశాలలో మండల న్యాయసేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం సాగించాలన్నారు. డ్రగ్స్ బారినపడి ఆరోగ్యాన్ని దెబ్బ తీసుకోవడంతో పాటు పట్టుబడితే పోలీసు కేసుల్లో పేర్లు నమోదు అవుతాయన్నారు. అలా పేర్లు నమోదైన అభ్యర్థులకు ఏ ప్రభుత్వ ఉద్యోగానికి అర్హత ఉండదన్నారు. నేరం రుజువైతే అత్యంత కఠినతర శిక్షలు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు ఎన్నో వ్యయప్రయాలకోర్చి విద్యాభ్యాసం కోసం పంపుతుంటారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఉన్నత ఆశయాలతో విద్యాభ్యాసం సాగించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యాసంస్థల్లో తరచూ డ్రగ్స్ వాడకం వల్ల చోటుచేసుకుని దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని న్యాయమూర్తి సూచించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులతో డ్రగ్స్ లేని నవ సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని న్యాయమూర్తి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, న్యాయవాదులు నవేరా, రవిచంద్ర, లో క్ అదాలత్ సిబ్బంది రాజా, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పర్యటన నేపథ్యంలో సెంట్రల్ యూనివర్సిటీలో బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్




ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జులై 1 వ తేదీన ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం లోని జ్ఞాన సీమ ప్రాంగణంలో నిర్వహించనున్న విశ్వవిద్యాలయ తొలి స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ



నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలులో భాగంగా స్నాతకోత్సవ కార్యక్రమ వేదిక, హెలిప్యాడ్ లు, పార్కింగ్ స్థలాలు, రూటు బందోబస్తు, తదితర బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. జిల్లా ఎస్పీతో పాటు ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, అనంతపురం రూరల్ డీఎస్పీ టి.శ్రీనివాసులు, సెంట్రల్ యూనివర్శిటీ సెక్యూరిటీ లైజన్ ఆఫీసర్ రిటైర్డ్ డీఎస్పీ రామకృష్ణయ్య, సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్ , సుబ్బరాయుడు, వెంకటేష్ నాయక్, ఆర్ ఐ పవన్ కుమార్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పట్టణంలోని లక్ష్మీపురంలో వేసిన బాలాజీ దేవాలయంలో బుధవారం వెంకటేశ్వర కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది. తెల్లవారుజాము నుండి దేవాలయంలో ప్రత్యేక పూజాది కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి మూలవిరాట్ విగ్రహాలను వివిధ రకాల పుష్పాలు, అలంకరణ సామాగ్రితో ప్రత్యేకంగా అలంకరించారు. దీనికి తోడు ఉత్సవ విగ్రహాలను దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణ కళ్యాణోత్సవాన్ని జరిపించారు. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాద వినియోగం చేశారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కళ్యాణోత్సవాన్ని పురస్కరించుకుని దేవాదాయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాటు చేశారు.

## పాఠశాలల పరిశుభ్రతపై దృష్టి సారించాలి

### -మెనూ మేరకే భోజనం అందించాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి గంగప్ప సూచించారు. బుధవారం మండలంలోని నక్కలపల్లి, కిరికెర, ఏంజిలో పాఠశాల, ఆర్.సి.నగర్ తదితర పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఆయా పాఠశాలలో ప్రస్తుతం వివిధ తరగతుల్లో చేరిన విద్యార్థులు, పాఠశాలల్లో సదుపాయాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం తదిత రికార్డులను పరిశీలించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో కలిసి ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో నిర్దేశించిన మెనూ మేరకు విద్యార్థులకు శుచి, శుభ్రంగా మధ్యాహ్న భోజనాన్ని తయారుచేసి వడ్డించాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాజీ సీఎంను కలిసిన కొండూరు వేణుగోపాల్ రెడ్డి



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పులివెందుల క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షులు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని హిందూపురం సీనియర్ నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హిందూపురం నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ కార్యకలాపాలు, క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిణామాలపై మాజీ ముఖ్యమంత్రి ఆరా తీసినట్లు తెలిసింది. సమావేశంలో నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, కార్యకర్తల భాగస్వామ్యం, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. పార్టీ శ్రేణులు ప్రజలతో నిరంతరం మమేకమై క్షేత్రస్థాయిలో మరింత చురుకుగా పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. కొండూరు వేణుగోపాల్ రెడ్డి హిందూపురం నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, పార్టీ కార్యక్రమాలు, స్థానిక అంశాలను మాజీ ముఖ్యమంత్రికి వివరించినట్లు తెలిపారు. ప్రజలకు చేరువయ్యే కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు నాయకత్వం పలు సూచనలు చేసినట్లు వెల్లడించారు. ఈయన వెంట నియోజకవర్గం లోని పలువురు నాయకులు ఉన్నారు.

## నేటి నుంచి పాలీసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం

### -ఆన్లైన్ ధ్రువీకరణకు ప్రాధాన్యం -విద్యార్థుల సౌకర్యార్థం కళాశాలలో సహాయ కేంద్రం ఏర్పాటు

### -ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కృష్ణమూర్తి నాయుడు

ప్రజాభూమి, హిందూపురం టౌన్
ఏపీ పాలీసెట్--2026 ప్రవేశ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు గురువారం నుంచి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని హిందూపురం ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కృష్ణమూర్తి నాయుడు బుధవారం తెలిపారు. ఈ ఏడాది విద్యార్థుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆన్లైన్ ధ్రువీకరణ విధానానికి ప్రాధాన్యం కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు తమ ధ్రువీకరణ పత్రాలను అధికారిక వెబ్సైట్లో నమోదు చేసి ఆన్లైన్లోనే వెరిఫికేషన్ పూర్తి చేసుకునే అవకాశం ఉందన్నారు. ఒకవేళ సర్టిఫికెట్ల ధ్రువీకరణలో ఇబ్బందులు ఎదురైనా లేదా సాంకేతిక సమస్యలు తలెత్తినా హిందూపురంలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ నెల 25వ తేదీ నుంచి జూలై 5వ తేదీ వరకు కౌన్సెలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సహాయ కేంద్రం పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలో విద్యార్థులకు మార్గదర్శకత్వంతో పాటు వెబ్ ఆప్షన్ల నమోదుకు ఉచిత సహాయం అందిస్తామని చెప్పారు. కౌన్సెలింగ్ ప్రాసెసింగ్ ఫీజుగా ఓసీ, బీసీ అభ్యర్థులు రూ.700, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు



రూ.250 చెల్లించాల్సి ఉంటుందని వెల్లడించారు. సహాయ కేంద్రానికి వచ్చే అభ్యర్థులు పాలీసెట్ హాల్ టికెట్, ర్యాంక్ కార్డు, పదో తరగతి మార్కుల మెమో, 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్ (టీసీ) ఒరిజినల్స్తో పాటు రెండు సెట్ల జిరాక్స్ ప్రతులను తీసుకురావాలని సూచించారు. కౌన్సెలింగ్కు సంబంధించిన సందేహాలు ఉన్న విద్యార్థులు, తల్లిదండ్రులు కళాశాలలో ఏర్పాటు చేసిన సహాయ కేంద్రాన్ని సంప్రదించి నివృతి చేసుకోవాలని, గడువులోపు అన్ని ప్రక్రియలను పూర్తి చేసుకుని తమకు నచ్చిన కోర్సులు, కళాశాలలను ఎంపిక చేసుకోవాలని ఇన్చార్జి ప్రిన్సిపల్ కృష్ణమూర్తి నాయుడు సూచించారు.

## కేసుల పరిష్కారంలో చొరవ చూపాలి

### -అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు



ప్రజాభూమి, హిందూపురం టౌన్
కేసుల పరిష్కారంలో పోలీసులు ప్రత్యేక చొరవ చూపాలని అదనపు జిల్లా జడ్జి వెంకటేశ్వరరావు సూచించారు. బుధవారం అదనపు జిల్లా కోర్టు ఆవరణలో జాతీయ మెగా లోక్ అదాలత్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ, ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు జూలై 11వ తేదీన జాతీయ మెగా లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో వీలైనంత ఎక్కువగా కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. రాజీకాదగిన కేసులను గుర్తించి కక్షిదారులకు తగిన విధంగా అవగాహన కల్పించాలన్నారు. లోక్ అదాలత్ లో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలను కక్షిదారులకు వివరించాలన్నారు. న్యాయశాఖ పరంగా రాజీ అయ్యే కేసులకు అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. అనంతరం స్టేషన్ల వారీగా ప్రస్తుతం ఉన్న కేసులు, రాజీ కాదగిన కేసులు తదితర వివరాలను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. జూలై 1వ తేదీ నుండి ఫ్రీ సిట్టింగ్ నిర్వహించడం జరుగుతుందని, పోలీసులు అప్పటినుండే కేసుల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో వన్ టౌన్, టూ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం లతోపాటు వివిధ స్టేషన్ల ఎస్సై, ఏఎస్సైలు పాల్గొన్నారు.

## వేలావడి పోలింగ్ బూత్‌లలో ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్ష

### - ఓటర్ల సమస్యల పరిష్కారానికి -మాజీ మంత్రి ఆర్.కె. రోజా దిశానిర్దేశం



ప్రజాభూమి ప్రతినిధి నగరి
నగరి రూరల్ మండలం వేలావడి గ్రామ పరిధిలోని 153, 154 పోలింగ్ బూత్‌ల లో ఎస్ ఐ ఆర్ ప్రక్రియకు సంబంధించిన సమస్యలు, స్థానిక పరిస్థితులు మరియు ఓటర్ల సందేహాలపై మాజీ మంత్రి, నగరి నియోజకవర్గ సమన్వయకర్త శ్రీమతి ఆర్.కె. రోజా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ పార్టీలు, మండల అబ్జర్వర్, టీం కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. బూత్‌ల వారీగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ ప్రగతి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, ఓటర్లకు ఎదురవుతున్న ఇబ్బందులు, అవసరమైన పత్రాల వివరాలపై రోజా బి ఎల్ ఎ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి ఓటర్లతో నేరుగా మాట్లాడి వారి సందేహాలు, సమస్యలను తెలుసుకున్నారు. దరఖాస్తులను ఏ విధంగా నింపాలి, అవసరమైన వివరాలు, పత్రాలు ఏమిటి, దరఖాస్తుల్లో ఏవైనా తప్పులు ఉంటే వాటిని ఎలా సరిచేయాలి అనే అంశాలపై ఓటర్లకు, బి ఎల్ ఎలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. మన పార్టీకి సంబంధించిన ఓటర్లను గుర్తించి, ప్రతి ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మాజీ మంత్రి ఆర్.కె. రోజా స్పష్టం చేశారు. బూత్‌ల పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు సమాచారం అందిస్తూ, ఎవరూ ఈ ప్రక్రియకు దూరం కాకుండా చూడాలని బి ఎల్ ఎ లకు సూచించారు. అలాగే ఓటర్ల నుంచి వచ్చే ప్రతి సమస్యను నమోదు చేసి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అబ్జర్వర్, టీం కమిటీ సభ్యులు, బి ఎల్ ఎ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన తెలుగు యువత



ప్రజాభూమి, హిందూపురం టౌన్
పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలును తెలుగు యువత నాయకులు పరిశీలించారు . ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అన్నం సరిగా ఉడికిందా, కూరగాయలు బాగా వండారా, గుడ్డు నాణ్యంగా ఉందా, భోజనం రుచిగా ఉందా అని విద్యార్థులను అడిగి తెలుసుకుని వారి అభిప్రాయాలను సేకరించారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పరిశీలిస్తూ, భోజన పథకం అమలు తీరుపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పట్టణ అధ్యక్షులు తలుపుల భార్గవ్, ప్రధానోపాధ్యాయులు చంద్రమౌలేశ్వర్, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పూజారి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా విసిబుల్ పోలీసింగ్ నిర్వహించిన తిరుపతి జిల్లా పోలీసులు

**రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలపై విస్తృత అవగాహన కల్పించిన పోలీసులు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రజల సహకారం కోరిన పోలీసు అధికారులు.**



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి
తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు,ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు విసిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలను నిర్వహించి ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని వివరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. మత సామరస్యం, సామాజిక ఐక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించడం, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గుర్తు తెలియని ఫోన్ కాల్స్, లింకులు, నకిలీ పెట్టుబడి ఆఫర్లు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు అడిగే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణతో పాటు సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఇలాంటి విసిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు.

## అనుమతులు, యు-డైస్ కోడ్ లేని 'ఆక్స్‌ఫర్డ్ గ్లోబల్ స్కూల్'ను వెంటనే సీజ్ చేయాలి

### పలు స్టూడెంట్ సంఘాల నాయకుల డిమాండ్

### ఆర్డీఓకు వినతిపత్రం సమర్పణ



ప్రజాభూమి, ముదిగుబ్బ
శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండల కేంద్రంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు, గుర్తింపులు లేకుండా, యు-డైస్ కోడ్ కూడా పొందకుండా అక్రమంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్న 'ఆక్స్‌ఫర్డ్ గ్లోబల్ స్కూల్'ను తక్షణమే సీజ్ చేసి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ధర్మవరం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో డివిజనల్ పరిపాలన అధికారిని ఖతిజున్ కుబ్రా ను కలిసి ఎస్ఎఫ్ఐ, ఆర్ఎస్ఎఫ్, ఏఐఎస్ యూ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున, ఆర్ఎస్ఎఫ్ నాయకుడు సాకే హరికుమార్, ఏఐఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కనుమ దామోదర్ మాట్లాడుతూ... పాఠశాల యాజమాన్యం విద్యాశాఖ నిబంధనలు, విద్యాహక్కు చట్టం పూర్తిగా ఉల్లంఘిస్తూ వ్యవహరిస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాసంస్థను నిర్వహించడానికి అవసరమైన ప్రభుత్వ గుర్తింపు, యు-డైస్ కోడ్, ఇతర అనుమతులు లేకపోయినా అడ్మిషన్లు చేపట్టి తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాల యాజమాన్యం ఆకర్షణీయమైన ప్రకటనలు, అధునాతన విద్యా సదుపాయాల పేరుతో ప్రచారం చేస్తూ అమాయక తల్లిదండ్రులను నమ్మిస్తున్నదని పేర్కొన్నారు. ఇటీవల జిల్లాలో అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నిర్వహిస్తున్న వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పలుమార్లు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ముదిగుబ్బలోని ఈ పాఠశాల విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అక్రమంగా నడుస్తున్న ఈ పాఠశాలను వెంటనే సీజ్ చేయడంతో పాటు యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇప్పటికే అడ్మిషన్లు పొందిన విద్యార్థుల భవిష్యత్తుకు ఎటువంటి నష్టం కలగకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువు పేరుతో వ్యాపారం చేస్తున్న పోరుమామిళ్ల ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థ లపై చర్యలు తీసుకోవాలి -ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాల, సుమంత్,వీరపోగు రవి

ప్రజాభూమి పోరుమామిళ్ల :




విద్యతో వ్యాపారం చేస్తున్న పోరుమామిళ్ల ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలని బుధవారం పోరుమామిళ్ల స్థానిక ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల పట్టణంలో ఉన్న ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థలు పూర్తిగా చదువు తో వ్యాపారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేల, లక్షల రూపాయలు దోపిడీ చేయడం జరుగుతుంది. అలాగే వారి విద్యా సంస్థ లకి ఎలాంటి గుర్తింపు లేకున్నా అన్ని ఉన్నాయని మోసం పూరిత మైన మాటలతో విద్యార్థుల ని మోసం చేస్తున్నారని వారన్నారు. అధిక ఫీజులు రాబడుతూ. పాఠ్య పుస్తకాలు, షూష్, ఇతల అన్ని కూడా వారి పాఠశాల లోనే కొనాలని హుక్కుమ్ జారీ చెయ్యడం జరుగుతుంది. దీని వల పాఠ్యపుస్తకాలు మరియు ఇతర సామాగ్రి కొనలేక విద్యార్థుల తల్లిదండ్రులు అల్లాడిపోవడం జరుగుతుంది. ఇవన్నీ తెలిసిన కూడా విద్యాశాఖ అధికారులు నిద్ర మత్తులో ఉండడం. అలాగే వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం జరుగుతుంది. ఇవన్నీ చూస్తుంటే విద్యాశాఖ అధికారులు విద్యాసంస్థలకు కుమ్మక్కొస్తున్నారని స్పష్టంగా అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు గుర్తింపు లేని విద్యాసంస్థలను సీజ్ చేసి మరియు అధికంగా ఫీజులు వసూలు చేసే విద్యా సంస్థల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల సహాయ కార్యదర్శి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన భవన నిర్మాణ పనుల సహకారం కోసం మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు విజ్ఞప్తి





ప్రజాభూమి,పులివెందుల

సామాజిక సేవా కార్యక్రమాలకు అంకితభావంతో సేవలందిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణ పనులకు సహకారం అందించాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ .జగన్ మోహన్ రెడ్డి ను సేవాసమితి అధ్యక్షులు మొమ్మెల రాజు, ప్రతినిధులు గురు ప్రతాప్ రెడ్డి, చాంద్ బాషా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సేవాసమితి నూతన భవన గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణ పనులు దాదా పు పూర్తయ్యాయని, మిగిలిన రెండు అంతస్తుల నిర్మాణానికి ఆర్థిక సహాయం అవసరమని తెలిపారు. గత అనేక సంవత్సరాలుగా సేవాసమితి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచిత కోచింగ్‌లు, యువతకు మరియు మహిళలకు ఉపాధి శిక్షణ, రక్తదాన శిబిరాలు, నేత్రదాన అవగాహన కార్యక్ర మాలు, కోవిడ్ వంటి విపత్తుల సమయంలో సహాయక చర్యలు, పేదలకు నిత్యావసర వస్తువు ల పంపిణీ, వైద్య సహాయం తదితర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సేవలను మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు అందించాలనే లక్ష్యంతో నూతన భవన నిర్మాణాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. భవన నిర్మాణ పనులు పూర్తి కావడానికి గణనీయమైన నిధులు అవసర మవుతున్నందున ప్రజాప్రతినిధులు, దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ మేరకు భవన నిర్మాణ ప్రణాళికతో పాటు సేవాసమితి నిర్వహిస్తున్న కార్యక్రమాల వివరాలను మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి మరియు వై యస్ అవినాష్ రెడ్డి ల దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రాన్ని సమర్పించినట్లు తెలిపారు. నూతన భవనం పూర్తయితే విద్యార్థులు, మహిళలు, యువతకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు అనాథలు, నిరుపేదలు, రోగులు మరియు అత్యవసర పరిస్థితుల్లో సహాయం అవసరమైన వారికి మరింత సమర్థవంతంగా సేవలు అందించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ భవనం సామాజిక సేవా కార్యక్రమాలకు కేంద్రంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి ఉచిత విద్య ఉపా ధ్యాయ సభ్యులు గురుప్రతాప్ రెడ్డి, సేవాసమితి సభ్యులు చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పసుపులేటి వెంకటమ్మ (సంటమ్మ) సేవా సంస్థ నిర్వాహకులు గడ్డం వెంకటరమణ సహకారంతో పోరుమామిళ్ల మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నోటు పుస్తకాల పంపిణీ జరిగింది. మండలంలోని రాజాసాహెబ్ పేట, ఏఏ పాలెం, రంగసముద్రం ఎస్ టి సి, యరసాల హరిజనవాడ, పెద్ద యరసాల, బాలిరెడ్డిపల్లె, బొప్పాపురం,పోరుమామిళ్ల మెయిన్, సూరిసిద్దు పల్లె, తోకల పల్లె,నరసింగపల్లె, రంగసముద్రం హరిజనవాడ, నాగలకుంట్ల, రామేశ్వరం, అక్కలరెడ్డిపల్లె, కమ్మవారిపల్లె, రేపల్లె,గానుగపెంట, కవలకుంట్ల, కవలకుంట్ల హరిజనవాడ, ఇందిరా నగర్ మొదలగు గ్రామాలలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు దాదాపు 4000 నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం సంస్థ కార్యనిర్వాహకుడు ఉపాధ్యాయులు గుండెబోయిన శ్రీనివాసులు చేతుల మీదుగా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎ.కొండిశెట్టి ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, అబ్దుల్ సత్తార్,మాధవి, పీర్ బాషా, రమణ, నాయబ్ రసూల్, రాంభూపాల్ రెడ్డి, గురయ్య, బాల చెన్నయ్య, విజయ భాస్కర్ రెడ్డి, ప్రవీణ్ తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొని పుస్తకాల దాత సేవలను కొనియాడుతూ ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలియజేసారు.

## శ్రీ వృషభాచలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు

### ట్రస్ట్ బోర్డు సమావేశంలో పలు తీర్మానాలు- చైర్మన్ పీవీ. రమణ



ప్రజాభూమి, వేంపల్లె

శ్రీ వృషభాచలేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సమావేశం చైర్మన్ పీవీ. రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి చేపట్టాల్సిన వివిధ పనుల పై చర్చించి ప్రణాళికలు రూపొందించాలని తీర్మానించారు. దేవాదాయ శాఖ ఆర్‌జేసీ తిరుపతి వారి సూచనల మేరకు స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఎద్దుల కొండపై శ్రీ వృషభాచలేశ్వర స్వామి సన్నిధిలో ఉంచేందుకు నిర్ణయించారు. వేంపల్లి పట్టణంలోని బూడిదగుంట వద్ద దేవస్థానానికి సంబంధించిన స్థలంలో అక్రమ నిర్మాణాలు ఏర్పాటు చేసుకున్న వారికి నోటీసులు జారీ చేసి స్థలాన్ని ఖాళీ చేయించేలా చర్యలు తీసుకోవాలని తీర్మానం చేశారు. దేవస్థానంలో నిర్వహించాల్సిన ప్రత్యేక సేవలపై కూడా సమావేశంలో నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సుభాష్, ముఖ్య అర్చకులు హరి ప్రవీణ్, అద్దంకి రామయ్య, వరాలు, జ్యోతి, మారుతి ప్రసన్న, వెంకటసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఒక వరం

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన మారెడ్డి లతారెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఒక వరం అని మారెడ్డి లతా రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తెలుగుదేశం కార్యాలయంలో వివిధ కారణాల రీత్యా అనారోగ్య పరిస్థితుల్లో వైద్యంకోసం ఆసుపత్రులలో డబ్బులుఖర్చు చేసిన 38 మంది బాధితుల కు మంజూరు అయిన 38 మంది బాధితులకు రూ. 23,0000 రూపాయల చెక్కులను బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతా రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టకాలంలో కుటుంబానికి పెద్దకొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటున్నారని అమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేత్రత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తుందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారాచికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తుందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్య కు సీఎం నారా చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారని, రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

### - జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి మండల కేంద్రంలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మండల జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన ప్రొద్దుటూరు పోస్టల్ సూపరింటెండెంట్ లక్ష్మన్నను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆధార్ నమోదు, మార్పులు, చిరునామా సవరణలు తదితర సేవల కోసం మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆధార్ సేవల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో ప్రజలకు సమయం, ధనం వృథా అవుతోందన్నారు. మండల కేంద్రంలో పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో ఆధార్ సేవా కేంద్రం ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వివరించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని పోస్టల్ శాఖ అధికారులను కోరారు. వినతిపై సానుకూలంగా స్పందించిన పోస్టల్ సూపరింటెండెంట్ లక్ష్మన్న తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తులూరు మాజీ సర్పంచ్ ఆర్.ఎల్.వి. ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

## బీసీ విద్యార్థుల విద్యాభివృద్ధికి మరో ముందడుగు

### - 10 కొత్త గురుకులాల ఏర్పాటు హర్షణీయం

### - అఖిల భారత రజక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండూరు చైతన్య కుమార్



ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్రంలో బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కొత్తగా 10 బీసీ గురుకుల విద్యాలయాలను ఏర్పాటు చేయడం హర్షణీయమని అఖిల భారత రజక సంఘం కడప జిల్లా అధ్యక్షుడు, టీడీపీ యువ నాయకుడు కొండూరు చైతన్య కుమార్ పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న ఈ 10 గురుకులాల ద్వారా మొత్తం 4,800 మంది విద్యార్థులకు విద్యా అవకాశాలు లభించనున్నాయని ఆయన తెలిపారు. ఒక్కో గురుకులంలో 37 బోధన, బోధనేతర పోస్టులను భర్తీ చేయడంతో పాటు ఇంటర్మీడియట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. బాలికలకు 5, బాలురకు 5 గురుకులాలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యా రంగంలో సమాన అవకాశాలు కల్పించాలనే కూటమి ప్రభుత్వ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం బీసీ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తూ విద్యా సాధికారత దిశగా కీలక ముందడుగుగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు కొండూరు చైతన్య కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ లోప్రయాణికుల ఇబ్బందులను తీర్చడంలో ఆర్టీసీ అధికారులు విఫలం సిపిఐ ఆగ్రహం

### మహిళా ప్రయాణికుల కోసం ఆర్టీసీ బస్టాండ్ లో రాత్రి సమయంలో పబ్లిక్ టాయిలెట్స్ అందుబాటులో ఉంచాలి సిపిఐ డిమాండ్



ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఆర్టీసీ అధికారులు ఆదాయంపై ఉన్న మోజు ప్రయాణికులకు సౌకర్యం కల్పించడంలో విఫలమయ్యారని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్, మండల కార్యదర్శి రవికుమార్ వారి బృందంతో ఆర్టీసీ డిఎం కన్యాకుమారికి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ప్రతినిత్యం అమరావతి రాజధాని అయినప్పటినుండి పోరుమామిళ్ల ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికుల రద్దీ, ఆర్టీసీ బస్సుల రద్దీ విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ, పబ్లిక్ టాయిలెట్స్ రాత్రి 9 దాటితే మహిళలు ఇబ్బందులు కూర్చోడానికి కుర్చీలు తక్కువగా ఉండడం, ప్రయాణికులకు బస్సు రాని సమయంలో వేచి ఉండడానికి టివి లేకపోవడం అలాగే బస్టాండ్ ఆవరణ చెత్త చెదారం తో నిండిపోయి చిన్నపాటి వర్షం వచ్చినా దుర్వాసనతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ ఏర్పడినప్పటినుండి పబ్లిక్ టాయిలెట్స్ లో రెండు ఏర్పాటు చేశారు ఆ టాయిలెట్లు పరిశుభ్రంగా లేకపోవడం,ముఖ్యంగా పురుషులకు యూరిన్ ఏర్పాటుకోసం, పెరిగిన ప్రయాణికుల రద్దీ కోసం,అదనంగా పబ్లిక్ టాయిలెట్లు బాత్రూంలు ఏర్పాటు చేసి, ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని, రాత్రి సమయంలో సూపర్ లగ్జరీ బస్సులో మహిళల కోసం,ఒంటిగంట సమయం వరకు సూపర్ లగ్జరీ బస్సులో మహిళా కోసం,పబ్లిక్ టాయిలెట్స్ రాత్రి సమయంలో త్వరగా మూసేయకుండా రాత్రి ఒంటిగంట వరకు కొనసాగించాలని ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని,అలాగే చిన్నపాటి వర్షం వచ్చిన ఆర్టీసీ బస్టాండ్ లో డ్రైనేజీ నీళ్లు ఆర్టీసీ బస్టాండ్ లోకి రావడం వలన విపరీతమైన దుర్వాసన వస్తున్నది.. రాత్రి సమయంలో బద్వేల్ నుండి 7 గంటల తర్వాత 9 గంటల వరకు ఎలాంటి పల్లె వెలుగు బస్సు లేక ప్రయాణికులు పడుతున్నారు వెంటనే ఆర్టీసీ డిఎం కన్యాకుమారి మేడం సమస్యలు ప్రయాణికుల సమస్యలు పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరుమామిళ్ల మండల సమితిగా తెలియజేస్తున్నాము లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహకార దర్శి కోదూరు కేశవ మండల నాయకులు సఫా ఫిర్రయ్య ప్రసాదు చంద్ర నరసింహులు సుబ్బ శ్రీను నరసింహులు, ఆర్టీసీ సిబ్బంది జమాల్ నాగరాజు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఓటర్ల వెరిఫికేషన్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### - పద్మశాలి యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్ పిలుపు



ప్రజాభూమి, సిద్ధవటం: ఓటర్ల వెరిఫికేషన్ (పరిశీలన) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ఓటు వివరాలను పరిశీలించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్ కోరారు. బుధవారం మాధవరం-1 గ్రామంలో ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబ సభ్యుల ఓటు వివరాలను పరిశీలించి, తప్పులు ఉంటే సరిచేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్లు లేకపోయినా, వివరాల్లో మార్పులు అవసరమైనా వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. జూలై 14 వరకు కొనసాగనున్న ఈ ప్రక్రియలో ప్రజలు సహకరించాలని కోరారు. దొంగ ఓట్లు, ఒకే వ్యక్తికి పలు ప్రాంతాల్లో ఓట్లు నమోదు కాకుండా అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. మరణించిన వారి పేర్లు, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా తరలివెళ్లిన వారి వివరాలను ఆధారాలతో పరిశీలించి ఓటర్ల జాబితాను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని అవ్వారు రవిశంకర్ పిలుపునిచ్చారు.

## ఉపాధి పనులకు కూలీలు తప్పనిసరిగా హాజరు కావాలి: ఏపీవో నరసింహులు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాచుపల్లి గ్రామంలో జరుగుతున్న నీటి నిలువ గుంతల పనులను ఏపీవో నరసింహులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి కూలీల హాజరు నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపడుతున్న నీటి నిలువ గుంతల వల్ల వర్షపు నీరు నిల్వ ఉండి భూగర్భ జలాలు పెరుగుతాయని, రైతుల బోర్లకు నీటి లభ్యత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి జాబ్ కార్డు కలిగిన కూలీ తప్పనిసరిగా ఉపాధి పనులకు హాజరు కావాలని సూచించారు. ప్రస్తుతం 56 మంది కూలీలు పనులు చేస్తున్నారని, పనులు చేసిన కూలీలకు నగదు చెల్లింపులు జరిగాయని పేర్కొన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ సూచించిన ప్రదేశాల్లో కొలతల ప్రకారం పనులు చేస్తే కూలీల ఖాతాల్లో తగిన వేతనం జమ అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ శశికళ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## చేతి పంపు బోరు పనిచేయక ఇబ్బందులు..

### - మరమ్మతులు చేయాలని గ్రామస్తుల విజ్ఞప్తి



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మూలపల్లి గ్రామం రాముని గుడి వద్ద ఉన్న చేతి పంపు బోరు గత పది రోజులుగా పనిచేయకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. బుధవారం గ్రామస్తులు మాట్లాడుతూ చేతి పంపు మరమ్మతులు చేపట్టి తాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గురు ప్రసాద్‌ను వివరణ కోరగా మూలపల్లి గ్రామంలోని చేతి పంపు బోరు మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మురుగు నీటితో ఎస్సీ కాలనీవాసుల అవస్థలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని సంటి గారి పల్లి ఎస్సీ కాలనీ సమీపంలో గత కొద్ది రోజులుగా మురుగు నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోందని, దోమల బెడద తీవ్రంగా పెరిగిందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ మురుగు నీరు నిల్వ ఉండటం వల్ల రాత్రి వేళల్లో నిద్ర లేకుండా పోతుందని, దోమల వ్యాప్తితో విష జ్వరాలు, అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు తొలగింపు చర్యలు చేపట్టలేదని పేర్కొన్నారు. మురుగు నీరు సక్రమంగా వెళ్లేందుకు అవసరమైన పనులు చేపట్టి, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ విషయంపై ఇన్‌చార్జి పంచాయతీ సెక్రటరీ రజియాను వివరణ కోరగా, సంటి గారి పల్లి ఎస్సీ కాలనీ వద్ద నిల్వ ఉన్న మురుగు నీటిని రెండు రోజుల్లో తొలగించి, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మధ్యాహ్న భోజనం నాణ్యత లోపిస్తే చర్యలు: ఎంఈఓ అరుణ



ప్రజాభూమి, సిద్ధవటం: పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతలో లోపాలు ఉంటే సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని మండల విద్యాశాఖ అధికారి అరుణ హెచ్చరించారు. బుధవారం సిద్ధవటం మండల కేంద్రంలోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల ప్రకారమే ఫీజులు వసూలు చేయాలని సూచించారు. అధిక ఫీజులు వసూలు చేస్తే విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను క్రమం తప్పకుండా పరిశీలిస్తున్నామని, విద్యార్థులు పాఠశాలలో క్రమశిక్షణతో మెలగాలని ఎంఈఓ అరుణ సూచించారు.

## శ్రీ నందీశ్వర ఆలయంలో ఎమ్మెల్యే వేరుపాక్షి ప్రత్యేక పూజలు - ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం



ప్రజాభూమి, వేంపల్లె

మండలంలోని నందిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ నందీశ్వర స్వామి ఆలయంలో వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే వేరుపాక్షి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ మారం శ్రీకాంత్ రెడ్డి ఎమ్మెల్యే వేరుపాక్షికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేరుపాక్షి ఆలయ ప్రాంగణాన్ని సందర్శించి, నిర్మాణ పనులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ మాజీ డైరెక్టర్ లింగారెడ్డి వీరప్రతాప్ రెడ్డి, వీరపునాయునిపల్లె ఎంపీపీ రఘునాథరెడ్డి, దేవనకొండ జడ్పీటీసీ కిట్టు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

గురువారం 25 జూన్ 2026


## తిరుమల శ్రీవారి సుప్రభాత దర్శనంలో కేంద్ర, రాష్ట్ర మంత్రులతో కలిసి పాల్గొన్న తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి తిరుమల

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి సుప్రభాత సేవ మరియు దర్శనంలో కేంద్ర మంత్రి తోఖాన్ సాహు , ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ, టీడీపీ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ దామలచర్ల సత్య గారు, తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు శ్రీవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ వేద పండితులు వేదాశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలను సమర్పించి సత్కరించారు. శ్రీవారి అనుగ్రహం రాష్ట్ర ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని వారు ప్రార్థించారు

## పుల్లారెడ్డి కండ్రిగలో ఎంఆర్పీఎస్ గో టు విలేజ్ సమావేశం



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో గో టు విలేజ్ కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి ఈర్ల రాజా మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జి వర్ల దేవదాసు మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో విద్యార్థులు డ్రాప్‌అవుట్ కాకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించాలని సూచించారు. అలాగే ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం నాటికి నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించేలా కమిటీలు చర్యలు తీసుకోవాలని, మిగిలిన కమిటీల నిర్మాణాన్ని పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి మండల ఇంచార్జిగా యువరాజ్ మాదిగను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అజయ్ మాదిగ, వెంకటయ్య మాదిగతో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## కమ్మవారిపాలెంలో అధ్వానంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ.. కన్నెత్తి చూడని అధికారులు, రాజకీయ నాయకులు

**పెరుగలంపాటి కండ్రిగ పంచాయతీ లో పారిశుధ్యం పడకేసింది.. ఓట్లప్పుడు వచ్చి.. ఇప్పుడు మొహం చాటేస్తున్నారంటూ గ్రామస్తులు ఆవేదన.. మురికికుపాలుగా మారిన కాలువలతో గ్రామస్తులు నరకయాతన.. మా గ్రామం వైపు చూసే నాథుడే లేదంటూ మండిపాటు**



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

నాయుడుపేట మండలం పెరుగులంపాటికండ్రిగ పంచాయతీ కమ్మవారిపాలెం గ్రామంలో పారిశుధ్య వ్యవస్థ పూర్తిగా పడకేసింది. అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యంతో మురుగు కాలువలు మురికికూపాలుగా మారాయి. కాలువల్లో ప్లాస్టిక్, చెత్త పేరుకుపోయి మురుగునీరు నిలిచిపోతోంది. కొన్ని చోట్ల పిచ్చిగడ్డి మొలిచి పూడికలు ఏర్పడ్డాయి. దీంతో దుర్వాసన, దోమల బెడద పెరిగి గ్రామస్తులు నరకయాతన పడుతున్నారు.

'ఓట్లప్పుడు వస్తారు, ఇప్పుడు పట్టించుకోరు': గ్రామస్తుడు పల్లం రఘు మాట్లాడుతూ, "మురుగు నిల్వతో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వ్యాధులు పెరుగుతున్నాయి. ఎన్నికలప్పుడు ఓట్ల కోసం వచ్చే నేతలు, జీతాలు తీసుకునే అధికారులు ఇప్పుడు కన్నెత్తి చూడడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం నేపథ్యంలో తక్షణమే స్పందించి ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించి, పూడికలు తొలగించి బ్లీచింగ్ చల్లించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

సెక్రటరీ స్పందన: ఈ అంశంపై పంచాయతీ సెక్రటరీ చిట్టేటి గోవింద్ స్పందిస్తూ, ముత్యాలపాడు నుంచి ప్రత్యేకంగా కార్మికులను పిలిపించి ఒకటి రెండు రోజుల్లో డ్రైనేజీలను పూర్తిగా శుభ్రం చేస్తామన్నారు. వెలగని వీధిలైట్లు పునరుద్ధరిస్తామని, చెత్త సేకరణకు ట్రై సైకిల్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## అనీల్ కుమార్ రెడ్డి కర్మ క్రియలకు చెవిరెడ్డి లక్ష్మి హాజరు



ప్రజా భూమి ప్రతినిధి రామచంద్రపురం

రామచంద్రాపురం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత మనోహర్ రెడ్డి సోదరుడు అనిల్ కుమార్ రెడ్డి ఇటీవల మృతి చెందారు. అనంతరం ఆ ఇంటి దగ్గర నిర్వహించిన దశ దిన కర్మక్రియలకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెబుతూ, ఈ కష్ట కాలంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యులు పాల్గొని అనిల్ కుమార్ రెడ్డికి నివాళులర్పించారు.



# తిరుచానూరులో నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభం

- రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ విభజనతో తిరుపతి ప్రజలకు మెరుగైన సేవలు
- భూ రీ-సర్వే 2.0 ద్వారా పారదర్శక భూ పరిపాలనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మార్కెట్ యార్డ్ నుండి తాజ్ సర్కిల్ వరకు నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం
- తాజ్ సర్కిల్ నుండి శ్రీనివాసపురం వాటర్ ట్యాంక్ వరకు శాశ్వత పైప్‌లైన్ నిర్మాణ పనులకు భూమిపూజ
- :జిల్లా ఇంచార్జ్ మంత్రి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్





ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,

తిరుపతి ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా కోరుతున్న రిజిస్ట్రేషన్ సేవల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రేణిగుంట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని విభజించి తిరుచానూరులో నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు మరింత సులభంగా, వేగవంతంగా సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. బుధవారం తిరుచానూరులో ఏర్పాటు చేసిన నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మంత్రి శ్రీ అనగాని సత్యప్రసాద్, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ కమిషనర్ మరియు ఇన్‌స్పెక్టర్ జనరల్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దుగ్గుమల్ల ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" విధానానికి అనుగుణంగా ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో పెరుగుతున్న ఆర్థిక కార్యకలాపాలు, రిజిస్ట్రేషన్ లావాదేవీలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ప్రాంతాల్లో కొత్త కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. తిరుచానూరు ప్రాంతంలో ఉన్న పాత సచివాలయ భవనాన్ని ఆధునీకరించి తాత్కాలికంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంగా మార్చినట్లు తెలిపారు. భవిష్యత్తులో శాశ్వత భవనాన్ని నిర్మించి అత్యాధునిక సాంకేతిక సదుపాయాలతో ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేలా చర్యలు చేపడతామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు కూడా రానున్న రెండు నుంచి మూడు సంవత్సరాల్లో శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే 2.0 కార్యక్రమంపై మంత్రి ప్రత్యేకంగా స్పందిస్తూ, గతంలో సర్వే ప్రక్రియలో పారదర్శకత లోపించిందని, ప్రస్తుతం ప్రతి పట్టాదారుకు పూర్తి సమాచారం అందిస్తూ అత్యంత పారదర్శకంగా రీ-సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. వాట్సాప్ గ్రూపులు, స్థానిక రెవెన్యూ సిబ్బంది పర్యవేక్షణ, ఈ-కేవైసీ ధృవీకరణ వంటి విధానాల ద్వారా భూ యజమానుల సమ్మతి, ధృవీకరణ అనంతరమే సర్వే పూర్తయినట్లు నిర్ధారిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన సుమారు 7.5 లక్షల ఫిర్యాదులు, దరఖాస్తులను దశల వారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భూమి వివాదాలు, 22-ఏ భూములకు సంబంధించిన అంశాలు, కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంలో చట్టపరమైన విధానాలను అనుసరిస్తూ ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. తాజ్ సర్కిల్ నుండి శ్రీనివాసపురం వాటర్ ట్యాంక్ వరకు ఏర్పాటు చేయనున్న శాశ్వత పైప్‌లైన్ నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ పైప్‌లైన్ పూర్తయిన అనంతరం స్థానిక ప్రజలకు తాగునీటి సరఫరా మరింత మెరుగుపడి, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నీటి పంపిణీ వ్యవస్థ బలోపేతం కానుందని తెలిపారు. అనంతరం శ్రీనివాసపురం గ్రామ పంచాయతీ పరిధిలో మార్కెట్ యార్డ్ నుండి తాజ్ సర్కిల్ వరకు నిర్మించిన సీసీ రోడ్డు మరియు మురుగు కాలువలను మంత్రి ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ పనులు ప్రాంతీయ మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడటంతో పాటు ప్రజలకు మెరుగైన రవాణా, పారిశుధ్య సౌకర్యాలను అందించనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి ఆర్డీఓ శ్రీ రామ్మోహన్, జిల్లా రిజిస్ట్రార్ శ్రీ రామ్‌కుమార్, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నరసింహ యాదవ్, క్లీన్ అండ్ గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్‌పర్సన్ శ్రీమతి సుగుణమ్మ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ రుద్రకోటి సదాశివం, ప్రజాప్రతినిధులు, అధికారులు, రిజిస్ట్రేషన్ శాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పద్మసరోవరంలో దివ్యంగా శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవాలు

- జూన్ 25 నుండి 29 వరకు ఐదు రోజుల మహోత్సవ వైభవం
- భక్తులను కరుణించనున్న శ్రీ పద్మావతి అమ్మవారు
- భక్తి, సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలతో తిరుచానూరు ఆధ్యాత్మిక శోభ

ప్రజాభూమి ప్రతినిధి

తిరుపతి రూరల్ తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వార్షిక తెప్పోత్సవాలు జూన్ 25 నుండి 29వ తేదీ వరకు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రతిరోజూ సాయంత్రం 6.30 గంటల నుండి రాత్రి 7.30 గంటల వరకు పద్మసరోవరంలో సుందరంగా అలంకరించిన తెప్పలపై విహరిస్తూ శ్రీ పద్మావతి అమ్మవారు భక్తులకు దివ్య దర్శనమివ్వనున్నారు. జ్యేష్ఠ శుద్ధ ఏకాదశి నుండి పౌర్ణమి వరకు జరిగే ఈ పవిత్ర తెప్పోత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటే భక్తుల కష్టాలు తొలగి, దైవానుగ్రహంతో సుఖశాంతులు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి.

భక్తులను కాపాడే పద్మావతి అమ్మవారు

పద్మసరోవరంలోని బంగారు పద్మం నుండి అవతరించిన శ్రీ పద్మావతి అమ్మవారు జగజ్జననిగా భక్తులను అన్ని కష్టాల నుండి కాపాడి, సుఖశాంతులు ప్రసాదిస్తారనే ఆధ్యాత్మిక సందేశాన్ని తెప్పోత్సవాలు తెలియజేస్తాయి. పద్మసరోవరంలో అమ్మవారి తెప్ప విహారం దర్శించుకోవడం భక్తులకు అపూర్వమైన దివ్యానుభూతిని కలిగిస్తుంది.

ఉత్సవాల విశేషాలు

జూన్ 25: రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామివారి తెప్పోత్సవం -- 3 ప్రదక్షిణలు

జూన్ 26: శ్రీ సుందరరాజస్వామివారి తెప్పోత్సవం -- 3 ప్రదక్షిణలు

జూన్ 27 నుండి 29 వరకు: శ్రీ పద్మావతి అమ్మవారి తెప్పోత్సవం


జూన్ 27 -- 3 ప్రదక్షిణలు

జూన్ 28 -- 5 ప్రదక్షిణలు

జూన్ 29 -- 7 ప్రదక్షిణలు

తిరుమంజనం

ఉత్సవాల చివరి మూడు రోజులైన జూన్ 27, 28, 29 తేదీలలో పద్మసరోవరంలోని నీరాడ



మండపంలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు అమ్మవారికి తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు.

గజవాహన, గరుడవాహన సేవలు

జూన్ 28వ తేదీ రాత్రి 8.30 గంటలకు గజవాహన సేవ, జూన్ 29వ తేదీ రాత్రి 8.30 గంటలకు గరుడవాహన సేవ వైభవోపేతంగా జరుగనున్నాయి. తెప్పోత్సవం అనంతరం ప్రతిరోజూ ఆలయ మాడవీధుల్లో అమ్మవారి ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించనున్నారు.

ఆర్జిత సేవలు రద్దు

తెప్పోత్సవాల సందర్భంగా ఐదు రోజుల పాటు నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవలను, అలాగే జూన్ 26న నిర్వహించే లక్ష్మీపూజ కూడా టిటిడి రద్దు చేసింది.


భక్తి సంగీతం -- సాంస్కృతిక వైభవం

ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ భక్తి సంగీత కచేరీలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజనలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని పంచనున్నారు.

భక్తులకు టీటీడీ విజ్ఞప్తి : శ్రీ పద్మావతి అమ్మవారి దివ్య కటాక్షం పొందేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ వార్షిక తెప్పోత్సవాలను విజయవంతం చేయాలని టీటీడీ కోరుతోంది.

## సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి


### - మెరుపు సమ్మెలో డిమాండ్




ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు శ్రీకాళహస్తి పట్టణంలోని సివిల్ గోదాం వద్ద మెరుపు సమ్మె నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు అయ్యప్ప, జనమాల గురవయ్య మాట్లాడుతూ హమాలీ కార్మికులు ఎన్నో సంవత్సరాలుగా శ్రమిస్తూ సివిల్ సప్లై వ్యవస్థ నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, వారి సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు రావాల్సిన మంత్లీ చార్జీలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిన ఈ పరిస్థితుల్లో కార్మికులు కుటుంబ పోషణ, పిల్లల విద్య, వైద్య ఖర్చులు భరించలేని స్థితికి చేరుకున్నారని పేర్కొన్నారు. అందువల్ల పెండింగ్‌లో ఉన్న మంత్లీ చార్జీలను వెంటనే విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీఎఫ్‌కు సంబంధించిన సమస్యలు కూడా చాలా కాలంగా పరిష్కారం కాకపోవడం వల్ల కార్మికులు తమ హక్కులకు దూరమవుతున్నారని అన్నారు. పీఎఫ్ ఖాతాలకు సంబంధించిన వివరాలు సక్రమంగా అందకపోవడం, నిధుల ఉపసంహరణలో జాప్యాలు జరగడం వంటి సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని కోరారు. అలాగే ఈఎస్ఐ గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల కార్మికులు, వారి కుటుంబ సభ్యులు వైద్య సేవలను పూర్తిస్థాయిలో పొందలేకపోతున్నారని తెలిపారు. పని సమయంలో ప్రమాదాలు జరిగినా, అనారోగ్య సమస్యలు ఎదురైనా సరైన వైద్య సదుపాయాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల అర్హులైన ప్రతి కార్మికునికి వెంటనే ఈఎస్ఐ గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న మంత్లీ చార్జీలను విడుదల చేయడంతో పాటు పీఎఫ్ సమస్యలను పరిష్కరించి, ఈఎస్ఐ గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షురాలు చారులత, సిపిఐ రూరల్ కార్యదర్శి మించాల శివకుమార్, ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి మునిచందు, మేస్త్రి గిరి, రామ్మూర్తి, బాబురాజు, రుక్కేష్, సాంబశివ, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## 100 రోజుల, దేశంలో జరిగే (టీ,బీ) ముక్త్ భారత్ కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.

100 రోజుల పాటు దేశంలో జరిగే టిబి ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా తిరుపతి జిల్లా కుష్ఠు,ఎయిడ్స్ మరియు క్షయ నివారణ అధికారిణి డాక్టర్ శైలజ,ఆదేశాల మేరకు బుధవారం 24/06/2026 వ తేదీన కుప్పం బాదూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "ప్రధాన మంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం హెల్త్ సూపర్వైజర్ కామరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. సూపర్వైజర్, కామరాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "టిబి ముక్త్ భారత్'' అంటే ''క్షయవ్యాధి (టి,బి) లేని భారతదేశం" అని అర్థం అని,భారత దేశం నుండి క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని కామరాజు పేర్కొన్నారు. దీనికోసం ప్రభుత్వం వ్యాధి నిర్ధారణ, ఉచిత మందులు మరియు పౌష్టికాహార సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ ( పి, ఎం, టీ,బి , ఎం ,బి ఏ) అనేది 2025-2030 నాటికి దేశం నుండి క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించడానికి భారత ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక జాతీయ కార్యక్రమంగా పేర్కొన్నారు. ఈ పథకం కింద,టీబీ రోగులకు ఉచిత చికిత్సతో పాటు, పోషకాహారం మరియు సామాజిక మద్దతును అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. దాతలు,కార్పొరేట్ సంస్థలు,రాజకీయ నాయకులు లేదా సాధారణ పౌరులు (టీ,బీ) రోగులను దత్తత తీసుకొని,వారికి 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు అవసరమైన పోషకాహారాన్ని అందించవచ్చునని,ఉచిత క్షయ నిర్ధారణ మరియు చికిత్సలను ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు మరియు ఆసుపత్రులలో టీబీ పరీక్షలు,మందులు పూర్తిగా ఉచితంగా లభిస్తాయని పేర్కొన్నారు. టీబీవ్యాధి గ్రస్తులపై సమాజం ఎలాంటి వివక్ష చూపకుండా,వారికి అండగా నిలవాలని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం కోరుతోందని, ప్రజలలో అవగాహన కోసం రెండు వారాలకు మించి దగ్గు,సాయంత్రం సమయంలో జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం,బరువు తగ్గడం వంటివి టీబీ లక్షణాలు కావొచ్చని,(టీ,బీ) అనేది పూర్తిగా నయం చేయగల వ్యాధేనని,వైద్యుల సూచనల ప్రకారం మందులు వాడటం ద్వారా దీనిని పూర్తిగా తరిమి కొట్టవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని శ్రీ మతి సుజన,హెల్త్ సూపర్వైజర్ నరేష్, ఎ,ఎన్,ఎం సుజాత, ఆశాకార్యకర్త సరస్వతి మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
గురువారం 25 జూన్ 2026

# రూ.15 లక్షల నగదు దోపిడీ కేసును ఛేదించిన తిరుపతి జిల్లా పోలీసులు

- 8 మంది నిందితుల అరెస్ట్ -- రూ. 3,00,000/- నగదు, నాలుగు వాహనాల స్వాధీనం.
- కర్ణాటక, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలకు చెందిన నిందితుల ముఠాగా గుర్తింపు.
- ప్రత్యేక పోలీసు బృందం సమన్వయంతో దర్యాప్తు నేరాలకు పాల్పడే ముఠా అరెస్టు.

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు

తిరుపతి జిల్లా, ఏర్పేడు మండలం పరిధిలోని శ్రీకాళహస్తి--తిరుపతి జాతీయ రహదారి (చీఎ-71) లో అంజివేడు బస్ స్టాప్ సమీపంలోని దీప్ పంజాబీ దాబా వద్ద 15-06-2026న జరిగిన రూ.15 లక్షల నగదు దోపిడీ కేసును తిరుపతి జిల్లా పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ఈ కేసులో 8 మంది నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి నగదు మరియు నేరానికి వినియోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో అదనపు పోలీసు సూపరింటెండెంట్ (పరిపాలన) ఆర్ల శ్రీనివాసులు వెల్లడించారు. కేసు దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టు, స్వాధీనం చేసుకున్న నగదు, వాహనాల వివరాలను మీడియాకు వివరించారు. ఫిర్యాదుదారు రవీంద్రరెడ్డి అలియాస్ వేణు తన వద్ద ఉన్న రూ.15 లక్షల నగదుతో ప్రయాణిస్తుండగా, నిందితులు ముందస్తు పథకం ప్రకారం అతనిని అడ్డగించి కత్తితో బెదిరించి నగదును అపహరించారు. అనంతరం ఫిర్యాదుదారుతో పాటు ఉన్న బాబురెడ్డిని ఇన్నోవా వాహనం నుండి బలవంతంగా దింపివేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఏర్పేడు పోలీసులు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. అదనపు ఎస్పీ (పరిపాలన) ఆర్ల శ్రీనివాసులు





పర్యవేక్షణలో, రేణిగుంట ఎన్‌డీపీవో వై. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందం ఏర్పాటైంది. దర్యాప్తులో భాగంగా 23-06-2026 సాయంత్రం ఏర్పేడు మండలం నీలాద్రి అపార్ట్‌మెంట్స్ సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో కేసులోని ఎా-2 నుండి ఎా-9 వరకు ఉన్న ఎనిమిది మంది నిందితులను అరెస్ట్ చేశారు. విచారణలో వారు నేరానికి పాల్పడినట్లు అంగీకరించారు. అరెస్టు చేసిన నిందితుల వద్ద నుండి దోచుకున్న నగదులో భాగంగా సుమారు రూ.3 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నేరానికి వినియోగించిన ఒక ఇన్నోవా వాహనం, రెండు స్విఫ్ట్ డిజైర్ కార్లు, ఒక స్విఫ్ట్ కారు సహా మొత్తం నాలుగు వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసులో ప్రధాన నిందితురాలు-1 లక్ష్మీకాంతమ్మ ప్రస్తుతం పరారీలో ఉండగా, ఆమెను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక చర్యలు కొనసాగుతున్నాయి. దర్యాప్తులో నిందితులు కర్ణాటక రాష్ట్రంతో పాటు చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలకు చెందిన వారిగా గుర్తించారు. వీరిలో కొందరిపై గతంలో మోసం, దోపిడీ, దొంగతనం తదితర కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

అరెస్టు అయిన నిందితుల వివరాలు:-

1.బాలసాల దావోదరం (54), నల్లంగాడు గ్రామం, బంగారుపాళ్యం మండలం, చిత్తూరు జిల్లా. 2.పాసల వెంకటరమణ (49), శ్రీనివాస మంగాపురం, తిరుపతి. 3.మునియప్ప వేంకటాచలపతి (54), కోలార్ జిల్లా, కర్ణాటక. 4.నారాయణస్వామి (52), కోలార్ జిల్లా, కర్ణాటక. 5.సయ్యద్ రోషన్ (36), మొగిలివెంకటగిరి గ్రామం, బంగారుపాళ్యం మండలం, చిత్తూరు జిల్లా. 6.ఏ.అంజి ఏ మిద్దింటి అంజి (25), గంగాపురం గ్రామం, గంగవరం మండలం, చిత్తూరు జిల్లా. 7.మద్దిపట్ల గుణశేఖర్ (58), జీవకోన మెయిన్ రోడ్, తిరుపతి. 8.నసిన శ్రీనివాసులు (46), పునుగుంటపాలెం గ్రామం, చిల్లకూరు మండలం, నెల్లూరు జిల్లా. ఈ కేసును ఛేదించడంలో ఏర్పేడు సీఐ బి. శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐలు ఎన్. శ్రీకాంత్ రెడ్డి, కె. రవిప్రకాష్ మరియు పోలీసు సిబ్బంది విశేష కృషి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్., మాట్లాడుతు ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతకు భంగం కలిగించే నేరాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే ముఠాలను గుర్తించి చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసు బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి:-

ఇటీవలి కాలంలో అధిక మొత్తంలో నగదు రవాణా చేసే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని నేరగాళ్లు ముందస్తుగా సమాచారాన్ని సేకరించి దోపిడీలు, మోసాలకు పాల్పడుతున్న సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. కొందరు నేరగాళ్లు తాబేలు కనిపించడం, మూడు తలల పాము దర్శనం, ప్రత్యేక పూజలు చేస్తే అదృష్టం కలుగుతుందని, భారీ లాభాలు వస్తాయని, దాచిన నిధులు లభిస్తాయని వంటి మూఢనమ్మకాలను ఆసరాగా చేసుకుని ప్రజలను నమ్మించి డబ్బులు కాజేసే ప్రయత్నాలు చేస్తున్నారు. మరికొందరు విలువైన వస్తువులు, బంగారం, పురాతన నాణేలు, అరుదైన వస్తువుల పేరుతో మోసాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి వ్యక్తుల మాటలను నమ్మకుండా అప్రమత్తంగా ఉండాలి. పెద్ద మొత్తంలో నగదు లేదా విలువైన వస్తువులను తీసుకెళ్లే సమయంలో తగిన భద్రతా చర్యలు తీసుకోవాలి. నగదు రవాణా, ప్రయాణ వివరాలు లేదా విలువైన వస్తువులకు సంబంధించిన సమాచారాన్ని అనవసరంగా ఇతరులతో పంచుకోవద్దు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు లేదా మోసపూరిత ప్రలోభాలు ఎదురైన వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలి. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112, సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం 1930, మహిళల సహాయం కోసం 181 నంబర్లను సంప్రదించాలని తిరుపతి జిల్లా పోలీసులు సూచించారు.

## గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై వాకాడులో ప్రత్యేక శిక్షణ



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జీపీడీపీ /బీపీడీపీ 2026-27 (గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక / బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక) తయారీకి సంబంధించి ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.గ్రామ పంచాయతీలు మరియు బ్లాక్ స్థాయి అభివృద్ధి ప్రణాళికలను సమర్థవంతంగా రూపొందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.కార్యక్రమంలో అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, అమలు విధానం, గ్రామ అవసరాల గుర్తింపు, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు, పంచాయతీ ప్రత్యేక అధికారులు, డిజిటల్ సహాయకులు, ఇంజనీరింగ్ సహాయకులు, ఎస్ హెచ్ జి వి.ఓ.ఏలు, అలాగే మండల లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి ప్రణాళికలు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండాలని, గ్రామ స్థాయిలో మౌలిక వసతుల అభివృద్ధికి ఈ ప్రణాళికలు కీలకమని అధికారులు పేర్కొన్నారు. శిక్షణ ద్వారా సంబంధిత అధికారులకు ప్రణాళికల రూపకల్పనపై మరింత అవగాహన కలిగిందన్నారు.

## "మా దప్పిక తీర్చండి సార్"... ఎంపీడీవోను ఆశ్రయించిన కొత్తూరు మహిళలు



ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

వాకాడు మండల పరిధిలోని దుగ్గరాజపట్నం పంచాయతీ కొత్తూరు గ్రామంలో తీవ్ర త్రాగునీటి ఎద్దడి నెలకొంది. గత 14 రోజులుగా తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో గ్రామస్తులు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. "దాహార్తితో అలమటిస్తున్నాం.. మా దప్పిక తీర్చండి సార్" అంటూ కొత్తూరు గ్రామ మహిళలు బుధవారం మధ్యాహ్నం వాకాడు ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని ఎంపీడీవో సాయిప్రసాద్‌కు తమ గోడును వినిపించారు.ఈ సమస్యపై వెంటనే స్పందించిన ఎంపీడీవో సాయిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి సురేష్ ద్వారా వివరాలను సేకరించారు. గ్రామంలో మోటార్లు మరమ్మత్తుల కారణంగా త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు గుర్తించారు.తక్షణమే కొత్తూరు గ్రామానికి ప్రతిరోజూ రక్షిత మంచినీటి పథకాల ద్వారా తాగునీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు.గ్రామ ప్రజలకు ఇకపై తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటామని, ప్రతిరోజూ రక్షిత మంచినీటి సరఫరా అందేలా చూస్తామని ఎంపీడీవో మహిళలకు భరోసా ఇచ్చారు.

# ఆడిశంకర డీమ్డ్ టు బి యూనివర్సిటీలో సివిల్ సర్వీసెస్ రోడ్‌మ్యాప్ ఓరియంటేషన్ కార్యక్రమం






ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ఆడిశంకర డీమ్డ్ టు బి యూనివర్సిటీ, స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో "సివిల్ సర్వీసెస్ రోడ్‌మ్యాప్: స్కిల్స్, స్ట్రాటజీస్ అండ్ ఇంటరాక్టివ్ ఓరియంటేషన్ ప్రోగ్రామ్" అనే అవగాహన కార్యక్రమం గూడూరులోని కేవీటీ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధృవ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. విజయ్ కుమార్ ముఖ్య వక్తగా హాజరయ్యారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, భారతీయ పరిపాలనా సేవ ఐఏఎస్ భారతీయ పోలీసు సేవ ఐపీఎస్ తో పాటు ఇతర కేంద్ర సివిల్ సర్వీసెస్‌లో చేరాలనుకునే అభ్యర్థులకు అవసరమైన ప్రణాళిక, వ్యూహాలు మరియు సన్నద్ధతపై సమగ్ర అవగాహన కల్పించారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలోని ప్రిలిమినరీ, మెయిన్స్ మరియు పర్సనాలిటీ టెస్ట్ దశలను వివరించి, ప్రతి దశలో విజయం సాధించేందుకు అనుసరించాల్సిన విధానాలను వివరించారు. సమయపాలన, క్రమశిక్షణ, సమకాలీన అంశాలపై అవగాహన, విశ్లేషణాత్మక ఆలోచన, సమాధాన రచనా నైపుణ్యాల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేశారు. అంతేకాకుండా నాయకత్వ లక్షణాలు, నైతిక విలువలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు మరియు సేవా దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అనంతరం నిర్వహించిన ఇంటరాక్టివ్ సెషన్‌లో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, సివిల్ సర్వీసెస్‌కు సంబంధించిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డీన్ డా. కె. ధనుంజయ మాట్లాడుతూ, ప్రథమ సంవత్సరం విద్యార్థులు చిన్న లక్ష్యాలతో కాకుండా సివిల్ సర్వెంట్లుగా ఎదగాలనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రసంగించిన శ్రీ ఎన్. విజయ్ కుమార్ ఆడిశంకర సంస్థల ఈసీఈ విభాగం 2013 పూర్వ విద్యార్థి కావడం గర్వకారణమని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ శిక్షణ రంగంలో ఆయన సాధించిన విజయాలను అభినందించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. ఎం. రాజయ్య మాట్లాడుతూ, సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు విశ్వవిద్యాలయం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు. అవసరమైన శిక్షణ, అధ్యయన వనరులు, పాఠ్యసామగ్రి మరియు మార్గదర్శకత్వాన్ని అందించేందుకు యాజమాన్యం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. వివిధ ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం వారిలో సివిల్ సర్వీసెస్ పట్ల అవగాహనను పెంపొందించడంతో పాటు, దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలనే స్ఫూర్తిని కలిగించింది. కార్యక్రమంలో హెచ్‌వోడీ డా. వై. హరినాథ్, డిప్యూటీ రిజిస్ట్రార్ జె. రామయ్య, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా నిర్వాహకులు వక్తకు, అధ్యాపకులకు, పాల్గొన్న విద్యార్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ తెలుగు ప్రెస్ నోట్‌ను జిల్లా స్థాయి పత్రికల ప్రచురణకు అనువుగా రూపొందించాను.

## బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి





ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు పట్టణం రాజా వీధిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు, జూన్ 24 2026 బుధవారం సాయంత్రం ఏడు గంటలకు అంకరార్పణతో మొదలయ్యి, జూలై 4 2026 శనివారం ఉదయం లక్ష తులసి పూజ మధ్యాహ్నం భారీ అన్నదానము, సాయంత్రం ఏకాంత సేవతో అత్యంత వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించబడును, ఈ బ్రహ్మోత్సవాలకు గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ పూర్తి సహాయ సహకారాలు తో,దేవస్థానం ధర్మకర్త మండలి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుగును, కావున గూడూరు పట్టణం మరియు పరిసర ప్రాంత భక్త జనులు అందరూ కుటుంబ సమేతంగా స్వామివారి దర్శనానికి వచ్చి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు సేకరించి, స్వామి వారి కృపాకటాక్షంలో పొందవలసిందిగా కోరుకుంటున్నాం, ప్రతి ఒక్కరికి ఇదే మా ఆహ్వానం తెలియజేసుకుంటున్నాం,, ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, కంటి రామ్మోహన్ రావు , ధర్మకర్త మండలి సభ్యులు పేపల్ల అమరయ్య నాయుడు, కొమ్మా రవీంద్రబాబు, ఉప్పు సాయి కృష్ణ, ఓబిలి బాబు, ముని కోటేశ్వర్ రెడ్డి, బుల్లయ్య, తదితరులు, పాల్గొన్నారు.

## జీవించి ఉన్నంత కాలం టీడీపీలోనే కొనసాగుతాను సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు

సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తాను జీవించి ఉన్నంత కాలం తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. వైసీపీలో చేరే ప్రసక్తే లేదని, టీడీపీని వీడే ఆలోచనే లేదని తెలిపారు.తాను ఎప్పుడూ టీడీపీ కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేయలేదని, గతంలో గానీ ప్రస్తుతం గానీ వారి మీద ఎలాంటి అక్రమ కేసులు నమోదు చేయలేదని పేర్కొన్నారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై తనకు అపారమైన విశ్వాసం ఉందని చెప్పారు. ప్రస్తుతం తనపై ఉన్న సస్పెన్షన్ ను కూడా పార్టీ అధిష్టానం త్వరలో ఎత్తివేస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు.తనకు మళ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఇచ్చినా, ఇవ్వకపోయినా టీడీపీని వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. నన్ను నమ్మి ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన చంద్రబాబుకి, లోకేష్ కి ఎప్పటికీ ద్రోహం చేయను. నేను ఇప్పటికీ టీడీపీ ఎమ్మెల్యేనని గర్వంగా చెబుతున్నాను అని ఆదిమూలం పేర్కొన్నారు. తనపై భూ ఆక్రమణలు, అవినీతి ఆరోపణలు ఎవరూ చేయలేదని, ఇప్పటి వరకు అలాంటి ఫిర్యాదులు కూడా నమోదు కాలేదని తెలిపారు. గ్రావెల్, ఇసుక అక్రమ దోపిడీ లేదా అక్రమ రవాణాను తాను ఎప్పుడూ సమర్థించలేదని, అలాంటి కార్యకలాపాలకు ఎలాంటి ప్రోత్సాహం ఇవ్వలేదని స్పష్టం చేశారు. చట్ట విరుద్ధమైన చర్యలపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు తాను ఎల్లప్పుడూ మద్దతు ఇస్తానని తెలిపారు. ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ బలోపేతం మరియు కార్యకర్తల శ్రేయస్సే తన లక్ష్యమని, సత్యవేడు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు.

## చంద్రగిరిలో భూ కబ్జాలను అరికట్టాలి: ఐరాల లోకేష్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

చంద్రగిరి నియోజకవర్గంలో అధికార పార్టీ నేతల భూ కబ్జాలు పెరిగిపోయాయని, బాధితులకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ చంద్రగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి ఐరాల లోకేష్ రెడ్డి ఆరోపించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అవిలాల గ్రామంలో రిటైర్డ్ ఆర్టీవో ద్వారకానాథ్ రెడ్డి దంపతులకు చెందిన 3 ఎకరాల 17 సెంట్ల భూమిని ఆక్రమించుకున్నారని ఆరోపించారు. తాను కొరమేనుగుంటలో కొనుగోలు చేసిన భూమి కూడా ఆక్రమణకు గురైందని, కలెక్టర్, ఎస్పీ, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా న్యాయం జరగలేదన్నారు. చంద్రగిరిలో భూ కబ్జాలు, అక్రమ రిజిస్ట్రేషన్లపై హైకోర్టు పర్యవేక్షణలో లేదా సిట్టింగ్ జడ్జితో ప్రత్యేక విచారణ కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని, లేదంటే ముఖ్యమంత్రి మంత్రి వర్గం నుంచి తొలగించాలని కోరారు. అలాగే తమపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని చెబితే కాణిపాకంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా అని మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే పులివర్తి నానికి సవాల్ విసిరారు. ప్రభుత్వం స్పందించకపోతే దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## మంగళ పూర్ లో రైతన్న మీకోసం కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

గూడూరు మండలం మంగళపూరు గ్రామములో రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గూడూరు వి. రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర వ్యవసాయం పై ఎల్ నినో ప్రభావంతో సాధారణం కన్నా తక్కువ వర్షాభావ పరిస్థితులు ఏర్పడి పంట దిగుబడులపై మరియు పశుసంవర్ధక రంగంపై ప్రతికూల ప్రభావం చూపుతాయని తెలిపారు. కావున కావున రైతులు తక్కువ నీటితో పండే పంటలను వేయడం , సూక్ష్మ నీటి సాగు పద్ధతులను పాటించడం , ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంభించడం ద్వారా భూమిలో తేమను నిల్వ ఉంచుకోవచ్చునని తెలియజేశారు.అలాగే రైతులు అధిక రసాయన ఎరువులు , పురుగుమందుల జోలికి పోకుండా భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. 2.0 యాప్ ద్వారా యూరియా , మరియు డి. ఏ.పి ఏ విధంగా పొందవచ్చునో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకులు జి. రమేష్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది నాగూర్ మరియు రైతులు పాల్గొన్నారు..

## యశ్వీత అకాల మరణం హృదయ విదారకం



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన జనసైనికుడు దినకర్ కుమార్తె కుమారి యశ్వీత భౌతికకాయానికి వినుత కోటా నివాళులర్పించి, దహనక్రియల నిమిత్తం రూ.25,000 ఆర్థిక సహాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి ప్రతిభతో సీటు సాధించిన యశ్వీత, జాయినింగ్ కోసం వెళ్తున్న సమయంలో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంలో మృతి చెందడం తీవ్ర విషాదకరమని పేర్కొన్నారు. అదే ప్రమాదంలో మరో కుమార్తె తీవ్ర గాయాలతో చికిత్స పొందుతుండగా, దినకర్ కూడా తీవ్రంగా గాయపడటం ఆ కుటుంబానికి తీరని దుఃఖాన్ని మిగిల్చిందన్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. యశ్వీత ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# అయ్యప్ప చేతులు మీదుగా యూనిఫాం పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు

మండలంలోని తొట్టంబేడు పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు పాఠశాల విద్య కమిటీ చైర్మన్ తొట్టంబేటి అయ్యప్ప చేతుల మీదుగా విద్యా ర్థులకు యూనిఫామ్ ను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థు లు మంచి చక్కని చదువులు చదివి ఉన్నత శిఖ రాలను అధిరోహించి మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ఉపాధ్యక్షుడు భీమాల చందు, ప్రధానోపాధ్యాయుడు మోహన్ బాబు, ముని ప్రసాద్,హేమ భూషణ్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిన్నగొట్టిగల్లులో వి. సిద్ధరామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి చిన్నగొట్టిగల్లు




చంద్రగిరి నియోజకవర్గం చిన్నగొట్టిగల్లు మండల కేంద్రంలో ప్రైవేట్ భాగస్వామ్యంతో నూతనంగా నిర్మించిన వి. సిద్ధరామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో దగ్గుమళ్ల ప్రసాదరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ యువత భవిష్యత్తుకు బాటలు వేస్తోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేపడుతున్న సంస్కరణలు విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీస్తున్నాయని పేర్కొన్నారు. వి. సిద్ధరామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా అభివృద్ధి చెందుతుందని, కళాశాల పురోగతికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
గురువారం 25 జూన్ 2026

# ఎలక్ట్రికల్ విద్యుత్ బస్ లును ఆర్టీసీ ఉద్యోగులు ద్వారానే నడపాలి

## రెండవ రోజు గూడూరు డిపో లొ ఆర్టీసీ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఎర్ర బ్యాడ్జెస్‌తో నిరసన, గేట్ మీటింగ్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
ఆర్టీసీ జేఏసీ నాయకులు కె ఎస్ వాసులు, వై వి .నారాయణ ధర్నా ఉద్దేశించి మాట్లాడుతూ విద్యుత్ బస్సులను ప్రవేటు ఆపరేటర్ ల ద్వారా కాకుండా ఆర్టీసీ ద్వారానే నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి. ఆర్టీసీ లొ ఉన్న 10,000 కాళీపోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలి. స్త్రీ శక్తి పథకం విజయవంతంగా నడవాలంటే వెంటనే 4000 కొత్త బస్సులు ఆర్టీసీ ద్వారానే కొనుగోలు చేయాలి. సర్కులర్ 01/2019 ను అన్ని డిపోలలో, యూనిట్లలలో తప్పనిసరిగా అమలు చేయాలి. ఆర్టీసీ ఉద్యోగులకు విలీణానికి ముందున్న పాతవిధానం లొ రిఫరెల్ ఆస్పత్రులు




ద్వారా నే వైద్యసౌకర్యాలు అందించాలి. 11 వ ణూ అరియర్స్ వెంటనే చెల్లించాలి. పెండింగ్ డి ఎ లు, ఐ అర్ ను వెంటనే ప్రకటించాలి. 12 వ పి ఆర్ సి కమీషన్ నియమించి త్వరితగతిన ఫిట్ మెంట్ అమలు చేయాలి అని మరియు రాష్ట్ర జేఏసీ గా ఇచ్చిన మెమోరాండం లోని అన్ని సమస్యలు పరిష్కారం చేయాలని ఎన్డీఏ ప్రభుత్వాన్ని, ఆర్టీసీ యాజమాన్యం ని ఈ ధర్నా కార్యక్రమం ద్వారా కోరడమైనది. పరిష్కారం చేయని యడల తదుపరి 28 వ తేది జరిగే రాష్ట్ర ఆర్టీసీ జేఏసీ మీటింగ్‌లొ తీసుకొనే నిర్ణయాలు మేరకు మున్ముందు జరిపే ఏ ఆందోళనా కార్యక్రమం లకు సిద్ధంగా ఉండాలని కార్మికులకు పిలుపు ఇవ్వడమైంది. ఈ కార్యక్రమం లొ జీూజ నాయకులు ఎస్ కె కె .భాషా,, ఇవి కుమార్, ఎస్ కె ఏ కె .జిలాని, డి.శ్రీధర్ మహిళా ఉద్యోగులు, గ్యారేజ్ ఉద్యోగులు, కండక్టర్, డ్రైవర్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గాదంకి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి, 8 మందికి గాయాలు



ప్రజా భూమి ప్రతినిధి పాకాల
తిరుపతి జిల్లా పాకాల మండలం గాదంకి గ్రామం సమీపంలోని ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద బుధవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, మరో 8 మంది గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రంలోని సూర్యాపేటకు చెందిన షేక్ బాజీబాబా నడుపుతున్న ప్లైవుడ్ లోడుతో కూడిన లారీ బెంగళూరు నుంచి శ్రీకాళహస్తి సమీపంలోని చింపేడు గ్రామంలోని కట్టెల ఫ్యాక్టరీకి వెళ్తోంది. ఇదే సమయంలో యాదమరి మండలం పెరుమల్లపల్లి గ్రామం నుంచి తిరుపతిలో బంధువుల వివాహానికి వెళ్తున్న ఆటో గాదంకి ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్దకు చేరుకుంది. మధ్యాహ్నం 12.55 గంటల ప్రాంతంలో ముందుగా వెళ్తున్న లారీ అకస్మాత్తుగా ఎలాంటి హెచ్చరిక సూచనలు ఇవ్వకుండా బ్రేక్ వేయడంతో వెనుక వస్తున్న ఆటో లారీని ఢీకొట్టింది. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న తవణంపల్లి మండలం ఏనుగుంటపల్లికి చెందిన యనమల మాధవి (40), ఆమె కుమార్తె మేఘన (15) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన యాదమరి మండలం పెరుమల్లపల్లికి చెందిన పులకింటి రాజశేఖర్ (25)ను తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రమాదంలో పులకింటి నవీన్ (14), కొమ్ము విష్ణు (19), యనమల సూరి (17), పులకింటి బేబి (50), పులకింటి చిన్నబ్బ (50), పులకింటి రఘు (55), చాముండేశ్వరి (30), ఆటో డ్రైవర్ పులకింటి సుబ్రమణ్యం (50) గాయపడ్డారు. వీరికి రుయా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా ఎలాంటి ఇండికేటర్లు ఇవ్వకుండా వాహనాన్ని నిలిపివేయడం వల్లే ప్రమాదం జరిగిందని బాధితుల బంధువులు ఆరోపిస్తున్నారు. లారీ డ్రైవర్‌పై ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని పాకాల పోలీసులు తెలిపారు.

## ఘనంగా వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి తనయుడు రాజ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు





ప్రజా భూమి ప్రతినిధి రైల్వే కోడూరు
కోడూరు టౌన్‌లో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి తనయుడు రామిరెడ్డి రాజ్ కుమార్ రెడ్డి (రాజ్) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి రాజ్ కుమార్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు దార్ల చంద్రశేఖర్, గోపి, ఆర్వీ రమణ, సుబ్రమణ్యం రాజు, మాజీ ఎంపీటీసీ ఆనంద్ యాదవ్, ఎంపీటీసీ మహేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, రమణ రెడ్డి, రెడ్డయ్య రెడ్డి, బత్తల సుబ్రహ్మణ్యం, అనంతరాజుపేట షఫీ, కుంచం హరి, ప్రసాద్, సంతి నాగరాజు, వెంకటేష్, ఓబనపల్లి మణి, శివయ్య, రాము, లక్ష్మీపతి, శ్రీరాములు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన గది నుంచి పుస్తకాల తరలింపు ఘటనపై చర్యలు తీసుకోవాలి: పీడీఎస్‌యూ




ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి
శ్రీకాళహస్తి పట్టణంలో ప్రభుత్వ అధికారి అధికారికంగా సీజ్ చేసి సీల్ వేసిన గది నుంచి పుస్తకాలను అక్రమంగా తరలించడం చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడమేనని, ఈ ఘటనకు పాల్పడిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యంపై వెంటనే భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద క్రిమినల్ కేసు నమోదు చేయాలని పీడీఎస్‌యూ డిమాండ్ చేసింది. శ్రీకాళహస్తి పట్టణంలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎస్. జాకీర్, జిల్లా సహాయ కార్యదర్శి సర్వేపల్లి నరసింహ మాట్లాడారు. వారు మాట్లాడుతూ, శ్రీ చైతన్య పాఠశాలలో ఎటువంటి ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీఈ నమోదు, ఇతర చట్టబద్ధ అనుమతులు లేకుండా పాఠ్యపుస్తకాల విక్రయాలు జరుగుతున్న విషయాన్ని ఈ నెల 19న పీడీఎస్‌యూ వెలుగులోకి తీసుకువచ్చిందన్నారు. దీనిపై స్పందించిన ఎంఈఓ-2 బాలయ్య పాఠశాలను తనిఖీ చేసి పుస్తకాలను సీజ్ చేసి సంబంధిత గదికి సీల్ వేశారని తెలిపారు. అయితే, సీజ్ చేసిన పుస్తకాలను పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, సిబ్బంది అధికారులు తెలియకుండా రహస్యంగా తరలించడం తీవ్ర చట్ట ఉల్లంఘన అని ఆరోపించారు. ప్రభుత్వ అధికారి సీజ్ చేసిన వస్తువులను అక్రమంగా తరలించడం ప్రభుత్వ అధికారాన్ని ధిక్కరించడమేనని, విద్యాసంస్థ పేరుతో చట్టాలను ఉల్లంఘిస్తూ అక్రమ వ్యాపారాలు నిర్వహించడం ఖండనీయమన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నేతలు డిమాండ్ చేశారు.

## ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని టిడిపి బూత్ లెవల్ ఇన్చార్జిలు సీరియస్గా తీసుకొని పనిచేయాలని ప్రతి ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవాలి ఎమ్మెల్యే సునీల్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు
ఓటు చాలా ముఖ్యమని అశ్రద్ధ వహిస్తే రాబోయే ఎన్నికల్లో ఇబ్బంది ఎదుర్కోవలసి వస్తుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఓటర్ వెరిఫికేషన్ మరియు డోర్ టు డోర్ కార్యక్రమం పై నియోజకవర్గంలోని టిడిపి నాయకులు అనుబంధ సంఘ సభ్యులతో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సమావేశం నిర్వహించారు ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమం పై చర్చించారు అనుబంధ సంఘ సభ్యులతో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సమావేశం నిర్వహించారు ఓటర్ వెరిఫికేషన్



కార్యక్రమం పై చర్చించారు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ బి ఎల్ ఓస్ తో టిడిపి బూత్ లెవెల్ ఇన్చార్జిలు కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఓటును వెరిఫికేషన్ చేయాలని ఎక్కడైనా దొంగ బోట్లు ఉంటే వాటిని తొలగించాలని సూచించారు ఇప్పుడు కష్టపడి పనిచేసిన వారికే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి లుగా అవకాశం ఇవ్వడం జరుగుతుందని అలాగే వచ్చే నెల నుండి డోర్ టు డోర్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమవుతుందని ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధిని ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు రాష్ట్రంలో అభివృద్ధి జరగడం లేదని ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని వాటిని గట్టిగా తిప్పి కొట్టాలని పేర్కొన్నారు ఈ సమావేశంలో నాయకులు కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, ఇజ్రాయిల్, చంద్రమౌళి, శ్రీనివాసులు, రహీం ,శివకుమార్, హరికుమార్, రాజశేఖర్, లీలావతి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై నేరాలు, శక్తి యాప్ ఆవశ్యకత, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కల్పించిన చిత్తూరు జిల్లా శక్తి బృందం పోలీసులు

**మహిళలు మరియు బాలికలకు ఎంతో ఉపయోగపడే శక్తి యాప్ ప్రాముఖ్యతను వివరిస్తూ శక్తీ యాప్ ను డౌన్లోడ్ చేయిస్తున్న శక్తీ టీం పోలీసులు.**



ప్రజా భూమి ప్రతినిధి: చిత్తూరు
చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు, చిత్తూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీనివాసరావు పర్యవేక్షణలో మహిళా పోలీస్ స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ సుబ్బారెడ్డి మరియు సిబ్బంది ఈరోజు చిత్తూరు పట్టణంలోని పి.సి.ఆర్ పాఠశాల విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మహిళలపై జరిగే నేరాలు, మహిళల భద్రత కోసం ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన శక్తి యాప్ ప్రాముఖ్యత, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు మరియు వాటికి సంబంధించిన చట్టపరమైన శిక్షల గురించి వివరించారు. మహిళలు మరియు బాలికలు ఎలాంటి అత్యవసర పరిస్థితులను ఎదుర్కొన్నా శక్తి యాప్ ద్వారా తక్షణమే పోలీసులకు సమాచారం అందించవచ్చని, యాప్‌లోని సోషల్ బటన్‌ను ఉపయోగించడం ద్వారా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం చేరి వెంటనే సహాయం అందుతుందని వివరించారు. ప్రతి విద్యార్థిని శక్తి యాప్‌ను తమ మొబైల్ ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని సూచించారు. అలాగే విద్యా సంస్థల్లో ర్యాగింగ్ మరియు ఈవ్‌టీజింగ్ వంటి సంఘటనలు చట్టరీత్యా నేరాలని, అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, డ్రగ్స్‌కు దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థులు ఏదైనా సమస్య ఎదురైనప్పుడు భయపడకుండా పోలీసులను సంప్రదించాలని, అత్యవసర సహాయం కోసం 112 ఎమర్జెన్సీ నంబర్ మరియు ఇతర హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళా స్టేషన్ ఏ.ఎస్.ఐ. వెంకటేష్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థినులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ వాయు లింగేశ్వర స్వామి వారి సేవలో

### ఆంధ్రప్రదేశ్ మహిళ కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కుటుంబం



ప్రజాభూమి ప్రతినిధి :శ్రీకాళహస్తి టౌన్
ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ (క్యాబినెట్ హోదా) డా. రాయపాటి శైలజ ఈరోజు శ్రీకాళహ



స్తీశ్వర స్వామి వారి దేవస్థానాన్ని సందర్శించి, శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి బి.కె. వెంకటేశులు , దేవస్థానం చైర్మన్ కె. సాయి ప్రసాద్ , ట్రస్ట్ బోర్డు సభ్యులు గురప్ప శెట్టి , లైజనింగ్ ఆఫీసర్ శాంతి దుర్గ (సీడీపీఓ) , ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి , ప్రోటోకాల్ ఏఈఓ లోకేష్ బాబు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ ఆర్. సుబ్రహ్మణ్యం , ఏపీఆర్ఓ రవి , దుర్గా ప్రసాద్. అధికారులు అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా ఆలస్యమైందని వేధింపులు.. ఇంటి వద్దకు గ్రూప్ సభ్యులను తీసుకొస్తానంటూ బ్రాంచ్ మేనేజర్ బెదిరింపులు..!



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
కేవలం ఒక నెల రుణ వాయిదా ఆలస్యమైందన్న కారణంతో గూడూరు పట్టణంలోని ఓ మైక్రోఫైనాన్స్ సంస్థ సిబ్బంది వేధింపులకు పాల్పడుతున్నారంటూ ఓ కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది. ఆరోగ్య సమస్యల కారణంగా నెలవారీ వాయిదా చెల్లించలేకపోయిన కుటుంబంపై సంస్థ బ్రాంచ్ మేనేజర్, రికవరీ సిబ్బంది అనుచితంగా ప్రవర్తించినట్లు ఆరోపణలువినిపిస్తున్నాయి. బాధితుల కథనం ప్రకారం, ఈ నెల వారం క్రితం సంస్థ ప్రతినిధులు, బ్రాంచ్ మేనేజర్ ఇంటి వద్దకు వచ్చి పెద్ద గొంతులతో అరుస్తూ, మహిళల పట్ల అవమానకరంగా ప్రవర్తించారని తెలిపారు. అంతేకాకుండా పరిసర ప్రాంతాల్లోని ఇళ్ల వద్దకు వెళ్లి రుణ బకాయి విషయాన్ని బహిరంగంగా ప్రస్తావిస్తూ పరువు నష్టం కలిగించేలా వ్యవహరించారని ఆరోపించా రు. ఇప్పటికే వాయిదా ఆలస్యమైనందుకు రోజుకు రూ. 30 చొప్పున అదనపు మొత్తాన్ని వసూలు చేస్తున్నారని, అయినప్పటికీ తమ పరిస్థితిని అర్థం చేసుకోకుండా మరింత ఒత్తిడి తీసుకొస్తున్నారని బాధితులు వాపోతున్నారు. "రుణం తీసుకున్న వ్యక్తికి ఈ నెల ఆర్థిక ఇబ్బంది ఎదురైంది. కొంత సమయం ఇవ్వాలని ఎంత బ్రతిమిలాడినా వినకుండా పెద్ద గొంతులతో మాట్లాడారు. రేపు మళ్లీ ఇంటికి వస్తామని, గ్రూప్ సభ్యులను కూడా తీసుకొస్తామని బెదిరించారు" అని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. తాజాగా ఈ రోజు సంస్థ బ్రాంచ్ మేనేజర్ ఫోన్ చేసి, "వాయిదా చెల్లించకపోతే మంది గ్రూప్ సభ్యులను మీ ఇంటి వద్దకు తీసుకొస్తాను" అంటూ బెదిరించినట్లు బాధిత కుటుంబం పేర్కొంది. ఈ వ్యాఖ్యలతో కుటుంబ సభ్యులు మరింత భయాందోళనకు గురయ్యారని తెలిపారు. మేనేజర్ బెదిరింపు వాయిస్ కాల్ రికార్డు, తమ వద్ద సాక్ష్యాలుగా ఉన్నాయని, తెల్పారు. న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, రుణ వసూళ్ల పేరుతో రుణగ్రహీతలను బెదిరించడం, బహిరంగంగా అవమానించడం, మహిళలతో దురుసుగా ప్రవర్తించడం, సామాజిక ఒత్తిడి తీసుకురావడం వంటి చర్యలు చట్టపరమైన వివాదాలకు దారితీసే అవకాశం ఉంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం రికవరీ సిబ్బంది రుణగ్రహీతల గౌరవాన్ని కాపాడుతూ మర్యాదపూర్వకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. బహిరంగ అవమానాలు, మానసిక వేధింపులు, బెదిరింపులు అనుమతించబడవు. అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లోని పలు గ్రామాలలో కూడా ఇదే తరహా వేధింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాయిదా చెల్లింపులో కేవలం ఒక నెల ఆలస్యం జరిగినంత మాత్రాన కుటుంబాలపై ఈ స్థాయిలో ఒత్తిడి, అవమానాలు, బెదిరింపులు చేయడం సరైన పద్ధతి కాదని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు "ఒక నెల వాయిదా ఆలస్యమైతేనే ఇంతటి వేధింపులకు పాల్పడితే, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు ఎలా ఎదుర్కొంటాయి?" అని బాధితులు ప్రశ్నిస్తున్నారు. మైక్రోఫైనాన్స్ సంస్థల వసూళ్ల తీరుపై జిల్లా అధికారులు, సంబంధిత నియంత్రణ సంస్థలు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబంతో పాటు ప్రజలు కోరుతున్నారు.

## సార్ పై సమీక్ష సమావేశం లో పాల్గొన కాంగ్రెస్ నేతలు



ప్రజాభూమిప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్
శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో సార్ పై నియోజకవర్గస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి, భవిష్యత్తు కార్యాచరణ పై ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ సార్ కార్యక్రమం రూపొందింపబడిందంటే అది లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పోరాట ఫలితమేనని కానీ నేడు జరుగుతున్నటువంటి సార్ పై ప్రజలకు చాలా అనుమానాలు ఉన్నాయని,చాలామందికి సంవత్సరాలుగా ఓటు ఉన్నా, నేడు కొన్ని చోట్ల పేర్లు కనిపించడం లేదని సమాచారం వస్తోందన్నారు ముఖ్యంగా 2002 నుంచి ఓటు ఉన్నవాళ్లు కూడా తమ ఓటు చెక్ చేసుకోవాలని ఆయన కోరారు అదే విధముగా తమ కుటుంబ సభ్యుల ఓట్లు కూడా పరిశీలించాలన్నారు ఏదైనా సమస్య ఉంటే వెంటనే తెలియజేయాలనీ కోరారు ఒకవేళ ఓటు కనిపించకపోతే భయపడాల్సిన అవసరం లేదని తలపా దామోదర్ రెడ్డి స్పష్టంగా చెప్పారు. అలాంటి వారికోసం బి ఎల్ ఏ లను అదే విధముగా సంబంధిత అధికారులను సంప్రదించి ప్రజలు ఎవరూ ఆందోళన చెందకుండా వారి ఓటు హక్కును కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రజలతో ఉంటుందనీ ఆయన తెలిపారు. సార్ ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని, ఓట్ల గల్లంతకు అవకాశం ఉందని ఓట్లు గల్లంత కాకుండా ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త నడుం బిగించి మన నాయకుడు రాహుల్ గాంధీ యొక్క ఆశయాలను ప్రజల్లోకి తీసుకుని పోయే విధంగా ప్రజలను చైతన్యపరిచి రాజ్యాంగబద్ధమైనటువంటి ఓటు హక్కును కోల్పోకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ కరిముల్లా, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శంకర్, మాస్, చరణ్, సారధి,నిజాముద్దీన్, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో యాక్ట్ ఫైబర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్
స్థానిక కోర్టు రోడ్డు సమీపంలో ఏర్పాటు చేసిన యాక్ట్ ఫైబర్ నూతన కార్యాలయాన్ని శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఈరోజు ఘనంగా ప్రారంభించారు. శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ




చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ నూతన ఆఫీసును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... నూతన కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. యాజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు, వినియోగదారులు ఈ యాక్ట్ ఫైబర్ ఇంటర్నెట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిరాజ్ బాషా,సెన్నీరు కుప్పం శేఖర్,పత్తి మణి,కంటా ఉదయ్ కుమార్,అట్ల రమేష్,శ్రీవారి సురేష్, పఠాన్ ఫరీద్,వల్లం గోపి,యశ్వంత్ రెడ్డి,పులి రామచంద్ర, శివకుమార్ యాదవ్,మున్నా రాయల్, అస్లాం,ఫజల్,సతీష్,జై కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నంది సర్కిల్ సమీపంలో ఎరువుల దుకాణంపై అధికారుల దాడి

**-అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు:ఏడీఏ రమేష్ రెడ్డి హెచ్చరిక**
**-దుకాణదారుడికి షోకాజ్ నోటీసు.. 10 రోజుల పాటు లైసెన్స్ సస్పెన్షన్**



ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్
ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, రైతులకు నిర్ణీత ధరల కంటే ఎక్కువ రేట్లకు ఎరువుల బస్తాలను విక్రయిస్తున్న పట్టణంలోని ఒక ప్రముఖ దుకాణంపై వ్యవసాయ శాఖ అధికారులు కొరడా ఝులిపించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని నంది సర్కిల్ సమీపంలో గల ఒక ఫెర్టిలైజర్ షాపులో ఎం.ఆర్.పి ధరల కంటే అదనపు ధరలకు ఎరువులు అమ్ముతున్నట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో అగ్రికల్చర్ ఏడీఏ రమేష్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సురేంద్ర రెడ్డి తమ సిబ్బందితో కలిసి సదరు దుకాణంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో వ్యాపారి అక్రమంగా, అధిక ధరలకు ఎరువుల బస్తాలను విక్రయిస్తున్నట్లు ఆధారాలతో సహా పట్టుబడింది.

**కఠిన చర్యలు - లైసెన్స్ సస్పెన్షన్:**

నిబంధనల ఉల్లంఘనపై తీవ్రంగా స్పందించిన ఏడీఏ రమేష్ రెడ్డి, ఎంఏఓ సురేంద్ర రెడ్డిలు సదరు దుకాణదారుడికి తక్షణమే షోకాజ్ నోటీసు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనలు పక్కనబెట్టి అక్రమాలకు పాల్పడినందుకు గాను సదరు దుకాణం లైసెన్స్‌ను 10 రోజుల పాటు సస్పెండ్ చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.

**రైతులను నిలువుదోపిడీ చేస్తే సహించం - అధికారులు**

"ప్రస్తుత సీజన్‌లో రైతులను ఆసరాగా చేసుకుని ఏ వ్యాపారి అయినా బ్లాక్ మార్కెట్‌కు పాల్పడినా, కృత్రిమ కొరత సృష్టించినా లేదా అధిక ధరలకు విక్రయించినా ఊపేక్షించేది లేదు. ప్రతి దుకాణంలోనూ స్టాక్ వివరాలు, ధరల పట్టికను రైతులకు కనిపించేలా బోర్డుపై ప్రదర్శించాలి. నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్సులు శాశ్వతంగా రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు పెడతాం." ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు

## అత్యంత భక్తిశ్రద్ధలతో ధర్మరాజు విగ్రహ ప్రాణ ప్రతిష్ట



ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం
రామచంద్రపురం మండలం సి,రామాపురం పంచాయతీలో వెలిసి ఉన్న శ్రీ ద్రౌపతి దేవి సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బుధవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ధర్మరాజుల స్వామి ప్రాణ ప్రతిష్ట జరిగింది. ఉదయం వేదమంత్రోచ్చారము నడుము సుదర్శన హోమం. నిర్వహించారు అనంతరం స్వామివారిన గర్భ గుడిలోకి తరలించి వివిధ రకాల అభిషేకాలు నిర్వహించారు వేదపండితులు మంత్రం విగ్రహ ప్రతిష్ట గావించి ప్రాణ ప్రతిష్ట చేశారు ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా రామాపురం గ్రామానికి చెందిన రంజిత్ కుమార్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కొట్టే నరసింహారెడ్డి, ముని రామిరెడ్డి,ధనంజయ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సుదర్శన యాగం, రాజగోపాల్ రెడ్డి, పెద్ద సంఖ్యలో దంపతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన మాజీసర్పంచ్

## -పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం.

ప్రజాభూమి పోరుమామిళ్ల : పాఠశాల అభివృద్ధికి మరియు పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలిమెంటరీ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఏఐఎఫ్ఇటిఓ) జాతీయ కార్యదర్శి పి.రమణారెడ్డి పేర్కొన్నారు.ఇటీవల జడ్పీ హైస్కూల్ గా అప్గ్రేడ్ చెందిన తెల్లపాడు హైస్కూల్ నందు చదువుతున్న విద్యార్థులకు తెల్లపాడు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు.అదేవిధంగా గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యుడు బి నారాయణ రెడ్డి బీరువా, ఉపాధ్యాయ సంఘ నాయకుడు పి.రమణారెడ్డి పది కుర్చీలు,సాఫ్ట్వేర్ ఇంజనీర్ పోలు రామ్మోహన్ రెడ్డి,బ్యాంకు ఉద్యోగి నాలి రమణయ్య,ఆర్మీ ఉద్యోగి మానెపాటి సూరిబాబు 5వేల రూపాయలు,మరో సాఫ్ట్వేర్ ఇంజనీర్ నాలి పాపారావు ఐదు ఫ్యాన్లు, కొవ్వూరి వెంకటరమణ వెయ్యి లీటర్ల సింటెక్స్ ట్యాంకును విరాళంగా ప్రకటించడం అయినది. అదేవిధంగా గ్రామానికి చెందిన కొవ్వూరి గురప్ప రాబోవు 10వ తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్కులతో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు సుమారు 50 వేల నగదు ప్రోత్సాహం అందజేయనున్నట్లు తెలిపారు.



వారందరికీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.ఎన్.వి ప్రసాద్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు తమపై నమ్మకంతో విరాళంగా అందజేసిన ప్రతి రూపాయిని వస్తువులను పాఠశాల అభివృద్ధికి విద్యార్థుల కోసం సద్వినియోగపరుస్తామన్నారు .ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కడప రమణారెడ్డి మాట్లాడుతూ, మారుమూల ప్రాంతమైన తమ గ్రామానికి హైస్కూల్ మంజూరు కావడం సంతోషదాయకమని, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ బడులకే పంపాలన్నారు. ప్రభుత్వ బడులలో అనుభవము కలిగిన ఉపాధ్యాయులు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు.గ్రామంలోని యువకులు, విద్యావంతులు స్పందించి పాఠశాల అభివృద్ధికి చేయూతనందించాలని కోరారు.విద్యార్థులు కూడా దాతలు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతగా బాగా చదివి పాఠశాలకు మంచి గుర్తింపు తేవాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొంత సుబ్బయ్య,ఓ. జయన్న,పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.మస్తాన్,జి. జోజిరావు,ప్రభు,బి.ఎన్.వి ప్రసాద్,మధుసూదన్ రావు, మునెయ్య, విజయలక్ష్మి,వినోద్, కిరణ్ కుమార్ రాజగోపాల్ రెడ్డి,దాతల కుటుంబ సభ్యులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సిఆర్ఎస్ లో వినూత్న కార్యక్రమానికి( సి, డబ్ల్యూఏం )ఆనంద్ శ్రీకారం చుట్టారు.

ప్రజా భూమి ప్రతినిధులు రేణిగుంట. మరణించిన రైల్వే ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కల్పిస్తూ ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున చెక్కులు పంపిణీ . తోటి ఉద్యోగి కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రతి కార్మికుడు ముందుకు రావాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి , తెలిపారు. సిఆర్ఎస్ సీడబ్ల్యూఎం ఆనంద్. తిరుపతి క్యారేజ్ రిపేర్ షాప్(సిఆర్ఎస్) చీఫ్ వర్క్ షాప్ మేనేజర్ బి.ఆనంద్ రైల్వే ఉద్యోగుల కుటుంబాలను ఆదుకునేందుకు ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు సిఆర్ఎస్ లో ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారిగా రైల్వే ఉద్యోగం చేస్తూ మరణించిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా ఇటీవల మరణించిన ముగ్గురు రైల్వే ఉద్యోగుల కుటుంబాలకు తోటి ఉద్యోగుల సహాయార్థంతో వచ్చిన ఆర్థిక సాయాన్ని ఒక్కొక్కరికి లక్ష రూపాయలు పైగా అందజేశారు. ఈ మేరకు బుధవారం సిఆర్ఎస్ రైల్వే ఇన్స్టిట్యూట్లో






నిర్వహించిన కార్యక్రమానికి సిడబ్ల్యూఎం ఆనంద్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఆర్ఎస్ లో మొట్టమొదటిసారిగా ఇంత గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్క యూనియన్ నాయకులకు, కార్మికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలిపారు. పుట్టిన ప్రతి ఒక్కరూ మరణించక తప్పదు ఆ మరణం ఏ రూపంలో ఎప్పుడు వస్తుందో తెలియదు అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. రైల్వేలో పని చేసే ప్రతి కార్మికుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పనిచేయాలని సూచించారు. మన తోటి కార్మికులు చనిపోతే సోదర, సోదరి సమానులుగా భావించి మన వంతు బాధ్యతగా సహాయం చేయాలని అందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. మనం చేసే చిన్న సాయం ఆ కుటుంబాన్ని ఆదుకోకపోవచ్చు కానీ ఏదో ఒక రూపంలో సహాయపడుతుందన్న విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. సహాయం అనేది మన పురాతన కాలం నుంచి ఉందని బలి చక్రవర్తి, కర్ణుడు ఎన్నో దానాలు చేసి చరిత్రలో గొప్ప ధాతలుగా నిలిచారని గుర్తు చేశారు. అదేవిధంగా రామాయణంలో ఉడత చేసిన చిన్న సాయం కూడా ఎంతో ఉపయోగపడిందని చెప్పారు. దీనిని బట్టి మనం చేసే సాయం చిన్నదా, పెద్దదా అనేది కాదు సాయం చేసేందుకు ముందుకు వచ్చామా లేదా అన్నదే గొప్పదని సూచించారు. రైల్వే నుంచి మరణించిన కుటుంబాలకు రావలసిన అన్ని బెనిఫిట్ లను వారికి వీలైనంత త్వరగా కల్పిస్తామని, అందుకు కావలసిన డాక్యుమెంట్స్ ను కుటుంబ సభ్యులు అందజేయాలని కోరారు. సంబంధిత సర్టిఫికెట్లు అందిన వెంటనే వారి పనులు పూర్తి చేసి బెనిఫిట్ లను అందజేయాలని అధికారులను ఆదేశించారు. మరోసారి ఆయన ఇంతటి గొప్ప కార్యక్రమం శ్రీకారం చుట్టిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరం స్నేహభావంతో మెలుగుతూ, సరైన జాగ్రత్తలు పాటిస్తూ రైల్వే అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎంఈ ప్రమోద్, డబ్ల్యూపిఓ శ్రీనివాస నాయక్, సీఎంటి ఎస్.కే కాజా, డబ్ల్యుఎం భానుప్రకాష్, ఎడబ్ల్యుఎం నవీన్ కుమార్, సిఆర్ఎస్ ఆఫీస్ సిబ్బంది, అధికారులు, సంఘ్, యూనియన్, ఓబిసి, ఎస్సీ,ఎస్టీ నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గట్టు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం

- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి
- పూర్ణకుంభాలతో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఘనస్వాగతం పలికిన వేద పండితులు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం

ప్రజాభూమి, పులివెందుల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల మూడు రోజుల పర్యటనలో భాగంగా రెండో రోజు బుధవారం వేముల మండలంలోని భూమయ్యగారిపల్లె గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన గట్టు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్ర మంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గట్టు శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆల యానికి వారు చేరుకోగానే ఆలయ ప్రధానఅర్చకులు, వేద పండితులు వారికి పూర్ణకుంభాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయ ప్రారం భోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కలశ శంకుస్థాపన కార్యక్రమంలో వారుపాల్గొన్నారు. ఆలయంలో స్వామి వారికి నిర్వహిస్తున్న సుదర్శన హోమంలో వారు పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు.

బండలాగుడు పోటీలను ప్రారంభించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్

గట్టుశ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ సమీపంలోని బండలాగుడు పోటీలను కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి బండలాగుడు పోటీల మైదానానికి చేరుకుని రాష్ట్రస్థాయి బండలాగుడు ఎద్దులపోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం బండలాగుడుపోటీలలో పాల్గొనడానికి వచ్చిన ఎద్దుల యజమానులను ఆయన ఆప్యాయంగా పలకరించారు. నిర్వహణను ఆయన అభినందించారు. అంతకుముందుగా గట్టు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చేరుకునేందుకు వస్తున్న జగన్మోహన్ రెడ్డిని గ్రామ ప్రజలుదారి పొడుగునా పూలు చల్లుతూ జై జగన్, కాబోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని నినాదాలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గజమాలను క్రేన్ సహాయంతో ఆయనకు వేసి జై





జగన్ అంటూ నినాదాలు చేశారు. ఆలయానికి చేరుకునేందుకు వెళ్తున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని దారి పొడుగునా మహిళ లు, యువకులు ఆయనతో ఫోటోలు దిగేందుకు ఉత్సాహాన్ని చూపించారు. వారినిఆయన ఆప్యాయంగా పలకరిస్తూ వారితో జగన్మోహన్ రెడ్డి ఫోటోలు దిగారు.

భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం

గట్టు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రారంభోత్సవంలో భాగంగా వచ్చినభక్తులకు అన్న ప్రసాద్ కార్యక్రమాన్ని గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేసి భోజన సౌకర్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపారాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి, వజ్ర భాస్కర్ రెడ్డి, వేముల మండల వైకాపా కన్వీనర్ నాగెళ్ల సాంబశివారెడ్డి, కోకటం వెంకట బయపురెడ్డి, వేముల మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డి ( వేల్పుల రాము), మాజీ పిసిబి డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డి,మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, వైకాపా నాయ కులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్ట సవరణకు కృషి చేయండి

## - ఫ్యాప్టో కడప జిల్లా శాఖ వినతి

ప్రజాభూమి, పులివెందుల విద్యా హక్కు చట్ట సవరణకు కృషి చేయాలని ఫ్యాప్టో కడప జిల్లా శాఖ పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని కలిసి విజ్ఞప్తి చేసింది.బుధవారం పులివెందుల లో ఆయన స్వగృహంలో ఫ్యాప్టో కడప జిల్లా చైర్మన్ సంగమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భాగస్వామ్య సంఘాల నాయకులు ఎమ్మెల్సీ కలిసి పార్లమెంట్లో విద్యాహక్కు చట్ట సవరణకై రాష్ట్ర ప్రభుత్వం బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయుటకు కృషి చేయాలని రాష్ట్రంలోనే లక్షలాది మంది ఉపాధ్యాయుల ఆందోళన తగ్గించాలని అలాగే సుప్రీంకోర్టు నిర్ధారించిన గడువు ముగిసేలోపు సరళతర విధానంలో ఆఫ్లైన్ పద్ధతిలో ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ పరీక్ష నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించేలా అందరికీ సమానమైన 40 శాతం ఉత్తీర్ణత మార్కులు ఉండాలని, టీచర్ బోధించే సబ్జెక్టు ఆధారంగా సిలబస్ ఉండాలని ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి తమరు సిఫార్సు చేయాలని కృషి చేయాలని ఎమ్మెల్సీ గారికి ఫ్యాప్టో నాయకులు విజ్ఞప్తి చేశారు. అలాగే ఉపాధ్యాయ పోస్టుల సర్దుబాటు ప్రక్రియలో భాగంగా విద్యార్థుల నమోదు గడువు తేదీని జూన్ 20 కాకుండా జూన్ 30 నాటికి సవరించాలని అలాగే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్టు సంబంధించి విద్యార్థులకు అందించే పుస్తకాలు యూనిఫామ్ బెల్టు, బ్యాగు,బూట్లు అన్నిటికీ కలిపి ఒకేసారి అతేంటికేషన్ ప్రక్రియ నిర్వహించేలా విద్యాశాఖ ఉన్నతాధికారులకు సూచించాలని బోధనా అభ్యసన ప్రక్రియలో ఉపాధ్యాయులు పరిమితమయ్యేలా బోధ నేతర కార్యక్రమాలు పరిమితం చేయాలని ఈ సందర్భం గా వారు ఎమ్మెల్సీ గారిని కోరారు.ఈ కార్యక్రమం లో ఎస్ టి యు నాయకులు దాదా పీర్ అంగడి నాగేంద్ర ఏ వి సుధాకర్ రెడ్డి శివారెడ్డి ప్రతాప్ రెడ్డి, ముని బాబు,శంకర్ నాయుక్,అలీబాబా,సోమ సుబ్బిరెడ్డి,మధుసూదన్ రెడ్డి,గౌతమ్, సూర్యనారాయణ రెడ్డి సురేష్ ఆచారి, నాగరాజు హెచ్ఎం అసోసియేషన్ నాయకులు రామకృష్ణయ్య యుటిఎఫ్ నుంచి రామాంజనేయులు, పిఈటి అసోసియేషన్ నుంచి శ్రీకాంత్, ఏపీటీఫ్ నుంచి చంద్రశేఖర్ రెడ్డి వివిధ మండలాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# రాబోయే ఎన్నికలలో అధికారం మనదే

## 1.5 కోట్ల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించిన జగన్

## జగన్‌కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

ప్రజాభూమి,పులివెందుల రాబోయే ఎన్నికలలో మనదే అధికారం అని, నమ్ముకున్న అందరికీ న్యాయం చేస్తానని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కార్యకర్తలకు భరోసానిచ్చారు. బుధవారం స్థానిక ఎర్రగుడిపాలెం లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పులివెందుల మున్సిపాలిటీ పరిధి లోని యర్రగుడిపల్లెలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నిధులతో రూ.1.5 కోట్ల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. ముందుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి,ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల వైకాపా ఇన్చార్జ్ వైయస్ మదనమోహన్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి లకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం వైయస్ జగన్ మాట్లాడుతూ అధికార పక్షంలో ఉన్నా, ప్రతి పక్షంలో ఉన్నా పులివెందుల ప్రాంత అభివృద్ధి తమ బాధ్యతగా తీసుకుంటానన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు పూర్తయిన వివక్ష తో పులివెందుల పట్టణానికి ఒక్కటంటే ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వక పోవడం తో పులివెందుల అభివృద్ధి కుంటుపడిపో యింది అన్నారు. ఇంకా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు దాదాపు 110 లక్షలతో ఎంపీ నిధులతో పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు.అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన మునిసిపల్ కౌన్సిల్ కూడా కూడా పట్టణంలోని రోటరీపురం, చెన్నారెడ్డి కాలనీ వంటి ప్రాంతాల్లో యూజీడీ, రోడ్ల మరమ్మత్తులకు గాను దాదాపు 70 లక్షల రూపాయల 15 వ ఆర్థికసంఘం నిధులతో ప్రతిపాదనలు కౌన్సిల్ ఆమోదం పొందడం తో త్వరలోనే ఈ పనులకు శ్రీకారం చుట్ట నున్నట్లు ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారం వచ్చినప్పటి నుంచి వైకాపా నాయకులు కార్యకర్తలు అక్రమ కేసులు రెడ్బుక్ రాజ్యాంగం పేరుతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎవరు అధైర్య పడవద్దని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు భారీగా పాల్గొన్నారు.



# తిరుమలలో ఆధ్యాత్మిక వనాలను విరివిగా అభివృద్ధి చేయాలి : టీటీడీ అదనపు ఈవో



ప్రజా భూమి ప్రతినిధి తిరుమల తిరుమలలో ఆధ్యాత్మిక వనాలను, ఔషధ వనాలను విరివిగా అభివృద్ధి చేయాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు. తిరుమలలో జి ఎన్ సి, గీత పార్క్ , నామాల పార్క్ వంటి వివిధ ఉద్యానవనాలను ఆయన బుధవారం పరిశీలించి టీటీడీ ఉద్యానవన, అటవీ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన రానున్న బ్రహ్మోత్సవాలకు తిరుమలలోని ఉద్యానవనాలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉన్న మొక్కలను పెంచేలా చర్యలు చేపట్టాలని చెప్పారు.టీటీడీ ఫారెస్ట్ విభాగం డిప్యూటీ సీఎఫ్ ఫణి కుమార్ నాయుడు, ఉద్యానవన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ పార్లమెంటు సమాచార సేకరణ కమిటీ సభ్యుడిగా దాసరి రవిశంకర్ నియామకం



ప్రజాభూమి, వేంపల్లె జనసేన పార్టీ కడప పార్లమెంటు సమాచార సేకరణ కమిటీ సభ్యుడిగా వేంపల్లెకు చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు దాసరి రవిశంకర్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం జనసేన పార్టీ కార్యాలయం నుంచి నియామకాలు అందాయి. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ, జనసేన పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. జనసేన పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, కడప జిల్లా పార్లమెంటు అబ్జర్వర్ సి. మధుసూదన్ రెడ్డి మరియు జిల్లా జనసేన పార్టీ నాయకులకు దాసరి రవిశంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో భూముల కౌలు, తలనీలాల హక్కు బహిరంగ వేలం

## - తలనీలాల హక్కు రూ.36 వేలకు.. 12 సెంట్ల భూమి కౌలు రూ.1,000లకు దక్కింపు



ప్రజాభూమి, వేంపల్లె స్థానిక పట్టణంలోని శ్రీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన భూముల కౌలు, తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కుకు సంబంధించి నిర్వహించిన బహిరంగ వేలం నిర్వహించినట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి కే. సుభాష్, ట్రస్ట్ బోర్డు చైర్మన్ పీవీ రమణ తెలిపారు. దేవస్థానం పరిధిలో తలనీలాలు ప్రోగు చేసుకునే హక్కును చక్రాయపేట మండలం నాగులగట్టుపల్లె గ్రామానికి చెందిన నాగభూషణం రూ.36 వేలకు అత్యధిక పాట పాడి దక్కించుకున్నారు. అదేవిధంగా ఇడుపులపాయ గ్రామంలోని 12 సెంట్ల విస్తీర్ణం గల దేవస్థానం భూమిని వేంపల్లి మండలం వీరన్నగట్టుపల్లె గ్రామానికి చెందిన కే. రామకృష్ణుడు సంవత్సరానికి రూ.1,000లకు అత్యధిక పాట పాడి హక్కు పొందారు. ఈ బహిరంగ వేలం కార్యక్రమాన్ని శ్రీ కొండ గంగమ్మ తల్లి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి మేకల మారుతి ప్రసాద్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధి,శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం -మారెడ్డి జోగిరెడ్డి




ప్రజాభూమి, పులివెందుల సింహాద్రిపురం మండలం పైడిపాలెం లో జాతీయ ఆహార నూనెల మిషన్' ఆధ్వర్యంలో రైతులకు వేరుశెనగ సాగుపై అవగాహన సదస్సు నిర్వహిం చి, నాణ్యమైన విత్తన కాయలను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తుంగభద్ర హెచ్ ఎల్సీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, వేంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ఆధునిక సాగు పద్ధతులు, ప్రభుత్వ పథకాలను అన్నదాతలు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలనివారు కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు జేడీఎం సుబ్రహ్మణ్యేశ్వర్ రావు,ఏవో రామంజు ల రెడ్డి, ఏడి రామ్మోహన్ రెడ్డి, ఏ ఈ ఓ అభిలాశ్ రెడ్డి, పైడిపాలెం అగ్రికల్చర్ విలేజ్ అసిస్టెంట్ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# జనసేన చిత్తూరు పార్లమెంట్ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీలో వెంకట్ రాయల్‌కు కీలక బాధ్యత

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్ జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వం మరియు ఆశీసులతో చిత్తూరు పార్లమెంట్ పరిధిలో ఏర్పాటు చేసిన నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీలో చంద్రగిరి నియోజకవర్గం నాయకులు వెంకట్ రాయల్‌కు సభ్యునిగా అవకాశం లభించడం ఆనందదాయకం.పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయి కార్యకలాపాల సమన్వయం, ప్రజా సమస్యల సేకరణ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీలో చోటు దక్కడం వెంకట్ రాయల్ పార్టీ పట్ల చూపిన అంకితభావానికి, నిరంతర సేవలకు గుర్తింపుగా భావిస్తున్నారు.ఈ సందర్భంగా వెంకట్ రాయల్ మాట్లాడుతూ,"నాపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యత అప్పగించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి, పార్టీ రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు. పార్టీ ఆశయాలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారానికి, చిత్తూరు పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తాను" అని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వెంకట్ రాయల్‌కు అభినందనలు తెలియజేస్తూ, ఆయన ఈ బాధ్యతను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.



# మహిళలు, బాలికల భద్రతపై అవగాహన

ప్రజాభూమి ప్రతినిధి–చాట్రాయి



ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్, నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ యొక్క ఆదేశాలపై నూజివీడు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఐ.వి. నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో, చాట్రాయి ఎస్ఐ డి. రామ కృష్ణ, పోలీసు సిబ్బంది బుధవారం చాట్రాయి మండలం చిత్తపూరు గ్రామంలో మహిళలు, బాలికల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, బాలికల రక్షణ, సైబర్ నేరాల నివారణ , చట్టపరమైన రక్షణలపై గ్రామ ప్రజలకు, మహిళలకు , విద్యార్థులకు అవగాహన కల్పించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసుల సహాయం పొందేందుకు డయల్–112, మహిళల సహాయ హెల్ప్‌లైన్ 181, సైబర్ నేరాల ఫిర్యాదుల కోసం మహిళల భద్రతకు సంబంధించిన హెల్ప్‌లైన్ సేవల గురించి వివరించారు. మహిళలు, బాలికలు ఎదుర్కొనే వేధింపులు, మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం వంటి అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోక్సో చట్టం గురించి వివరిస్తూ, పిల్లలపై లైంగిక వేధింపులు, దుర్వినియోగం , బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టపరమైన నిబంధనలను తెలియజేశారు.బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి అవగాహన కల్పిస్తూ, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ఉండేందుకు ఓటీపీలు, బ్యాంకు వివరాలు, పాస్‌వర్డు ఇతరులతో పంచుకోవద్దని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్ , ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం రాహత్ ,గుడ్ సమారిటన్ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ప్రమాద బాధితులకు సహాయం చేసే వ్యక్తులకు ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణలు , ప్రోత్సాహకాల గురించి తెలియజేశారు. మహిళలు , బాలికలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, ఎటువంటి సమస్య ఎదురైనా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రజల భద్రత, మహిళల సాధికారత , నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పోలీసులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, విద్యార్థులు , గ్రామస్థులు పాల్గొన్నారు.




# పశ్చిమ మన్యంలో మరోసారి పులి కదలికలు

## భయాందోళనల్లో ఏజెన్సీ వాసులు

ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం.



పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలో గత కొద్ది నెలల క్రితం తన సంచారంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన (పెద్దపులి) బెంగాల్ టైగర్ తిరిగి రెండు రోజుల క్రితం ఏలూరు జిల్లాలోకి ప్రవేశించిన సంగతి పాఠకులకు విధితమే. గతంలో ఇదే పులిని అటవీ శాఖ అధికారులు బంధించి విశాఖపట్నం జూకి తరలించారు. కొంతకాలం జూలో ఉంచిన తరువాత తిరిగి పెద్దపులిని పాపికొండల అభయారణ్యంలోని టైగర్ జోన్ లో వదిలిపెట్టారు. అడవి లోని టైగర్ జోన్ లో కొంతకాలం ప్రశాంతంగా తిరిగిన పెద్దపులి తిరిగి జనావాసంలో వచ్చి, పోలవరం జిల్లా నుండి గోదావరి నదిని దాటుకొని ఏలూరు జిల్లాలోకి గత రెండు రోజుల క్రితం ప్రవేశించినట్టు అటవీశాఖ అధికారులు తెలిపారు. కాగా మంగళవారం బుట్టాయిగూడెం మండలం దండిపూడిలో పెద్దపులి సంచారం బయటపడింది. ఈ క్రమంలో పెద్దపులి మంగళవారం రాత్రి పాలకుంటకు చెందిన కూరం వెంకటేశ్వరరావు, సోయం వెంకటేశ్వరరావు కు చెందిన రెండు ఆవులపై దాడి చేసి, హతమార్చింది. పాలు పితకడానికి బుధవారం తెల్లవారుజామున పశువుల దగ్గరికి వెళ్లిన వెంకటేశ్వరరావు ఆవుపై పులి దాడి చేసి, చంపి తిన్న సంగతి గ్రహించాడు. ఆవులపై పులి దాడి చేసిన సమాచారాన్ని గ్రామస్తులకు తద్వారా అటవీ శాఖ అధికారులకు చేరవేశారు. దీంతో అప్రమత్తమైన జిల్లా అటవీ శాఖ అధికారి సందీప్ రెడ్డి ఆదేశాలతో కన్నాపురం రేంజ్ అధికారి భాను ప్రకాష్, డి ఆర్ ఓ జె.ప్రభాకర్ ఆధ్వర్యంలో పాలకుంట సమీపంలోని అటవీ ప్రాంతంలో బోన్లు ఏర్పాటు చేసి పులిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. పాలకుంట గ్రామానికి సమీపంలోని అడవిలో 500 మీటర్ల దూరంలో ఉన్నట్లు జిపిఎస్ ట్రాక్ రికార్డు ద్వారా తెలుస్తుందని సమాచారం. పులి సంచారంతో మండలంలోని ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఇదిలా ఉండగా పెద్దపులి కోసం జరుగుతున్న సెర్చ్ ఆపరేషన్ ను జిల్లా అటవీ శాఖ అధికారి సందీప్ రెడ్డి బుధవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ పోలీస్ అధికారుల సమన్వయంతో పెద్దపులిని పట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. పెద్దపులి కదలికలను డ్రోన్ కెమెరాతో పాటు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. పెద్దపులి సంచరించిన ప్రాంతంలో రెండు చోట్ల బోన్లు, మత్తు ఇంజక్షన్లతో లోడ్ చేసిన గన్ లను అమర్చినట్లు తెలిపారు. పెద్దపులిని బంధించడానికి విశాఖపట్నం నుండి నిపుణులను కూడా రప్పించనున్నట్లు చెప్పారు. ప్రజలు భయాందోళనలకు గురికాకుండా అటవీ శాఖ అధికారుల సూచనల మేరకు నడుచుకోవాలని కోరారు. సెర్చ్ ఆపరేషన్ జరుగుతున్న ప్రాంతానికి ఇతరులు ఎవరూ రాకుండా సిబ్బందికి సహకరించాలని కోరారు.

# వయసు పెంపులో పిపిఏసిసిఎస్ ఉద్యోగులకు మొండి చెయ్యి

## ఉద్యోగుల్లో అసంతృప్తి జ్వాలలు

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

ఏపీ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు, ఎల్ ఎం బి లు, లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పదవీ విరమణ వయసు పెంపులో ఏపీ ప్రభుత్వం మొండి చెయ్యి చూపింది. రాష్ట్రవ్యాప్తంగా 2,200 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. ఈ సంఘాల్లో దాదాపు 15 వేల మంది వరకు ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు.. నిత్యం పూర్తిస్థాయిలో రైతులకు మాత్రమే సేవలందిస్తుంటారు. వీరి జీతాలు కూడా పరపతి సంఘాల లాభాలలో నుండి తీసుకుంటుంటారు. వీరందరికీ వయసు పెంచడం వల్ల ప్రభుత్వానికి కూడా ఎలాంటి భారం ఉండదు. అయినప్పటికీ వీరికి పదవి విరమణ వయసు పెంపులో అవకాశం లేకపోవడం దురదృష్టకరమని విమర్శలు వెలువెత్తుతున్నాయి. రైతులకు సేవలందించే సొసైటీ ఉద్యోగులు పట్ల సవతి తల్లి ప్రేమకూటమి ప్రభుత్వం ప్రదర్శించడం దారుణమని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.
రైతులకు నిత్యం కేవలం రైతులకు మాత్రమే సేవలందిస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ ఉద్యోగులకు పదవి విరమణ వయసు పెంపులో అవకాశం కల్పించక పోవడం పట్ల చేసే ఉద్యోగుల లో అసంతృప్తి జ్వలలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వానికి ఎలాంటి భారం లేకపోయినా తమకు వయసు పెంపు ఎందుకు చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొసైటీ ఉద్యోగులము తాము కూడా ఉన్నామని సీఎం చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకు తెలియకపోవడం అన్యాయం అంటున్నారు. కావున ఇప్పటికైనా ప్రభుత్వానికి ఏమాత్రం భారం కానీ తమ రిటైర్మెంట్ వయసు 62 కు పెంచాలని, న్యాయం చేయాలి అని గ్రామీణ ప్రాంతాలలోని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రాథమిక సహకార వ్యవసాయ పరపతి సంఘం ఉద్యోగులు కోరుతున్నారు.

# నిడదవోలు పట్టణంలో మంత్రి కందుల దుర్గేష్ విస్తృత పర్యటన

- **22వ వార్డులో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నుండి కొత్త కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన**
- **అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిశీలన..ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచన**
- **స్థానిక ప్రాథమిక పాఠశాల సందర్శన..పాఠశాలలో వంట గది నిర్మాణానికి మరియు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ**

ప్రజాభూమి ప్రతినిధి–నిడదవోలు





రాబోయే రోజుల్లో నిడదవోలు రూపురేఖలు మారుస్తామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని 22వ వార్డులో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధుల కింద వైఎస్సార్ కాలనీలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నుండి కొత్త కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. సాంప్రదాయబద్ధంగా కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి ఈ పనులను ప్రారంభించారు. అనంతరం రహదారి మ్యాప్‌ను, పనుల నాణ్యత, కాలపరిమితికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజానీకంతో అద్భుతమైన రహదారి త్వరలో వస్తుందని అన్నారు.శంకుస్థాపన అనంతరం మంత్రి కందుల దుర్గేష్ స్థానిక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి వైద్య సిబ్బంది మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను కలియతిరిగిన మంత్రి, అక్కడ అందుబాటులో ఉన్న వైద్య పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ, “గత ప్రభుత్వం అర్థాంతరంగా, నిర్లక్ష్యంగా వదిలేసిన ఈ హెల్త్ సెంటర్‌ను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పూర్తి చేసింది. ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది” అని స్పష్టం చేశారు. స్థానిక చుట్టుపక్కల ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయాలని సూచించారు.ఆ తర్వాత సమీపంలోని ప్రాథమిక పాఠశాలను మంత్రి దుర్గేష్ సందర్శించారు. క్లాస్ రూమ్‌లలోకి వెళ్లి విద్యార్థులతో కాసేపు ఆత్మీయంగా ముచ్చటించారు. వారి చదువుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే సమయంలో మధ్యాహ్న భోజనానికి సంబంధించి వంట గది సౌకర్యం లేక బయటే వంట వండుతున్నామని వంట మనిషి సమస్యను మంత్రి దుర్గేష్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై తక్షణమే స్పందించిన మంత్రి, పాఠశాలలో వంట గది నిర్మాణానికి మరియు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు.

# కడియం పేపర్ మిల్లు కార్మికులకు మంత్రి కందుల దుర్గేష్ బహిరంగ మద్దతు

- **కార్మికులతో కలిసి ధర్నాలో బైఠాయించిన మంత్రి కందుల దుర్గేష్**
- **70 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోకుంటే ప్రత్యక్ష సమ్మెకు దిగుతాం–యాజమాన్యానికి మంత్రి దుర్గేష్ హెచ్చరిక**
- **కార్మికులను తొలగించడం అన్యాయం.. విధుల్లోకి తీసుకునే విషయంలో ఒక్కరిని తగ్గించినా ఒప్పుకునేది లేదు:మంత్రి దుర్గేష్**

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం





తూర్పు గోదావరి జిల్లా కడియం ఆంధ్రా పేపర్ మిల్లు కార్మికులు వేతనాల పెంపు కోసం గత 55 రోజులుగా చేస్తున్న న్యాయపోరాటానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పూర్తి మద్దతు ప్రకటించారు. బుధవారం కడియం యూనిట్ ఎదుట ఉన్న కార్మికుల ఆందోళనా శిబిరాన్ని స్వయంగా సందర్శించిన మంత్రి దుర్గేష్ కార్మికులతో కలిసి దీక్షా స్థలి వద్ద బైఠాయించారు. “కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి” అంటూ వారితో కలిసి నినదించారు. 70 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోకుంటే నేరుగా సమ్మెకు దిగుతానని యాజమాన్యానికి మంత్రి దుర్గేష్ అల్టిమేటం జారీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. యాజమాన్యం అవలంబిస్తున్న మొండివైఖరిని తీవ్రంగా తప్పుపట్టారు. వేతనాల పెంపు కోరినందుకు 59 మంది కాంట్రాక్ట్, 11 మంది రెగ్యులర్ ఉద్యోగులను కలిపి మొత్తం 70 మందిని విధుల్లోంచి తొలగించడం అన్యాయమని, విధుల్లోకి తీసుకునే విషయంలో ఒక్కరిని తగ్గించినా ప్రభుత్వం ఒప్పుకోదు, ఈ విషయంలో వెనక్కి తగ్గేదే లేదన్నారు.పరిశ్రమ లాభాల్లో కీలక పాత్ర పోషిస్తున్న కార్మికుల కష్టాలను, వారి కుటుంబాల సంక్షేమాన్ని యాజమాన్యం పట్టించుకోవాలి. జీతాలు లేక కార్మిక కుటుంబాలు రోడ్డున పడటం బాధాకరమన్నారు.పేపర్ మిల్లు వ్యర్థాల వల్ల గోదావరి కాలుష్యం అవుతుందని, ఇక్కడ పీహెచ్ స్థాయిలు ఎక్కువగా ఉన్నాయని ఇటీవలి రాజమహేంద్రవరం పర్యటనలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధారాలతో నిరూపించారు. ఇన్ని తప్పులు పెట్టుకుని కార్మికులపై కక్షసాధింపు చర్యలకు దిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.. ఏ మిల్లు విషయంలో అయినా తమది ఇదే పంథా అని స్పష్టం చేశారు. పరిశ్రమల కాలుష్యాన్ని కఠినంగా నియంత్రిస్తామన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్, జేసీ మరియు మేనేజ్‌మెంట్‌తో మాట్లాడాను. పరిశ్రమలు ఉండాలి, ఆర్థికాభివృద్ధి జరగాలి, కానీ కార్మికుల సంక్షేమం దెబ్బతినకూడదని స్పష్టం చేశారు.”ఇవాళ, రేపట్లోగా యాజమాన్యం దిగివచ్చి కార్మికుల డిమాండ్లను పరిష్కరించకపోతే, రెండు మూడు రోజుల్లో కార్మికులతో కలిసి నేనే స్వయంగా ప్రత్యక్ష సమ్మెలోకి దిగి ఉద్యమాన్ని ఉధృతం చేస్తా. కార్మికులకు నూటికి నూరు శాతం నా సపోర్ట్ ఉంటుంది.” అని మంత్రి దుర్గేష్ భరోసానిచ్చారు. సాక్షాత్తు మంత్రి దుర్గేష్ స్వయంగా వచ్చి సంఘీభావం తెలపడం, తమకు న్యాయం జరిగే వరకు తోడుంటానని భరోసా ఇవ్వడంపై పేపర్ మిల్లు కార్మికులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధ్యాయుల పని సర్దుబాటు గడువును పెంచాలి

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు



డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మంగళగిరి ఆంధ్ర ప్రదేశ్ వారు వివిధ ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో పని సర్దుబాటు ఉత్తర్వులు ఉత్తర్వుల్లో యుడైస్ ప్లస్ లో 20.06.2026వ తేదీ నాటికి ఉన్న రోల్ ఆధారంగా ఉపాధ్యాయుల సర్దుబాటు జరుగుతుంది అయితే విద్యార్థులు టీసీలు తీసుకుని రావడం లోనూ,ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు చెల్లించలేక టీసీలు తీసుకుని వచ్చే వరకు విద్యార్థులు పాఠశాలలో చేర్పించరు .ప్రతి సంవత్సరం కొత్త ప్రాంతాల నుండి వచ్చేవారు ప్రైవేట్ పాఠశాల నుండి వచ్చేవారు జూన్ 25 నుండి జూలై 10 మధ్యలో ఎక్కువగా చేరుతుంటారు. ఈ సంవత్సరం విద్యాశాఖ అధికారులు ఎప్పుడూ లేనివిధంగా పని సర్దుబాటుకు జూన్ 20వ తేదీగా గడువు విధించడం సమంజసం కాదు. పదవీ విరమణకు దగ్గరగా ఉన్న ఉపాధ్యాయులకు ఒక సంవత్సరం కాకుండా రెండు సంవత్సరాల లోపు వరకు ఉన్న వారిని పని సర్దుబాటు నుండి పూర్తిగా మినహాయించాలని అదేవిధంగా పని సర్దుబాటు తేదీని జూన్ 30వ తేదీగా పరిగణించాలని ఎస్టియు పాలకొల్లు పట్టణ శాఖ నుండి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## మాలల ఐక్యత చైతన్యయాత్ర విజయవంతానికి కృషి చేయాలి



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

మాలల ఐక్యత చైతన్యయాత్ర కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు ఏలూరు నగరంలోని లేడీస్ క్లబ్‌లో బుధవారం సదస్సు నిర్వహించారు.వివిధ మాల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా మాల జాతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి హక్కుల పరిరక్షణకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.ఈ సందర్భంగా మాలల సంక్షేమ ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కోట్ల గంగాధర్ మాట్లాడుతూ మాల జాతి అభివృద్ధి, సంక్షేమం కోసం అన్ని వర్గాలు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అలాగా రవికుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో దళితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఎస్సీ వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న మాలల ఐక్యత చైతన్యయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మెండెం సంతోష్ కుమార్, మత్తె బాబి, కాపుదాసి రవి, ఎరికపాటి విజయ్, మల్లెల వెంకటరావు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గెలుపే లక్ష్యం: బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు

స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని అన్ని స్థానాలను కూటమి కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పక్కా వ్యూహాలతో ముందుకు సాగుతున్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. అమీనాపేటలోని జిల్లా పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఎన్నికల వ్యూహాలు, పార్టీ కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.అలాగే జూన్ 25 నుంచి ప్రారంభించాల్సిన ఇంటింటికీ ప్రత్యేక కార్యక్రమాన్ని సర్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో 10 రోజుల పాటు వాయిదా వేయాలని తీర్మానించారు.ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని బడేటి చంటి తెలిపారు.సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు పాల్గొన్నారు.

## రాజవరంలో ఘనంగా నూతన శిఖర పునః ప్రతిష్ఠ మహోత్సవం

**–కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి.**



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట.

ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర వీరేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన నూతన శిఖర పునః ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ మహోత్సవ కార్యక్రమం లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా, చిర్ల జగ్గిరెడ్డి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి ఆలయ అభివృద్ధికి, భక్తుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. నూతన శిఖర పునః ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి




## యూరియా మొబైల్ యాప్ వద్దు



ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు

యూరియా మొబైల్ యాప్ వద్ద పాత పద్ధతిలోనే సరఫరా చేయాలని సిపిఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్న లక్ష్మయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాప్ విధానంతో కుక్కునూరు ఏజెన్సీలో సిగ్నల్స్ అందక రైతులు యూరియా కోసం గతంలో పడరాని పాట్లు పడ్డారని ఆ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్ కావడంతో ముందస్తుగానే యూరియాను పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ కార్డ్ ప్రాతిపదికన చేసుకొని రైతులకు యూరియాను సకాలంలో పంపిణీ చేయాలని వ్యవసాయ అధికారి యంత్రంగాన్ని కోరారు. స్మార్ట్ ఫోన్లు లేని సాధారణ రైతులు యాప్ సాంకేతికతపై అవగాహన లేనివారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే పట్టాదార్ పాస్ పుస్తకాలు ఆధార్ కార్డులను పరిశీలించి రైతులకు యూరియాను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వరక శ్యామల, ఐతా సురేష్ ,ఎం వెంకటాచారి, బాబురావు, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వి.వి.గిరి 47వ వర్ధంతి వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి-వేంపల్లె

స్థానిక పట్టణంలోని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర, తెలుగు శాఖల ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి వి.వి.గిరి 47వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చరిత్ర శాఖాధిపతి డా. బాలకొండ గంగాధర్ అధ్యక్షత వహించగా, ప్రిన్సిపాల్ డా. కే. ఉషశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. కే. ఉషశ్రీ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలోనూ, స్వాతంత్ర్యానంతర భారత నిర్మాణంలోనూ వి.వి.గిరి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఆయన ఒడిశాలోని బెరహంపూర్‌లో జన్మించారని తెలిపారు. అనంతరం చరిత్ర శాఖాధిపతి డా. బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించి కార్మిక నాయకుడిగా ఎదిగిన వి.వి.గిరి, 1969లో స్వతంత్ర అభ్యర్థిగా రాష్ట్రపతిగా ఎన్నికైన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచారని వివరించారు. అలాగే గ్రంథాలయ శాఖాధిపతి డా. మాధవరావు, డా. నాగలక్ష్మి దేవి లు కూడా ప్రసంగించారు. విద్యార్థినులు వైష్ణవి, లహరి వి.వి.గిరి జీవితం, సేవలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర, అధ్యాపకులు కిరణ్మయి, డా. మల్లేశ్వరమ్మ, షఫీ ఉద్దీన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తా

-జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి

ప్రజాభూమి ప్రతినిధి-వేంపల్లె



జనసేన పార్టీ బలోపేతానికి తన శక్తి మేరకు అహర్నిశలు కృషి చేస్తానని వేంపల్లె మండలం, ఇడుపులపాయ గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి తెలిపారు. జనసేన పార్టీ కడప పార్లమెంటు సమాచార సేకరణ కమిటీ సభ్యులుగా ఆయన నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం జనసేన పార్టీ కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ జనసేన పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్లమెంటు స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు చేరవేయడంలో ముందుంటానని చెప్పారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తానన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, కడప జిల్లా పార్లమెంటు అబ్జర్వర్ సి. మధుసూదన్ రెడ్డి, జిల్లా జనసేన నాయకులకు పోతిరెడ్డి చలపతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గోదావరి వరదలపై ముందస్తు చర్యలు తీసుకోవాలి

ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు




గోదావరి వరదల నేపథ్యంలో ప్రభుత్వం, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి వరద ముప్పు ఉన్న గ్రామాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సిపిఎం డిమాండ్ చేసింది. అలాగే పోలవరం ప్రాజెక్టు కారణంగా మొదట తరలించిన గ్రామాల నిర్వాసితులకు పునరావాస కేంద్రాల్లో పూర్తిస్థాయి మౌలిక వసతులు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు .స్థానిక సుందరయ్య భవనం ప్రజాసంఘాల కార్యాలయంలో బి. శ్రీను అధ్యక్షతన జరిగిన సిపిఎం కుక్కునూరు మండలం కమిటీ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగమణి మాట్లాడుతూ ఈ డిమాండ్ చేశారు. గోదావరి వరదల విషయంలో ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని వరద ముంపు ఉన్న గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, వైద్య సేవలు, విద్యుత్ పరిశుభ్రత మహిళలు పిల్లలకి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆమె కోరారు. నిర్వాసితులకు నిత్యవసర సరుకులు ముందుగానే అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కుక్కునూరు మండలాన్ని యూనిట్గా తీసుకుని నిర్వాసితులకు తగిన పరిహారం చెల్లించాలని కోరారు .అదేవిధంగా కుక్కునూరు మండలంలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని ముఖ్యంగా లో వోల్టేజ్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాత్రి సమయంలో కరెంటు పోతే మళ్ళీ 24 గంటల వరకు విద్యుత్తు రాని పరిస్థితిలో ఉన్నాయని ఈ సమస్యపై విద్యుత్ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ఎర్రం సాయికిరణ్, జిల్లా కమిటీ సభ్యులు ఎర్రం శెట్టి నాగేంద్రరావు ,మండల కమిటీ సభ్యులు పి లక్ష్మయ్య షేక్ వలీ పాషా, లక్ష్మణరావు ,రమేష్ సీనియర్ నాయకులు షేక్ మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రైతాంగానికి 90% సబ్సిడీ వరి విత్తనాల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు



కుక్కునూరు రైతు సేవ కేంద్రంలో సోమవారం నాడు మండల వ్యవసాయ అధికారి ఆర్ బాలాజీ మరియు మండల టిడిపి అధ్యక్షులు నాగేశ్వరరావు సమక్షంలో 90% రాయితీపై లబ్ధిదారులైన గిరిజన రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేశారు. కుక్కునూరు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో 90% రాయితీ వరి విత్తనాలు అందుబాటులో ఉంచటం జరిగిందని ఏవో బాలాజీ తెలిపారు. బిపిటి 5204 ఎం టి యు 1061, 1064 ఈ మూడు రకాల వరి విత్తనాలు పొజిషన్ చేయటం జరిగిందన్నారు. రైతుల కేవలం 10 శాతం రేటు కట్టి వరి బస్తాలు తీసుకుని వెళ్ళవచ్చని ఒక రైతుకు గరిష్టంగా ఐదు బస్తాల వరకు ఇస్తామని బిపిటి 5204 రకం 25 కేజీల బస్తా రేటు 108 రూపాయలని, 1061, 1064 రకాల 30 కేజీలు బస్తా రేటు 130 రూపాయలు చెల్లించి తీసుకోవచ్చునని తెలిపారు. వీటికి తోడుగా లబ్ధి పొందిన ప్రతి ఒక్క రైతు ఈక్రాప్ బుకింగ్ చేయించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా గిరిజన రైతుల మాత్రమే వారి వారి పట్టా పుస్తకం ఆధార్ కార్డుల నకలు మరియు రైతు ఫోన్ నెంబర్ తీసుకుని ఆయా సంబంధిత ఆర్బికేలలో ఇచ్చిన యెడల విత్తనాలు తీసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు.

అనంతరం రైతన్న మీకోసం కార్యక్రమంలో గడపగడపకు రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వం ద్వారా వ్యవసాయ శాఖ నుండి అందిన పథకాలు అన్నదాత సుఖీభవ పథకం మరియు రైతు వారీగా యూరియా సరఫరా చాలా సులభంగా ఉంటుందని ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కోశాధికారి వాడపల్లి లక్ష్మీనాచార్యులు. రైతులు .కూటమి నాయకులు మరియు కుకునూరు 1 గ్రామ వ్యవసాయ సహాయకురాలు టి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ముద్రగడ విషయంలో కూటమి సర్కార్ దుష్ప్రచారం

- ఆయన ఆరోగ్యంపై జగన్ నిరంతరం ఆరా
- కులాల్ని రెచ్చగొడుతోంది చంద్రబాబు కాదా ?
- పవన్ కళ్యాణ్ ను మేం పల్లెత్తు మాట అనలేదు
- వైఎస్సార్సీపీ కాపు సామాజిక వర్గ నేతల స్పష్టీకరణ

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

ముద్రగడ పద్మనాభం అనారోగ్యంతో బాధపడుతుంటే, కూటమి సర్కార్ ఆయన్ను, ఆయన కుటుంబ సభ్యుల్ని మానసికంగా క్షోభపెట్టేలా వ్యవహరించడం దారుణమని వైఎస్సార్సీపీ కాపు సామాజిక వర్గ నేతలు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీ మంత్రులు కురసాల కన్నబాబు, దాడిశెట్టి రాజా, మాజీ ఎంపీలు వంగా గీత, తోటనర్సింహం, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా కాకినాడలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో మండిపడ్డారు. ముద్రగడ ఆరోగ్యంపై జగన్మోహన్ రెడ్డి రోజూ ఆరా తీస్తున్నారని, కానీ కూటమి నేతలు మాత్రం మీడియాలో దుష్ప్రచారాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పాలనలో విఫలమైన చంద్రబాబు కుల రాజకీయాలతో దాన్ని డైవర్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వైఎస్సార్సీపీ నేతలు ఆక్షేపించారు.ముద్రగడ పద్మనాభం ఆరోగ్యంగా ఉండాలని, త్వరగా కోలుకుని ఇంటికి రావాలని అందరూ కోరుకోవాలి. రాష్ట్రంలో కాపు సామాజికవర్గంలో వంగవీటి మోహన రంగా తర్వాత ముఖ్యమంత్రి అయ్యే నాయకుడిగా ముద్రగడ పద్మనాభం ఉండే వారు. ఆయన ఎక్కడా అవినీతి మరకలు అంటని వ్యక్తి. అలాంటి వ్యక్తిపై ట్రోల్స్ చేయడం ఎంత వరకూ ధర్మం అన్నది ఆలోచించాలి. మేం అంతా ఆయన్ను పరామర్శించడానికి వెళ్లాలని భావించినా ఆస్పత్రిలో హడావిడి ఎందుకని రావొద్దని సూచించారు. చంద్రబాబు గతంలో ఎమ్మెల్యేగా ఉండగానే ముద్రగడ పద్మనాభం మంత్రిగా ఉన్నారు. అలాంటి వ్యక్తిని కించపర్చేలా మాట్లాడటం సరికాదు. రాష్ట్రంలో కాపు సామాజిక వర్గమే కాదు అన్ని వర్గాల్లోనూ ముద్రగడకు అభిమానులు ఉన్నారు. పవన్ కళ్యాణ్ గురించి మా నాయకులు ఎవరూ వ్యక్తిగతంగా మాట్లాడలేదు, ఈ ప్రభుత్వంలో జరుగుతున్న తప్పిదాలపైనే మాట్లాడాం. మేం కులాల గురించి ఎక్కడా మాట్లాడలేదు. రాజకీయంగా కాపులకు మేలు చేయడానికి మా ప్రయత్నం చేస్తున్నాం, ఇతర రాజకీయ పార్టీల్లో ఉన్న కాపు నాయకులు కూడా వారి ప్రయత్నం చేయాలి. అంతే తప్ప కులాన్ని తీసుకొచ్చి రోడ్డు మీద పెట్టే ప్రయత్నం జనసేన తప్ప ఎవరూ చేయలేదు. కులాల గురించి మాట్లాడొద్దంటూనే చంద్రబాబు విజయవాడలో లాకప్ డెత్ పై స్పందిస్తూ సీఐ కాపు, హతుడు కాపు అంటున్నారు. మీ స్థాయికి ఇది తగునా చెప్పండి. మీరు కులాల గురించి మాట్లాడుతూ మేం మాట్లాడుతున్నామని ఎదురుదాడి చేస్తున్నారు. ఇవన్నీ ప్రజలు గమనించాలని కోరుతున్నాం.

వైఎస్సార్సీపీలో కాపు నాయకుల్ని తన ఇంటికి రమ్మని, తాజా పరిణామాలపై మాట్లాడుకుందామని తోట త్రిమూర్తులు తన ఇంటికి పిలిస్తే చంద్రబాబు దీనిపై అందరినీ రెచ్చగొట్టారు. చనిపోయిన వారికి కులాలు ఆపాదిస్తారా అని ఇవాళ మళ్లీ అదే చంద్రబాబు అడుగుతున్నారు. కులాన్ని నరనరానా జీర్ణించుకుని మాట్లాడుతోంది ఎవరు? ఇవాళ చంద్రబాబు ఓపెన్ చేసిన బంగారు గనికీ, కులానికీ సంబంధం ఉందా ? పవన్ కళ్యాణ్ ను ఖబర్దార్ అని మేం అన్నామా ? రౌడీలకు కులాలు ఉంటాయా అని మీరే ప్రశ్నిస్తున్నారు. కానీ ఇవాళ మళ్లీ కాపు కులం అని ప్రస్తావిస్తూ మిమ్మల్ని ఖబర్దార్ అంటున్నారు. సాయికృష్ణ హత్యను మేం శాంతిభద్రతల సమస్యగానే చూస్తున్నాం. సిట్ కోర్టుకు ఇచ్చిన నివేదికలో సాయికృష్ణది కస్టడియల్ డెత్ అని చెప్పింది. తీసుకొచ్చి కొట్టడం, చంపడం, తల్లి అడిగినా స్పందించినా స్పందించకపోవడం, సీసీ ఫుటేజ్ ఇవ్వకపోవడం ఇలా అన్నీ నేరాలే చేశారు. టాస్క్ ఫోర్స్ పట్టుకొస్తే, పోలీసులు చంపేసి బూడిద చేసేశారు. ఈ ఘటనను మేం కాపుల కోణంలో చూడటం లేదు శాంతిభద్రతల కోణంలోనే చూస్తున్నాం. కాకినాడ రూరల్ తో మొదలుపెట్టి రాష్ట్రమంతా పోలీసులు తమకు ఓ ప్రత్యేక రాజ్యాంగం ఉన్నట్లు ప్రవర్తిస్తున్నారు. అక్రమంగా నిర్బంధాలు చేయడం, పచ్చిబూతులు తిట్టడం చేస్తున్నారు. పోలీసులు వైఖరి మార్చుకోకపోతే ప్రతిఘటన తప్పదు.

ఇది చంద్రబాబు తప్పు అయితే మేం పవన్ కళ్యాణ్ ను ఎందుకు అడుగుతాం? నాలుగైదు రోజులుగా సాయికృష్ణను చంపిన నాగరాజుకు పూలదండలు వేసి హీరోలా కీర్తిస్తూ ప్రదర్శనలు చేస్తున్నారు. ఇదేమైనా సినిమానా ? మా ప్రభుత్వంలో కాళహస్తిలో ఓ కార్యకర్తను పోలీసు కొడితే నానా హంగామా చేశారు, ఇప్పుడు కాల్చి బూడిద చేసేస్తే మేం ప్రశ్నించకూడదా ? ఇది కాపుల తగువు కాదు చంద్రబాబు తగువే. దీనికి కారణం ఆయన రెడ్ బుక్కే. ఈ ఘటనను కాపులపై రుద్దేసి తప్పించుకుందామనుకుంటున్నారు. కాపుల స్వాభిమానాన్ని దెబ్బతీయొద్దు. జీవితకాలం ఓ లక్ష్యంతో పనిచేసిన ముద్రగడ పద్మనాభం వంటి వ్యక్తిని ఎలా కించపరుస్తారు ? గతంలో అనారోగ్యానికి గురైతే ముద్రగడకు జగన్మోహన్ రెడ్డి ఎయిర్ అంబులెన్స్ పంపుతామంటే ఆయన ఒప్పుకోలేదు.రాష్ట్ర పాలనపై చంద్రబాబు పట్టు కోల్పోయారు. ప్రజల్ని డైవర్ట్ చేయడానికి చంద్రబాబు కులాల ప్రస్తావన తెస్తున్నారు. పవన్ కళ్యాణ్ ను ఏదో అన్నామని పదే పదే ప్రస్తావన తెస్తున్నారు. కానీ పవన్ కళ్యాణ్ ను మేం ఏమీ అనలేదు. ముద్రగడ పద్మనాభం వంటి మీ పాత రాజకీయ సహచరుడు వెంటిలేటర్ పై ఉంటే మీరు కుటుంబాన్ని వీధిలోకి లాగడం ధర్మంగా ఉందా ? గతంలో ఏ ప్రభుత్వాలు ఉన్నా వాటిలో చలనం తీసుకొచ్చింది ముద్రగడ పద్మనాభం ఉద్యమాలు, నిరసనలే. ఆయన ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంయమనం పాటించండి. ఆయన ఎవరూ సాయం చేస్తానన్నా తీసుకునే వ్యక్తి కాదు. జగన్మోహన్ రెడ్డి గారు గుడి ప్రతిష్టకు వెళ్తే ఆయన గురించి చంద్రబాబు అసహ్యంగా మాట్లాడుతున్నారు. ఇంతకన్నా పెద్ద సమస్య వస్తే మరోసారి తిరుపతి లడ్డూ ప్రస్తావన కూడా తెస్తారు.

చంద్రబాబు రాష్ట్రంలో అనేక రాజకీయాలతో పాటు కుల ప్రస్తావనలు కూడా తెచ్చే దౌర్భాగ్య స్థితికి చేరారు. మాలో ఎవరికీ అలాంటి ఉద్దేశాలు లేవు. అందరూ ఐకమత్యంగా ఉండాలి, కాపు సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అడిగేందుకు తోట త్రిమూర్తులు తన ఇంట్లో సమావేశం పెడితే దానికి పెడార్థాలు తీస్తున్నారు. గతంలో ఇతర సామాజిక వర్గాలతో పాటు కాపులకు కూడా ఎన్నో పథకాలు తెచ్చి మేలు చేశారు. ఇప్పుడు వాటిని ఆపేస్తున్నారనే దానిపైనే మా అభ్యంతరాలు. చంద్రబాబు ఇవాళ సీఐని ఓ ఉద్యోగిగా కాకుండా కాపు అని ప్రస్తావించడం దారుణం. అంటే కాపులు తమలో తాము కొట్టుకోవాలనే ఉద్దేశం ఉన్నట్లుంది. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి పవన్ కళ్యాణ్ ను ఏమైనా అంటే ఖబడ్దార్ అని చెప్పడం దారుణం. అంటే పవన్ కళ్యాణ్ ను ఏదో ఒకటి అనాలని చంద్రబాబు కోరుకుంటున్నారు. గతంలో చంద్రబాబు వైఎస్సార్సీపీ వ్యక్తులు వస్తే ఏ పనీ చేయొద్దంటూ కార్యకర్తలకు, అధికారులకు చెప్పాలంటే అంత కన్నా దారుణం దేశంలో ఎక్కడా ఉండదు. అలా మాట్లాడిన వ్యక్తి మళ్లీ ఇవాళ కాపుల గురించి మాట్లాడుతున్నారు.

రాష్ట్రంలో క్యారెక్టర్ లేని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే ముందుగా చెప్పుకోవాల్సిన పేరు చంద్రబాబు. రాజకీయాల కోసం ఎంతకైనా తెగించే వ్యక్తి ఆయన. గతంలో ఎన్టీఆర్ కూ, ఆయన పిల్లలకూ చిచ్చుపెట్టి ఆయన్ను మానసికంగా వేధించి చంపేశారు. జగన్మోహన్ రెడ్డి ఇంట్లో కూడా తగవులు పెట్టేందుకు ప్రయత్నాలు చేశారు. ఇవాళ ముద్రగడ పద్మనాభం ఇంట్లోనూ అదే పని చేస్తున్నారు. పద్మనాభం గారి మీద కూతురితో రోజూ ఏదో ఒక ఆరోపణ చేయిస్తూ నీచ రాజకీయాలు చేస్తున్నారు. ముద్రగడ గారి దగ్గర డబ్బుల్లేవని, వైద్యం చేయించుకునే పరిస్థితి లేదని, జగన్మోహన్ రెడ్డి గారికి ఫోన్ చేస్తే స్పందించడం లేదని తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారు. ముద్రగడ అందరికీ పెట్టే వ్యక్తే కానీ, తీసుకునే వ్యక్తి కాదు. ఎవరైనా ఏదైనా ఇస్తామన్నా తీసుకోరు. పద్మనాభం గారి ఇంటికెళ్తే పొట్టపగిలిపోయేలా వేల మందికి సంవత్సరాల తరబడి తినిపించిన వ్యక్తి. ఆస్తులు అమ్ముకున్నాడు కానీ ప్రభుత్వాల సాయం తీసుకోలేదు. మా తండ్రి జక్కంపూడి రామ్మోహన్ రావు గారికి ఆరోగ్యం బాగోలేకపోతే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం నుంచి 50 లక్షలు ఇచ్చి విదేశాలకు పంపి వైద్యసాయం అందించారు. పద్మనాభం గారు కూడా ఎయిర్ అంబులెన్స్ ఇస్తామంటే వద్దని చెప్పానని గతంలో స్వయంగా లేఖలో చెప్పారు. పద్మనాభం కోలుకుని క్షేమంగా తిరిగి రావాలని వైఎస్సార్సీపీ నేతలు, అభిమానులు, కార్యకర్తలు కోరుకుంటున్నారు. చంద్రబాబు మాత్రం కడుపు మంటతో ఆయన ఇంటిపైకి గతంలో పోలీసుల్ని పంపారు. ఇకనైనా చంద్రబాబుతో పాటు కూటమి నాయకులు తమ పద్ధతి మార్చుకోండి.

ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి రావాలని మేం కోరుకుంటున్నాం. కొన్ని మీడియా ఛానళ్లు రెండు, మూడు రోజులుగా ఓ ఉద్యమ కారుడి గురించి, వాటి కుటుంబాన్ని మానసికంగా వేధించేలా కథనాలు ప్రసారం చేస్తూ చర్చలు పెడుతున్నాయి. పెద్ద ఆస్పత్రిలో ఎవరూ పట్టించుకోకపోతే చిన్న ఆస్పత్రికి తరలించామని చెప్తున్నారు. ప్రధాని మోడీ గారు స్వయంగా ఓపెన్ చేసిన ఆస్పత్రి చిన్న క్లినిక్ అని ఎలా అంటారు. ఇంతకీ మీరంతా ఏం ఆశిస్తున్నారు ? అంబేద్కర్ ఆశయాలకు భిన్నంగా విడదీయండి, ముక్కలు చేయండి అని చెప్తున్నట్లుంది. శాంతిభద్రతలు కాపాడాల్సిన వ్యక్తి, ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి కులాల గురించి మాట్లాడి తనను తాను దిగజార్చుకుంటున్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని అవమానించే క్రమంలో మొత్తం కాపు జాతిని అవమానించాలనుకుంటున్నారు. కాపు జాతిలో పుట్టిన మాకు అందరూ సమానమే. అన్ని కుటుంబాలు మిమ్మల్ని ఆదరించాయి. కులాల రహితంగా మేం కూడా సేవలందించాం.

## - తాడిపత్రిలో వైయస్ఆర్సీపీ నేత కేశవరెడ్డిపై జరిగిన దాడి ఘటనను ఖండించిన నేతలు

- ఈ ఘటనను దుర్మార్గ చర్యగా అభివర్ణిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్
- ఎస్పీ జగదీష్ ప్రేక్షకపాత్ర వల్లే తాడిపత్రిలో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆరోపణలు
- జేసీ ప్రభాకర్‌రెడ్డి దౌర్జన్యాలను చట్టపరంగా ఎదుర్కొంటాం
- వైయస్ఆర్సీపీ నాయకులు స్పష్టీకరణ

ప్రజాభూమి ప్రతినిధి-అనంతపురం

తాడిపత్రిలో అధికార టీడీపీ నాయకుల అరాచకం మితిమీరిపోయింది. వైఎస్సార్సీపీ నాయకుడు గంగులకుంట కేశవరెడ్డి పోలీస్ స్టేషన్ సమీపంలో టీ తాగుతుండగా జేసీ ప్రభాకర్‌రెడ్డి వర్గీయులు హత్యాయత్నానికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన ఆయనను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగానే అక్కడ కూడా మరోసారి దాడికి ప్రయత్నించారు. ఏకంగా ఆస్పత్రిపైనే రాళ్లతో దాడి చేయడం అత్యంత దారుణం. ఇదంతా పోలీసుల సమక్షంలోనే జరిగిందంటే పరిస్థితి ఎంతగా దిగజారిందో అర్థమవుతోంది. వైఎస్సార్సీపీ నాయకులకు రక్షణ కరువైంది, పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలూ నిర్వీర్యమయ్యాయి. విపక్ష నాయకులపై దాడులు, హత్యాయత్నాలు, ఆస్తుల విధ్వంసం రోజువారీగా మారిపోయాయి. పోలీసులు ఇకనైనా హింసాకాండను నిరోధించకపోతే రాష్ట్రంలో కొత్త దుష్ట సంప్రదాయానికి బీజం వేసిన వారవుతారు. కేశవరెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడిన వారందరినీ వెంటనే అరెస్ట్ చేయాలి.

తాడిపత్రిలో శాంతి భద్రతలను పోలీసులు పూర్తిగా గాలికొదిలేశారు. పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాలంటే జేసీ ప్రభాకర్ రెడ్డి అనుమతి కావాలా? తాడిపత్రి పోలీసు అధికారులు ఖాకీ చొక్కా తీసేసి టీడీపీ కండువాలు వేసుకుంటే మంచిది. జేసీ ప్రభాకర్ రెడ్డి డైరెక్షన్‌లోనే అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. విచ్చలవిడిగా గంజాయి, చైన్ స్నాచింగ్ ఘటనలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. జేసీ ఇచ్చే లంచాలకు అధికారులు అలవాటు పడ్డారు కాబట్టే శాంతి భద్రతలు గాలికొదిలేశారు. నేరాలకు పాల్పడటం, కౌంటర్ కేసులు పెట్టడం ఆయనకు అలవాటుగా మారింది. పోలీసులు ఇకనైనా నిష్పాక్షికంగా వ్యవహరించాలి. జేసీ దౌర్జన్యాలను చట్టబద్ధంగా ఎదుర్కొంటాం. ఈ నెల 26వ తేదీన జరిగే సామూహిక దీక్షను విజయవంతం చేయండి. వైఎస్సార్సీపీ నేత గంగులకుంట కేశవరెడ్డి పై హత్యాయత్నం దారుణం. ఈ ఘటన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రి పై దాడి చేయడం దుర్మార్గం. జేసీ ప్రభాకర్ రెడ్డి దౌర్జన్యాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం లేదు. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ప్రేక్షక పాత్ర వహించడం దారుణం. తాడిపత్రిలో హింసపై ఐపీఎస్ అధికారి జగదీష్ మౌనంగా ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఆయన చేతగానితనం, అసమర్థత వల్లే టీడీపీ నేతలు దాష్టికానికి పాల్పడుతున్నారు. లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగంతో పాలన సాగిస్తున్నారు. వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తల రక్తపాతం సాక్షిగా చెబుతున్నాం. నేరమైన రాజకీయాలను ముక్కుమ్మడిగా, ఐక్యంగా ఎదుర్కొంటాం. జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేపడుతున్నాం. వైయస్ఆర్సీపీ కార్యకర్తల రక్తం పారకుండా పోరాటం చేస్తాం. పోలీసు వ్యవస్థ ఏం చేస్తోంది? రక్తం శరీరంలో మాత్రమే ప్రవహించాలి.